తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
5-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 338 పేజీలు: 10+4 వెల: 8.00





శనివారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో గ్రామీణ భారత్ మహోత్సవ్‌ను ప్రారంభిస్తున్న ప్రధాన మోడీ

# విద్యావ్యవస్థకు పూర్వ వైభవం

>>ఉంచాలని నిర్ణయించాం. అందుకే ప్రముఖుల పేరుతో పథకాలు ప్రారంభించాం అని లోకేశ్ వ్యాఖ్యానించారు. మరోవైపు మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. తద్వారా రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని 1,48,419 మంది విద్యార్థులు లబ్ధి చేకూరనుంది. 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 398 కళాశాలలు సమీపంలోని పాఠశాలలను అనుసంధానమై ఉన్నాయి. అక్కడ వాటికి భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలను కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85 కోట్లు ఖర్చు చేయనున్నారు. మనబడి-మన భవిష్యత్ పథకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాదించగా ఇందుకోసం ఇప్పటివరకు రూ. 169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

10వ తరగతి వరకూ తానూ యావరేజ్ విద్యార్థినేనన్న లోకేశ్, ఇంటర్‌లో తనను ఇప్పటి మంత్రి నారాయణకు చంద్రబాబు అప్పగించడంతో తన విద్యా విధానంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. విజన్ 2047 సాకారం కోసం విద్యా శాఖతో పాటు అన్ని శాఖలు ఎంతో కష్టపడాలని కోరారు. ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం చేసే యుద్ధంలో విద్యార్థులు, పోలీసులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి కుటుంబాలను నాశనం చేస్తుందని గ్రహించి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. 'గంజాయి వద్దు బ్రో' నినాదం అందరి విధానం కావాలని లోకేశ్ సూచించారు. గత ప్రభుత్వం డ్రగ్స్ గురించి పెద్దగా పట్టించుకోలేదని మంత్రివర్యులు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రత్యేక ఈగల్ టాస్క్‌ఫోర్స్ పెట్టామని వివరించారు. డ్రగ్స్‌పై ప్రభుత్వం యుద్ధం చేస్తోందని.. ఇందులో ప్రజాప్రతినిధులతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి వల్ల కుటుంబాలే నాశనమవుతాయన్నారు. త్వరలోనే ఇంటర్మీడియెట్ పరీక్షలు వస్తున్నాయని.. వీటిపై దృష్టిపెట్టి బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఐఐటీ మద్రాస్‌తో ఫైలట్ ప్రాజెక్టును చేపట్టామని.. నిపుణులతో సాయంత్రం సమయంలో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ సబ్జెక్టు నిపుణులతో విద్యార్థులకు నైపుణ్యాలు అందించడంపై దృష్టిసారిస్తున్నామని.. తదుపరి బ్యాచ్‌కు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని చూస్తున్నట్లు తెలిపారు. మోడల్ టెస్టులు కూడా నిర్వహిస్తున్నామని.. అందరూ సమష్టిగా కృషిచేసి ఇంటర్మీడియెట్ కళాశాలల అభివృద్ధికి కృషిచేద్దామన్నారు. పాయకాపురం జూనియర్ కళాశాల మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

# టవర్ల రాజధాని!

>> నున్నాయి. ఇందులో నేలపాడు దగ్గర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిలభారత సర్వీస్ అధికారులకు ప్రత్యేకంగా 432.34 కోట్ల వ్యయంతో 432 క్వార్టర్లను 18 టవర్లతో భారీ నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ పేరుతో 14 టవర్లను గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం 1440 ఫ్లాట్లను నిర్మించనున్నారు.594.54 కోట్ల వ్యయంతో 27.24 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టవర్లను నిర్మిస్తారు. దాదాపు 5814 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పించేందుకు ఎక్కువ నిధులు కేటాయించనున్నారు. ఇప్పటికే అసంపూర్తిగా ఉన్న భవనాలను కూడా పూర్తి చేసేందుకు కూడా ఈ నిధులను కేటాయించారు. రెండుఏళ్లలోపు ఈ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది.

# త్వరలోనే 'తల్లికి వందనం'

>> సంఘం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. కొత్త ఏడాదిలో ఆర్థిక వెసులుబాటును బట్టి తల్లికి వందనం అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిధి పథకాలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పింఛన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, దీపం పథకం అమలు, మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు రెవెన్యూ సదస్సుల తీరుతెన్నులు, జలవనరులు, ఆర్థిక ఇబ్బందులపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలకు ఆదేశించామన్నారు. త్వరగా పరిష్కరించాలని అవసరమైన సూచనలు చేసేలా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయించారు. రెవెన్యూ సదస్సుల్లో ఇప్పటివరకు 13వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెప్పగా ఒకే సమస్యపై బాధితులు పదే పదే తిరగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం చూపడమే కీలకమని సీఎం అన్నారు. చేస్తున్నాం, చూస్తున్నాం అంటూ కాలయాపన చేయవద్దని ఆదేశించారు. అర్జీల జిరాక్సుల కోసమే బాధితులు వందలాది రూపాయల ఖర్చు మోయాల్సి వస్తోందని ఈ సందర్భంగా మంత్రి మనోహర్ వివరించారు. ఒకచోట అర్జీ ఇచ్చాక మరో చోట ఇవ్వాల్సిన అవసరం లేకుండా బాధ్యతల్ని తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు.

కొత్త ప్రాజెక్టులు ఎలా నిర్మించాలి, నిధుల సమీకరణ ఎలా అనే అంశాలపై చర్చించారు. కుప్పం, చిత్తూరుకు అదనంగా నీరిచ్చేందుకు ఫీబ్రవరికి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యోగి వేమన నుంచి హంద్రీనీవా లింక్ ద్వారా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. గోదావరి బనకచర్ల అనుసంధానం కోసం వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల కింద నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం తెలిపారు.

చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 85శాతం రిజర్వాయర్లను నింపామన్న చంద్రబాబు తెలిపారు. జగన్ నవరత్నాలు అంటూ ఇచ్చిన హామీల్లో సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం, రూ.3వేల పింఛన్ అమలు చేయలేదని చంద్రబాబు మండిపడ్డారు. జగన్ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదని కాని తాము 1వ తేదీనే ఇస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తూనే జగన్ విధ్వంసాన్ని సరిచేస్తూ, ఆర్థిక కష్టాలు అధిగమిస్తున్నామన్నారు. కీలక పదవులు కూడా జగన్ ఒకే సామాజికవర్గానికి ఇచ్చాడని విమర్శించారు. ఇప్పుడు గ్రామం నుంచి ఢిల్లీ వరకు కేంద్రమంత్రి ఒకటిని, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు బీసి, సీఎస్, డీజీపీ, టీటీడీ ఇఒ, ఇలా అన్ని కీలక పదవుల్లో బీసిలున్నారని వెల్లడించారు. పార్టీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదులు వస్తే వారికి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, ప్రజలకు జవాబుదారీలా ఉండేలా కంట్రోల్ చేస్తున్నామని సీఎం వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవ్వరూ తప్పుడు పోస్టులు పెట్టకుండా వాలాఖరికా నియంత్రించగలిగామని చెప్పారు. ఇంకా సమీక్షించుకుని ప్రజలకు ఏది మేలో అదే చేస్తామని స్పష్టం చేశారు. కొన్ని అంశాల్లో క్రేజులు అభిప్రాయాలు, తన అభిప్రాయాలకు తేడా ఉంటోందని అన్నారు. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేదే లేదని తేల్చిచెప్పారు. 1995లో ఫ్యాక్షనిజం, రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ పని చేస్తానని స్పష్టం చేశారు. జగన్ లాగా తాము తప్పులు చేస్తే ప్రజలు అన్ని గమనిస్తూ ఉంటారని వ్యాఖ్యానించారు. దేవాలయాలకు వెళ్లే భక్తులు, ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.. రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను వేగంగా తెలుసుకుని తదనుగుణంగా ఆర్టీసీ సేవలను మెరుగుపరుచుకోవాలన్నారు. బస్సు సమయానికి వస్తుందా లేదా..? బస్సు డ్రైవర్, కండక్టర్లు, సమాచార, ఇతర సిబ్బంది ప్రవర్తన సంతృప్తిగా ఉందా లేదా అనే దానిపై ఈ క్యూఆర్ కోడ్‌ల ద్వారా అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో కూడా క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేసి, అక్కడి పరిసరాల పరిశుభ్రత, మౌలికసదుపాయాలు, నిర్ణీత వేళకు దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల నాణ్యత ఎలా ఉందనే అంశాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో కూడా క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి రోగులకు అందే సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ముఖ్యంగా వైద్యులు అందుబాటులో ఉన్నారా, మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా లేక బయట కొనుగోలు చేశారా, ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అనే ప్రశ్నల ద్వారా అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.

# అంతర్గత మార్కులు!

>> 5,5 మార్కులుగా మార్పు చేసింది. దీంతో రాత పరీక్ష వెయిటేజీ పెరిగింది. ఇదే విధానాన్ని కొనసాగించాలా లేదా కొత్త విధానం ఏమైనా తీసుకురావాలా? అనే దానిపై కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం 6 నుంచి 8వ తరగతి వరకు అంతర్గత మార్కులు విధానం ఉంది. ఇక ఆ విధానాన్ని 9,10 తరగతుల్లో కూడా తీసుకురావాలని యోచిస్తోంది. దీని ప్రకారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలను 80 మార్కులకు నిర్వహించనున్నారు. మిగతా 20 మార్కులకు పాఠశాల స్థాయిలో రాసిన పరీక్షలను ప్రామాణికంగా తీసుకుంటారు. రాష్ట్రంలో జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి సిలబస్‌ను అమలుచేస్తున్నా వంద మార్కులకే పరీక్షలు పెడుతున్నారు. ఇదే సిలబస్‌తో పరీక్షలు నిర్వహిస్తున్న సిబిఎస్ఇలో అంతర్గత మార్కుల విధానం ఉంది. దీంతో అదే విధానాన్ని తీసుకువచ్చేందుకు పాఠశాల విద్యాశాఖకసరత్తు చేస్తోంది. నిరంతర సమగ్రమూల్యాంకనంవిధానంలో అంతర్గత మార్కుల విధానంఉంది. ప్రైవేటు బడులు ఎక్కువగా మార్కులు వేసుకుంటున్నాయని 2019లో పదోతరగతిలో ఆ విధానాన్ని అప్పటి ప్రభుత్వం రద్దుచేసింది.ఇప్పుడు ఎన్‌సీఈఆర్టీ సిలబస్, సిసిఇ విధానం అమలుచేస్తున్నందను అంతర్గత మార్కులు తీసుకురావాలని భావిస్తోంది.



నేవీ డే లో నావికాదళ విన్యాసాల దృశ్యం

# నేవీ ధైర్య సాహసాలకు హ్యాట్సాఫ్

>> రవాణా కు రక్షణగా నిలిచి ఆర్థిక ప్రగతికి దోహదపడుతోందని అన్నారు. విశాఖ ఆంధ్ర ప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని కానుందని, రానున్న రోజుల్లో విశాఖ ఒక మేటి నగరం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో గూగుల్ సంస్థ విశాఖకు రానున్నదని ఆయన తెలియజేశారు.కొద్ది రోజుల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ ఏడాది గోదావరి నీళ్లు అనకాపల్లికి తీసుకొస్తామని, వచ్చే ఏడాది విశాఖకు గోదావరి జలాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇదిలా ఉండగా తొందర్లోనే విశాఖకు మెట్రో రైల్ వస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాగా కురుసుర, టీ.యు 142 యుద్ధ విమానం మ్యూజియంలను విశాఖలో ఏర్పాటు చేశామని, ఐ.ఎన్.ఎస్.విరాట్‌ను విశాఖకు తెచ్చి ఒక మ్యూజియం చేయాలని ప్రయత్నంచేస్తే అది సాధ్యం కాలేదని మళ్లీ ఆ ప్రయత్నం మొదలు పెడతామని చంద్రబాబు చెప్పారు. తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి రాజేష్ పెండార్కర్ మాట్లాడుతూ తూర్పు నౌకాదళానికి విశాఖతో విడదీయలేని బంధం ఉందని అన్నారు. నౌకాదళంలో సేవలు ముగించుకున్న యుద్ధ విమానాలను మ్యూజియంలో ఉంచామని, వాటికి ఎనలేని ప్రజాదరణ లభిస్తోంది అంటే, నేవీ పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చెప్పకనే చెబుతుందని అన్నారు. త్వరలోనే యుహెచ్3హెచ్ హెలికాప్టర్‌కు మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ప్రజల సందర్శనకు ఈ హెలికాప్టర్ అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు.

# బీమా విధానంలో ఆరోగ్య సేవలు

>> విధించామని, నోటీసులు జారీ చేశామని చెప్పారు.

కూటమి ప్రభుత్వంలో, వైద్య సేవల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18500 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4 వేల కోట్లు కేటాయించినట్లు సత్యకుమార్ యాదవ్ చెప్పారు. తమకు చిత్తశుద్ధి లేకపోతే ఈ కేటాయింపులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వం కోట్లకు కోట్లు దాటాయగాని, చేతలు గడప కూడా దాటలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శ్రీ కోసం ఐదేళ్లలో ఖర్చు చేసిన మొత్తం రూ.9942 కోట్లు మాత్రమేనని, సగటున సంవత్సరానికి రూ.1,988 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పైగా, ఆరోగ్య శ్రీ కింద రూ.2,225 కోట్లు బకాయిలను వారసత్వంగా వదిలి వెళ్లారని చెప్పారు. ఆ బకాయిల్లో కూటమి ప్రభుత్వం రూ.1350 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ యాహంలో 38 లక్షల కుటుంబాలు ఆరోగ్య శ్రీ కింద లబ్ధి పొందాయని, సగటున ఏడాదికి 7.60 కుటుంబాలు లబ్ధి పొందాయన్న మంత్రి, కూటమి హయాంలో జూన్ 06 నుంచి డిసెంబర్ 31 వరకు, కేవలం ఆరు నెలల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 7.61 లక్షల కుటుంబాలు లబ్ధి పొందినట్లు చెప్పారు.

# రేపటి నుంచి చిత్తూరు జిల్లాలో సిఎం పర్యటన

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 6 నుంచి 8 వరకు చిత్తూరు జిల్లాలో సిఎం పర్యటన సాగనుంది. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు ద్రవిడియన్ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రకృతి వ్యవసాయం విజన్‌లను ప్రారంభిస్తారు. అనంతరం స్వర్ణకుప్పం విజన్ 2029 పై చర్చించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు అగారాం కొత్తపల్లి గ్రామానికి వెళ్లి డ్వాక్రా సంఘాలతో సిఎం మాటామంతి నిర్వహించనున్నారు. 2:30 గంటలకు నడిమూరు గ్రామంలో సౌర విద్యుతీకరణ కార్యక్రమం ప్రారంభం అనంతరం స్థానిక యువతతో ఇష్టాగోష్టిలో పాల్గొంటారు. అనంతరం సిగాల పల్లెకు చంద్రబాబు చేరుకుంటారు. సాయంత్రం 5:30 గంటలకు ద్రవిడియన్ యూనివర్సిటీ ఆడిటోరియంలో పార్టీ క్యాడర్‌తో సమావేశం అవుతారు. రాత్రి 7:30 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు బస చేయనున్నారు. 7న ఉదయం 10 గంటలకు కుప్పం టిడిపి ఆఫీసుకు సీఎం చేరుకుంటారు. అక్కడ జన నాయకుడు సెంటర్‌ను సీఎం ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు కంగుండి గ్రామానికి వెళ్లనున్న సీఎం.. శ్యామన్న విగ్రహన్ని ఆవిష్కరించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకూ మథర్ డెయిరీ, శ్రీజా మహిళా పాల సేకరణదారుల సంస్థను సీఎం చేతుల మీదుగా ప్రారంభంకానుంది. సాయంత్రం 4:45 గంటలకు కుప్పంలోని తమ నివాసానికి చేరుకుంటారు. సాయంత్రం 6 గంటలకు ద్రవిడియన్ యూనివర్సిటీలో అకడమిక్ సెంటర్‌ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు..అధికారులతో అక్కడే సమావేశం అవనున్నారు.

# 2.46 లక్షల ఇళ్ల నిర్మాణం

>> తెలిపారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 1.0 పథకం క్రింద 2.46 లక్షల గృహాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం క్రింద 21 లక్షల గృహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందని, వాటిలో చాలా వరకూ పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకాలను మరింత మెరుగ్గా అమలు పర్చేందుకు అవసరమైన సూచనలు, సలహాలను అన్ని రాష్ట్రాలకు చెందిన సంబందిత మంత్రులు, ఉన్నతాధికారుల నుండి పొందేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఢిల్లీ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారన్నారు. ఆ సమావేశంలో తాము పాల్గొని గృహనిర్మాణాలు,పేదలకు అందజేత తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. మంత్రి పార్థసారధి మీడియాకు ఈ విషయాలను వివరిస్తూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 2.0 పథకం లబ్దిదారులను గుర్తించే విషయంలో కేంద్రం పది పారామీటర్లను తెలియజేస్తూ, వాటి పరిధిలోకి వచ్చిన వారిని ఆటోమేటిక్‌గా అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే వాటిలో మూడు పారామీటర్లు ప్రస్తుత సామాజిక పరిస్థితులకు విరుద్దంగా ఉన్నాయని, వాటి నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మూడు నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్నవారు, మూడు నాలుగు చక్రాల వాహనాల వ్యవసాయ యంత్ర పరికరాలు కలిగి ఉన్నవారు మరియు రూ.50 వేలు, అంతకు పైబడిన క్రెడిట్ లిమిట్ కలిగిన కిసాన్ క్రెడిట్ కార్డులు కలిగిన వారు గృహ లబ్దిదారులుగా ఎంపిక చేసేందుకు అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ఎంతో మంది నిరుపేదలకు పలు ఆర్థిక సంస్థలు అందజేసే ఋణ సహాయంతో ఆటోలు, టాక్సీలను పొంది, వాటినే జీవనాధారంగా తమ జీవితాన్ని కొనిసాగిస్తున్నారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేద రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడం జరుగుచున్నదని మరియు నేటి రోజుల్లో ప్రతి కూలీ ఎంతో కష్టపడి రోజుకు రూ.600/ నుండి రూ.1,000/ ల వరకూ కూలీ సొమ్మును సంపాదించుకుంటున్న నేపథ్యంలో రూ.50 వేల క్రెడిట్ లిమిట్ కారణంగా అనర్హులుగా ప్రకటించడం సరికాదని ఆయన తెలిపారు. ఈ మూడు పాయింట్లపై మినహాయింపు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిని కోరినట్లు తెలిపారు.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 2.0 పథకం క్రింద 2014 లో ప్రకటించిన యూనిట్ కాస్టు రూ.1.20 లక్షలనే ఇప్పటికీ కొనసాగించడం జరుగుచున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిర్ణీత యూనిట్ కాస్టుతో గృహ నిర్మాణాలు ఎంతో కష్టమని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఈ యూనిట్ కాస్టును పెంచాలని ఆయన కోరారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మందికి లబ్దిచేకూర్చే విధంగా 11 వేల లే అవుట్లను నిర్మించడం జరుగుచున్నదని, ఆ లే అవుట్లలో రోడ్లు, త్రాగు నీరు తదితర మౌలిక వసతుల కల్పనకు అదనంగా నిధులను కేంద్రం మంజూరు చేయాలని ఆయన కోరారు.

# విజయసాయికి ఇడి నోటీసులు

>> వేశాలు జరుగుతున్నాయని.. అందుకే తాను విచారణకు హాజరుకాలేనని తెలిపారు. ఇక అనారోగ్య కారణాలతో విచారణకు రాలేనట్టు విక్రాంత్ రెడ్డి తెలుపగా ప్రస్తుత పరిస్థితుల్లో విచారణకు రాలేనని శరత్ చంద్రారెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఇడి మరోసారి నోటీసులు జారీ చేసింది.

ఇక ఈ కేసులో అరబిందో రియాల్టీ అండ్ ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ బలవంతంగా వాటాలు లాగేసుకుందని ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. దీంతో ఆ సంస్థ డైరెక్టర్లను విచారించేందుకు ఇడి సిద్ధమవుతుంది. తదుపరి చర్యలను ముమ్మరం చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది. ఇక ఈ కేసులో ఎపి సిఐడి సైతం తన చర్యలు ముమ్మరం చేసింది. విచారణకు హాజరు కావాలని చంద్ర రెడ్డికి ఇప్పటికే ఎపి సిఐడి నోటీసులు ఇచ్చింది. కాకినాడ పోర్ట్ లోని రూ.2,500 కోట్ల విలువైన వాటాలను రూ.494 కోట్లకు, కాకినాడ సెజ్‌లోని రూ.1,109 కోట్ల విలువైన వాటాలను రూ.12 కోట్లకు బలవంతంగా అరబిందో సంస్థకు బదలాయించుకున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి.

ఈ కేసులో ప్రధాన పాత్రధారిగా ఉన్న కర్నాటి వెంకటేశ్వరరావు.. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని వాటాలను కొట్టేసేందుకు మాజీ సిఎం జగన్ పక్కా ప్రణాళిక రూపొందించారని ఆరోపిస్తూ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ ప్రణాళికను విక్రాంత్‌రెడ్డి, శరత్‌చంద్రారెడ్డి అమలు చేశారని.. అందులో భాగంగా కేఎస్‌పీఎల్‌లో స్పెషల్ ఆడిట్ చేయించారని పేర్కొన్నారు. లేని ఆదాయం ఉన్నట్లు తప్పుడు దస్త్రాలు సైతం సృష్టించారని తెలిపారు. కేఎస్‌పీఎల్ ప్రభుత్వానికి రూ.965.65 కోట్ల వాటా చెల్లించాలంటూ ఆడిట్ సంస్థతో నివేదిక ఇప్పించారని.. వాటా కొనుగోలు ఒప్పందాలపై మోసపూరితంగా సంతకాలు చేయించుకున్నారని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 05-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా. 8.15
పూర్వాభాద్ర రా. 8.17
వర్జ్యం : తె.5.24 - 0.6.56
దు.సా. 4.21-5.05
శుభసమయం : ఉ.7.00-8.00,
సా. 6.00-6.50
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మీ జీవిత భాగస్వామితో చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు.

**వృషభం :** వృత్తి, ఉద్యోగాలవరంగా పురోగతిని సాధించడానికి మార్గాలను అన్వేషిస్తారు.

**మిథునం:** మీకు గౌరవ ప్రతిష్ఠలు పెంపొందుతాయి. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**కర్కాటకం:** మీ క్రింద పనిచేసే సహోద్యోగుల విషయాలలో మీ దృష్టిని కేంద్రీకరించవలసి ఉంటుంది.

**సింహం:** ఎన్ని విఘ్నాలు ఎదురైనా ఒక ముఖ్య విషయంలో మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు.

**కన్య :** మీలో నున్న నైతిక ధర్మం మీకు మరింత ఆత్మతృప్తిని ఇస్తుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరాడంబరంగా వ్యవహరిస్తారు.

**వృశ్చికం:** ఆత్మస్థైర్యం, మనోబలం చెక్కు చెదరవు సెంటిమెంట్ వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు అవసరం.

**ధనుస్సు:** ఆర్థిక వ్యవహారాలలో ముడిపడిన పనులను ఈరోజు వాయిదా వేయడం ఉత్తమం.

**మకరం:** మీరు చేయాలనుకున్న పనులు పూర్తి చేసే వరకు ఇతరులకు చెప్పకండి.

**కుంభం:** నిందను మోయడం కన్నా కొండను మోయడం తేలికని భావిస్తారు. శుభవార్తలు వింటారు.

**మీనం :** పిల్లల విద్యా విషయాలపైన దృష్టిని కేంద్రీకరించండి. మంచి రోజుల కోసం వేచి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 04/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 117089
2nd Prize Rs.7000/- 64796
3rd Prize Rs.3500/-
15567 21129 45634 49656 63612
66535 66821 75836 80008 97764
4th Prize Rs.200/-
0146 1030 1716 1717 2702
3492 4494 6805 7833 8973
5th Prize Rs.100/-
0335 0348 0669 2471 3111
4332 4607 6770 8528 8733
6th Prize Rs.50/-
0051 1440 2535 4841 6448 8569
0061 1480 2585 4905 6688 8715
0079 1548 2605 4906 6813 9193
0170 1669 2697 5004 7291 9259
0183 1731 2897 5116 7310 9379
0367 1860 3008 5322 7356 9415
0451 1911 3163 5331 7378 9464
0549 2089 3386 5408 7577 9576
0701 2156 3410 5972 7648 9611
0782 2167 3536 6018 7697 9681
1036 2188 3763 6049 7815 9688
1123 2248 3949 6054 7892 9749
1146 2440 4267 6137 7910 9824
1178 2464 4458 6170 8373 9888
1246 2498 4518 6254 8386 9914
1285 2522 4550 6260 8429
1333 2529 4781 6368 8437

SINGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 513278
2nd Prize Rs.7000/- 37831
3rd Prize Rs.3500/-
02548 08329 38247 47583 52633
58305 73520 88856 91364 92583
4th Prize Rs.200/-
0418 1398 1655 1857 2164
4721 4738 6093 9586 9664
5th Prize Rs.100/-
1059 1270 1598 1756 2926
3315 3964 4672 7020 9567
6th Prize Rs.50/-
0064 1976 3575 4781 6617 8106
0177 2055 3634 4832 6771 8224
0210 2178 3679 4994 6820 8601
0384 2230 3695 5021 6833 8663
0387 2387 4050 5176 6927 8798
0443 2587 4098 5264 6933 8819
0533 2608 4280 5511 7036 8837
0618 2637 4321 5739 7108 8921
0759 2649 4322 5837 7411 9059
1031 2793 4334 5866 7413 9067
1044 2939 4486 5869 7420 9118
1063 3063 4536 5878 7445 9282
1198 3194 4584 5972 7481 9379
1391 3235 4618 6095 7494 9469
1548 3265 4630 6195 7546 9573
1697 3275 4741 6396 7589
1954 3554 4780 6501 8026

KUIL SERIES Dr No:27
1st Prize Rs.100000/- 949102
2nd Prize Rs.7000/- 54233
3rd Prize Rs.3500/-
01757 20793 26295 36429 50198
55952 72231 81000 81694 84952
4th Prize Rs.200/-
0010 0688 1512 2113 3111
4566 6247 6330 6663 8108
5th Prize Rs.100/-
0376 1756 1877 2850 5732
8030 8313 8517 8871 9186
6th Prize Rs.50/-
0126 2400 3924 5229 6294 8218
0460 2604 3949 5233 6552 8275
0466 2783 4039 5274 6555 8411
0519 2904 4102 5280 6796 8565
0753 2980 4137 5427 6810 8608
0801 3019 4342 5513 7035 8647
0948 3021 4432 5621 7083 8987
1057 3262 4440 5667 7159 9003
1119 3276 4468 5813 7229 9004
1921 3290 4535 5819 7517 9248
1960 3560 4538 5825 7721 9319
1998 3686 4671 5897 7838 9323
2056 3695 4723 5918 7876 9612
2072 3711 4849 5980 7919 9914
2171 3777 4878 6057 8025 9930
2204 3815 5142 6233 8026
2262 3906 5182 6282 8168

ROSA SERIES Dr No:27
1st Prize Rs.100000/- 596630
2nd Prize Rs.7000/- 76993
3rd Prize Rs.3500/-
05565 30558 31666 34510 44329
53827 56486 65611 66953 92847
4th Prize Rs.200/-
0431 4214 4741 7178 7582
8140 8948 8960 9033 9729
5th Prize Rs.100/-
0099 0894 0934 1056 2391
2594 3346 4466 6950 7997
6th Prize Rs.50/-
0076 1879 3423 5256 7024 8757
0086 1883 3566 5314 7204 8800
0093 1913 3603 5428 7251 8843
0128 2217 3622 5475 7301 8890
0505 2231 3629 5480 7543 8924
0578 2366 3682 5488 7754 9096
0678 2370 3710 5491 7762 9244
0708 2386 3712 5773 7839 9246
0750 2388 3847 5835 8000 9254
0860 2616 4144 5896 8070 9281
0954 2757 4177 5897 8211 9319
1001 2910 4405 6150 8234 9375
1113 3014 4457 6248 8421 9432
1233 3111 4686 6280 8439 9508
1318 3270 4771 6609 8486 9937
1741 3316 5067 6750 8511
1768 3342 5227 6853 8676

KUMARAN SERIES Dr No:27
1st Prize Rs.100000/- 625625
2nd Prize Rs.7000/- 66174
3rd Prize Rs.3500/-
02573 09146 20827 26765 51884
58963 75450 80829 89610 89960
4th Prize Rs.200/-
1452 1983 2099 2235 2871
5481 6360 7772 8216 8761
5th Prize Rs.100/-
0763 3605 4188 5359 6116
7418 7567 7580 8000 8748
6th Prize Rs.50/-
0015 1002 3555 5406 7541 8850
0164 1177 3679 5462 7633 9007
0178 1353 3950 5540 7659 9092
0220 1388 4087 5581 7684 9096
0335 1430 4260 5845 7852 9235
0342 2128 4315 5864 7908 9243
0535 2256 4438 5905 7947 9244
0619 2407 4537 5992 8004 9245
0671 2468 4572 6067 8123 9260
0702 2698 4625 6134 8210 9327
0718 2769 4837 6318 8456 9329
0722 2857 5059 6634 8474 9402
0792 2876 5174 6991 8521 9511
0832 3017 5199 7053 8573 9563
0838 3198 5310 7412 8752 9916
0890 3268 5336 7421 8786
0957 3549 5360 7435 8832

VISHNU SERIES Dr No:27
1st Prize Rs.100000/- 253847
2nd Prize Rs.7000/- 57342
3rd Prize Rs.3500/-
21051 24054 26817 61047 61631
63035 70238 77201 77550 81216
4th Prize Rs.200/-
0278 3217 3376 3911 4290
4738 5295 7981 8741 9792
5th Prize Rs.100/-
1450 1583 6321 6531 6594
6957 7405 8932 9928 9946
6th Prize Rs.50/-
0022 2096 3220 4264 6357 8089
0142 2108 3283 4391 6476 8157
0242 2180 3293 4545 6499 8352
0490 2224 3356 4650 6574 8354
0551 2252 3537 4720 6687 8777
0558 2255 3560 4865 6828 8864
0612 2330 3603 4874 6834 8958
0699 2352 3675 5183 7050 9315
0749 2454 3741 5191 7153 9453
0794 2481 3892 5294 7172 9537
1343 2660 3947 5346 7192 9549
1502 2687 4126 5362 7417 9588
1637 2722 4139 5600 7629 9627
1723 2949 4151 6043 7692 9843
1749 2994 4152 6111 7832 9877
1890 3066 4181 6306 8020
1952 3088 4245 6312 8077

## THE GOVERNMENT OF BODOLAND
Results of 04/01/2025
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:27
1st Prize Rs.100000/- 332841
2nd Prize Rs.7000/- 22697
3rd Prize Rs.3500/-
08306 11716 24141 28346 36838
53343 53401 63580 96330 96936
4th Prize Rs.200/-
0136 2762 3725 4871 5288
6304 6379 6568 6893 9042
5th Prize Rs.100/-
0025 0473 0566 5093 5254
5591 7784 8462 8982 9754
6th Prize Rs.50/-
0407 2864 4385 6121 7586 8911
0429 3141 4493 6302 7599 9046
0483 3165 4600 6308 7668 9264
0705 3485 4614 6479 7712 9280
0979 3491 4650 6529 7827 9357
1313 3622 4695 6546 8003 9408
1487 3694 5151 6850 8004 9515
1570 3710 5252 6888 8022 9546
1661 3728 5321 6993 8035 9574
1939 3830 5327 7038 8054 9607
2064 3877 5496 7094 8180 9640
2095 4085 5566 7158 8502 9719
2125 4117 5572 7311 8507 9839
2435 4251 5616 7319 8626 9870
2442 4280 5767 7347 8636 9996
2684 4370 6015 7397 8803
2768 4374 6096 7513 8910

THANGAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 764613
2nd Prize Rs.7000/- 64471
3rd Prize Rs.3500/-
13424 17825 23587 23784 31265
46645 48767 57276 66945 82025
4th Prize Rs.200/-
0820 2124 3213 4433 4861
5010 5186 8427 8536 9496
5th Prize Rs.100/-
1590 2816 3954 5198 5916
7378 8563 9317 9506 9839
6th Prize Rs.50/-
0153 1220 2740 4567 6512 8285
0159 1284 2949 4575 6588 8308
0175 1333 3084 4588 6759 8412
0265 1334 3115 4599 6983 8442
0270 1459 3160 4642 7023 8519
0409 1561 3516 4685 7126 8734
0412 1595 3546 4751 7128 8774
0429 1626 3585 5019 7154 9006
0480 1785 3877 5162 7265 9077
0642 1948 3901 5239 7307 9196
0752 2011 4129 5498 7455 9300
0823 2155 4265 5619 7484 9420
0829 2206 4392 5838 7704 9651
0872 2604 4455 5889 7857 9886
1048 2607 4459 6174 8119 9996
1185 2628 4496 6430 8259
1211 2633 4544 6484 8265

ABBLE SERIES Dr No:27
1st Prize Rs.100000/- 443701
2nd Prize Rs.7000/- 64913
3rd Prize Rs.3500/-
22988 24866 33296 46484 49346
50058 57672 63025 68790 98157
4th Prize Rs.200/-
0637 2757 2799 4303 4780
4867 5018 7214 8071 8721
5th Prize Rs.100/-
0388 1368 1957 2601 4464
5040 7095 8554 8944 9335
6th Prize Rs.50/-
0046 1829 3478 4931 6769 8736
0190 2019 3555 5015 7112 8840
0231 2069 3652 5280 7159 8875
0239 2273 3683 5392 7221 8987
0256 2419 3864 5397 7257 9009
0368 2463 4018 5467 7268 9012
0466 2548 4055 5493 7433 9063
0513 2620 4283 5522 7471 9091
0582 2631 4348 5539 7540 9221
0593 2729 4413 5562 7661 9315
0810 2734 4493 5755 7715 9586
1121 2820 4590 5784 7745 9650
1218 2839 4594 5968 7982 9672
1222 2858 4718 5988 8122 9674
1319 3110 4790 6147 8309 9775
1467 3163 4891 6436 8616
1681 3190 4898 6683 8649

NALLANERAM SERIES Dr No:27
1st Prize Rs.100000/- 871488
2nd Prize Rs.7000/- 65039
3rd Prize Rs.3500/-
01112 01375 05943 48266 48974
51361 54100 66650 89940 96305
4th Prize Rs.200/-
1388 1652 3372 7173 7216
7801 8342 9025 9423 9936
5th Prize Rs.100/-
3001 4295 4830 6102 6981
7302 7727 8782 9215 9815
6th Prize Rs.50/-
0142 1705 3531 5023 6228 8480
0365 1748 3560 5232 6413 8521
0406 1848 3674 5247 6416 8568
0427 1916 3676 5294 6520 8698
0650 1927 3947 5405 6700 8723
0767 1982 4041 5431 7043 8926
0905 2012 4138 5498 7288 8964
1040 2493 4147 5541 7351 9145
1090 2535 4165 5586 7368 9213
1199 2620 4326 5750 7503 9447
1369 2818 4338 5763 7649 9477
1470 2856 4362 5870 7660 9670
1550 2898 4641 5889 7871 9896
1580 3108 4740 5920 8025 9902
1622 3254 4944 5998 8285 9998
1636 3298 4988 6043 8445
1679 3429 5002 6096 8447

SWARNALAXMI SERIES Dr No:27
1st Prize Rs.100000/- 697233
2nd Prize Rs.7000/- 86731
3rd Prize Rs.3500/-
18292 18672 29209 31204 42504
53618 64225 64799 75234 86367
4th Prize Rs.200/-
1154 1306 2995 6150 6745
6789 6796 8591 8746 9707
5th Prize Rs.100/-
2132 2313 3276 4657 4680
4700 4752 5316 7127 8491
6th Prize Rs.50/-
0357 2278 4289 5403 7174 8427
0492 2310 4322 5502 7240 8483
0520 2440 4391 5565 7266 8600
0707 2569 4395 5611 7267 8642
0711 2598 4486 5619 7343 8803
0748 2628 4526 5661 7427 8939
0851 2699 4652 5707 7429 8965
1028 2829 4734 5960 7434 9021
1119 2865 4735 6117 7539 9241
1159 3170 4823 6207 7667 9270
1267 3224 4827 6283 7808 9537
1482 3486 4886 6676 7852 9589
1495 3593 5010 6879 7893 9679
1510 3760 5173 6917 7945 9780
1588 3791 5253 7008 8020 9901
1833 3869 5267 7119 8059
2085 3998 5268 7123 8309

LION SERIES Dr No:27
1st Prize Rs.100000/- 139485
2nd Prize Rs.7000/- 63250
3rd Prize Rs.3500/-
17344 28508 39247 39925 41759
52688 63935 74277 85551 96220
4th Prize Rs.200/-
1671 4144 4874 6422 7041
7377 7541 7739 8765 9206
5th Prize Rs.100/-
0334 1008 4452 4581 4603
6395 7542 7675 7744 8234
6th Prize Rs.50/-
0152 1626 3544 5333 7026 8618
0369 1894 3587 5413 7133 8691
0420 2118 3670 5490 7354 8872
0457 2185 3703 5622 7476 8882
0517 2228 3815 5917 7516 8899
0553 2232 3851 5970 7520 8925
0617 2294 4014 6068 7523 9009
0627 2397 4450 6315 7737 9019
0829 2410 4515 6323 7796 9071
0939 2608 4726 6335 8001 9435
0967 2824 4791 6398 8157 9560
1050 2968 4892 6441 8164 9623
1093 3087 4934 6487 8257 9630
1251 3137 5009 6581 8291 9696
1262 3163 5229 6784 8387 9824
1445 3378 5240 6813 8448
1609 3463 5293 7019 8578

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


ప్రముఖ అణుశాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం కన్నుమూత

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, ఆరుగురి మృతి 7లో

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

5-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 338 పేజీలు: 10+4 వెల: 8.00

# త్వరలోనే 'తల్లికి వందనం'

## వచ్చే విద్యాసంవత్సరం నాటికి మెగా డిఎస్సీ నిర్వహణ

## నేరుగా కళాశాలలకే ఫీజు రీయింబర్స్‌మెంట్: సీఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలోపే 'తల్లికివందనం' సొమ్ములు సంబంధిత ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. 'ఎక్' వేదికగా సిఎం చంద్రబాబు ఈ పథకంతో పాటు పలు అంశాలపై కీలక సమాచారాన్ని వెల్లడించారు. 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా అమలు చేస్తామని ఆయన చెప్పారు. ఎన్నికల హామీ మేరకు ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం ఇస్తామన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నేరుగా కళాశాలలకు చెల్లించాలని నిర్ణయించినందున విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలగకుండా కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. హాజరు శాతం ఆధారంగా వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోపు తల్లికి వందనం ఇవ్వాలని సిఎం ఆదేశించామన్నారు.వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోపు మెగా డిఎస్సీలో ప్రకటించిన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అధికారులకు నిర్దేశించినట్లు తెలిపారు.ఒక్కో పథకంపై అధ్యయనం చేస్తూ వాటిని అమలు చేస్తున్నామన్నారు.ఏ పథకాన్ని నిర్లక్ష్యం చేసేది లేదన్నారు.
పిఎం కిసాన్ పథకం నిధులు విడుదల చేయగానే రాష్ట్ర వాటాగా రూ.10 వేలు జోడించి అన్నదాత సుఖీభవ సాయం అందిస్తామన్నారు.ఆ దిశలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.త్వరలో ఈ నిధులు రైతుల ఖాతాలకు జమచేస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాలతో ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా ఒక్కొక్కటిగా ఎన్నికల హామీలన్నింటినీ ఈ ఏడాది అమల్లోకి తెస్తామని వెల్లడించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తంచేసిన సిఎం మంత్రివర్గ ఉప >>2

# విద్యావ్యవస్థకు పూర్వ వైభవం



విజయవాడలో శనివారం మధ్యాహ్న భోజనపథకం ప్రారంభించి విద్యార్థులతో పంక్తి భోజనం చేస్తున్న మంత్రి లోకేష్

## విజయవాడలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం ప్రారంభించిన మంత్రి లోకేష్

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలి. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా కృషి చేస్తున్నామని విద్యా మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని తద్వారా మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చు. తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావడం మీ చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైంది. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ పథకాన్ని విద్యాశాఖ మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రమంలోనే కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల పుస్తకాలు పరిశీలించిన లోకేష్ పలు ప్రశ్నలు అడిగారు. మీలో ఒక్కడిగా తనను భావించి ఏం చేస్తే బాగుంటుందో సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. జీవితమనే పరీక్షను జయించటమే విద్యార్థులకు అసలైన సవాల్ కావాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షలకోసం జీవితాల్ని పణంగా పెట్టొద్దని ఆయన పిలుపునిచ్చారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం హామీ ఎన్నికల ముందు ఇవ్వకపోయినా అమలు చేశామని తెలిపారు. తాము రోడ్లు బాగుచేస్తున్నాం కాబట్టే ఇప్పుడు పులివెందుల ఎమ్మెల్యే రోడ్డెక్కుతానంటున్నాడని ఎద్దేవాచేశారు. ప్రభుత్వ కళాశాలల్లో ప్రజల్లో నమ్మకాన్ని పెంచి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌తో విద్యావ్యవస్థకు గత వైభవం తెస్తామని లోకేశ్ స్పష్టంచేశారు. విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలక దశని మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి చెడు వ్యసనాలకు ఇప్పటి నుంచే దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వాతావరణం మీ పరిసరాల్లో ఎక్కడ ఉన్నా వెంటనే ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలని లోకేశ్ వివరించారు.
మంగళగిరిలో 2019లో నేను ఓడిపోయాను. పట్టుదలతో మంగళగిరిలో రికార్డుస్థాయి మెజారిటీతో గెలిచాను. జీవితంలో గెలుపు ఓటములు సహజం. పరీక్షలు తప్పినందుకే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. విద్యార్థులు ధైర్యంతో ముందడుగు వేయాలి. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా >>2



# టవర్ల రాజధాని!

## రూ. 5814 కోట్లకు చేరిన టెండర్లు

## రూ. 594 కోట్ల వ్యయంతో భారీ ప్రభుత్వ కాంప్లెక్స్‌లు

**అమరావతి, జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అభివృద్ధికి ముందే సంక్రాంతి వచ్చింది. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో రాజధాని అభివృద్ధికి మహర్దశ పట్టింది. తాజాగా శనివారం రాజధానిలో గెజిటెడ్ అధికారులకు, నాలుగో తరగతి ఉద్యోగులకు 27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మించేందుకు 594.94 కోట్ల వ్యయంతో సిఆర్డిఎ టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గత నాలుగు రోజుల్లో సిఆర్‌డిఎ 5814.70 వ్యయంతో రాజధాని అభివృద్ధికి టెండర్లు పిలిచినట్లయింది. రాష్ట్ర రాజధానిలో జోన్ 1ఎ లో 448.32 కోట్లు, జోన్ 1బిలో 588.02 కోట్లు, జోన్ 2ఎలో 542.84 కోట్లు, జోన్ 2బి లో 542.84 కోట్లు,జోన్ 3ఎ లో 505.53 కోట్లు, జోన్ 3బిలో 420.65 కోట్లు, జోన్ 5బిలో 603.14కోట్లు, జోన్ 5డి లో 603.65 కోట్లతో రాజధాని గ్రామాలైన నేలపాడు, కొండూరు రాజుపాలెం, రాయపాడు, నేలపాడు, శాఖ మూరు, నెక్కల్లు, తుళ్లూరు, అనంత వరం గ్రామాలలో అభివృద్ధి పనులు జరగ >>2

## ఏప్రిల్ నుంచి బీమా విధానంలో

# ఆరోగ్య సేవలు



### ప్రతి కుటుంబానికి రూ. 2,500 ప్రీమియం ప్రభుత్వం చెల్లింపు

### నగదురహిత చికిత్సలో హైబ్రిడ్ విధానం: రాష్ట్ర వైద్య మంత్రి సత్యకుమార్

**విజయవాడ, జనవరి4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏప్రిల్ 1 నుంచి బీమా విధానంలో ఆరోగ్య సేవలు కొనసాగుతాయని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమం ఎక్కడికి పోలేదని ఎన్టీఆర్ వైద్య సేవపేరుతో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా రూపాంతరం చెందినట్లు తెలిపారు. ఇకపై ఆరోగ్యసేవలు నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం అమలవుతుందన్నారు. దీనివల్ల, 1 కోటి 43 లక్షల కుటుంబాల్లోని 4 కోట్ల 30 లక్షల మంది పేదలకు ఉచితంగా రూ.25 లక్షల వరకు వైద్య సాయం అందుతుందని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు, ఎన్టీఆర్ వైద్య సేవ అధికారిణీ డాక్టర్ మంజులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎపిలో కూడా హైబ్రిడ్ మోడ్ తీసుకొచ్చినట్లు తెలిపారు. వైద్య సేవల్లో 90 శాతం క్లెయిమ్స్ రూ.2.5 లక్షల లోపే ఉంటున్నాయని చెప్పిన మంత్రి, రూ.2.5 లక్షల వరకు బీమా సంస్థలు, ఆపై రూ.25 లక్షల వరకు ట్రస్ట్ భరించేలా నిర్ణయించామన్నారు.

**ముందుగానే ప్రీమియం చెల్లింపు వల్ల మెరుగైన సేవలు**

1.43 కోట్ల కుటుంబాలకు ముందుగానే ప్రీమియం చెల్లించి కూటమి ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వైద్య సేవలు అందించిన తర్వాత ఆసుపత్రులకు బిల్లులు చెల్లించేవాళ్లని, ముందుగానే బీమా ప్రీమియం చెల్లించడంవల్ల నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు పెండింగ్‌లో ఉంటాయన్న భయం కూడా ఉండదన్నారు. ప్రస్తుతం ప్రిఆథరైజేషన్ కోసం 24 గంటలు పడుతోందని, దీనిని 6గంటలకు కుదించేలా బీమా కంపెనీలతో మాట్లాడినట్లు వెల్లడించారు.

**కృత్రిమ మేథ సాయంతో జవాబుదారీతనం**

గత ప్రభుత్వ హయాంలో, ఆసుపత్రుల్లో అనేక రకాల మోసాలు జరిగాయన్న మంత్రి, ఈసారి ఆ అవకాశం ఇవ్వకుండా, కృత్రిమ మేథ సాయంతో ఆసుపత్రుల్లో జవాబుదారీతనం పెంచుతాన్నారు. గత ప్రభుత్వంలో, అక్రమాలు చేసిన ఆసుపత్రులకు ఐదేళ్లలో రూ.16 కోట్ల పెనాల్టీలు వేసి కనీసం 1శాతం రికవరీకూడా చేయలేదన్న మంత్రి, ప్రస్తుతం రూ.22.70 కోట్ల జరిమానాలు >>2

# నేవీ ధైర్య సాహసాలకు హ్యాట్సాఫ్

## వారి సేవలను ఎంత కీర్తించినా తక్కువే: సిఎం చంద్రబాబు

## మనవడు దేవాన్ష్‌తో కలిసి నేవీ డే వేడుకలు తిలకించిన సిఎం



శనివారం విశాఖలో జరిగిన నేవీ డే వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న సిఎం చంద్రబాబు



వేడుకల్లో హెలికాప్టర్ విన్యాసాల దృశ్యం

**విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త:** భారత నౌకాదళ ధైర్యసహసాలు అత్యద్భుతమైనవని, వారి సేవలను ఎంత కీర్తించినా తక్కువేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విశాఖలో జరిగిన నేవీ డేలో చంద్రబాబు నాయుడు అతని సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ డెమో స్టేజి మీద నుంచి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తాను విశాఖకు అనేకసార్లు వచ్చానని, కానీ ఈ పర్యటన జీవితంలో మరిచిపోలేనిదని అన్నారు. తూర్పు నౌకాదళం నిర్వహించిన ఆపరేషన్ డెమో విజయవంతమైందని అన్నారు. 1971 యూత్ సమయంలో తూర్పు నౌకాదళం ముఖ్య భూమిక పోషించిందని చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుద్‌హుద్ సమయంలో నౌకాదళ సిబ్బంది అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. తూర్పు నావికా దళం సముద్ర >>2

# విజయసాయికి ఇడి నోటీసులు

## 6వ తేదీన విచారణకు హాజరవ్వాలని ఆదేశం

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ హయాంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులపై ఇడి ఉచ్చు బిగిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎంపీ వైవి సుబ్బారెడ్డి తనయుడు వై. విక్రాంత్‌రెడ్డి, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు శరత్ చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి నామినీ సంస్థగా చెప్పుకొస్తున్న పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ప్రతినిధులకు సైతం ఇడి ఇటీవలే నోటీసులు జారీ చేసింది. పలు కారణాలతో వీరంతా విచారణకు హాజరుకాకపోవటంతో మరోసారి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ఇడి నోటీసులు పంపింది. కాకినాడ సీ పోర్టు లిమిటెడ్, కాకినాడ సెజ్ లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి. ఇడి మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 6 తేదీన ఇడి కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. అయితే ఇప్పటికే ఇడి ఈ కేసులో నోటీసులు జారీ చేయగా పలు కారణాలతో విచారణకు రాలేమంటూ విజయసాయిరెడ్డి తెలిపారు. గత నెలలో పంపిన నోటీసులకు ప్రస్తుతం పార్లమెంటు సమా >>2

## 9,10 తరగతుల్లో

# అంతర్గత మార్కులు!

### వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

**విజయవాడ జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి తొమ్మిది, పదో తరగతి పరీక్షల్లో అంతర్గత మార్కుల విధానం తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.. ప్రస్తుతం వంద మార్కులకు నిర్వహిస్తున్న పరీక్షలను 80 మార్కులకు కుదిస్తారు. మిగతా 20 అంతర్గత మార్కులుగా ఉంటాయి. అంతర్గత మార్కులను ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా వేసుకోకుండా ఉండేందుకు పకడ్బందీ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ఫార్మెటివ్ పరీక్షల విధానంలో మార్పు చేసి, రాతపరీక్షకు మార్కులు పెంచింది. ఫార్మెటివ్-3 వరకు రాత పరీక్ష 20, ప్రాజెక్టుకు 10, తరగతిలో విద్యార్థి స్పందనలకు 10, నోటుబుక్స్ ఇతరత్ర వాటికి 10 మార్కులు చొప్పు ఉండేవి. ఇప్పుడు వీటిని వరుసగా 35,5, >>2

# 2.46 లక్షల ఇళ్ల నిర్మాణం

### 'ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణ్' కింద లబ్ధిదారులను గుర్తిస్తున్నాం

### ఆవాస్ యోజన లబ్ధిదారుల గుర్తింపులో 10 పారామీటర్లు పాటిస్తున్నట్లు మంత్రి పార్ధసారధి వెల్లడి

### అర్బన్ పథకం కింద 21 లక్షల ఇళ్లు మంజూరు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని నిరుపేదలు అందరికీ వచ్చే ఐదేళ్లలో శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. ఆ ఆశయ సాధనకు అనుగుణంగా లబ్దిదారుల ఎంపికలో కొన్ని మినహాయింపులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ - 2.0 పథకం క్రింద 2024-25 నుండి 2028-29 మధ్యకాలంలో దాదాపు 2.00 కోట్లకు పైబడి గృహాలను రాష్ట్రంలో నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెల్పిందని, అందుకు అర్హులైన లబ్దిదారులను గుర్తించే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంనుండి అర్హులైన లబ్దిదారులను గుర్తించేందుకు ఇంజనీరింగ్ సహాయకులుగా ఇప్పటికే 14,298 మంది సర్వేయర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, 13,101 మంది సర్వేయర్ల ఇకెవైసి సర్వేను కూడా పూర్తి చేయడం జరిగిందని >>2




మంత్రి పార్ధసారధి

అంతరిక్ష పరిశోధనలో సరికొత్త శిఖరాలను ఇస్రోశాస్త్రవేత్తలు అధిరోహించనున్నారు. 2025లో భారత్ ఎన్నెన్నో ప్రయోగాలను చేపట్టనుంది. గత ఏడాది ప్రారంభంలో, చివరలో ఇచ్చిన ఉత్సాహంతో భవిష్యత్ రాకెట్ల తయారీకి ఇస్రోవడివడిగా సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్లలో 100వ ప్రయోగం జనవరిలోనే జరపనున్నారు. జిఎస్ఎల్వి-ఎఫ్15 పేరుతో ఈ రాకెట్ ఇప్పటికే సిద్ధమయింది. వాహనచోదకులకు ఉపయోగపడే నావిగేషన్ వ్యవస్థ కోసం ఎన్ఇఎస్-02 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. జిఎస్ఎల్ వి-ఎఫ్16 పేరుతో మరో రాకెట్‌ను మార్చినెలలో ప్రయోగిస్తారు. దీనిద్వారా నిసార్ ఉపగ్రహ ప్రయోగం ఉంటుంది. మరో రెండు జిఎస్ఎల్వి ప్రయోగాలు కూడా 2025లోనే జరగనున్నాయి. అందులో ఒకదానిలో జిఐశాట్ 02, ఇంకో దానిలో ఐడిఆర్ఎస్ఎస్ 01 ఉపగ్రహాల ప్రయోగం ఉంటుంది. పిఎస్ఎల్వి సిరీస్‌లోను కనీసం మూడు రాకెట్లను శ్రీహరి కోట నుంచి ప్రయో గిస్తున్నారు. టిడిఎస్01 ఉపగ్రహాన్ని పిఎస్ఎల్వి-ఎన్1 రాకెట్ ద్వారా ప్రయోగిస్తారు. మరో పిఎస్ఎల్వి ద్వారా సముద్ర అన్వేషణకు ఓషన్‌శాట్ 3ని ప్రయోగిస్తారు. దీనికితోడు అన్వేషణఅనే ఉపగ్రహాన్ని రూపొందించి పిఎస్ఎల్వి రాకెట్ ద్వారానే ప్రయోగిస్తారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఎస్ఎస్ఎల్వి ఎస్1 బుల్లిరాకెట్ ద్వారా పరీక్షిత్ అనే ఉపగ్రహాన్ని 2025లోనే ప్రయో గించే అవకాశం ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే భారత్ భారీ బాహుబలి రాకెట్ ఎల్విఎం3 ఎం5 ద్వారాబ్లూబర్డ్ 6 ఉపగ్రహ ప్రయోగం ఉంటుంది. ఇస్రో చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టులో వ్యోమగాములను కాకుండా రోబోలను పంపించే మానవరహిత ప్రయోగం 2025 మార్చిలోనే జరుగుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రకటించారు.

# అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం


**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మక ఘన విజయం సాధించారు. ఇప్పటికే గ్రహాల అంచులు తాకిన మన ఉపగ్రహాలు అంతరిక్షంలో సరికొత్త విన్యాసాలకు మార్గం చూపిస్తున్నారు. స్పేడెక్స్ పేరుతో డిసెంబర్ 30న ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు ప్రస్తుతం నిర్ణీత కక్ష్యలలో స్థిరంగా క్షేమంగా ఉన్నాయి. వీటిని క్రమేణా దగ్గరకు జరిపి ఒకదానికొకటి అనుసంధానం అయ్యే విధంగా భూకేంద్రాల నుంచి ఇస్రో పరిశోధన చేస్తుంది. ఈ నెల 7 నుంచి ఈ ప్రక్రియ బెంగళూరు సమీపంలోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి మొదలవనుంది. పిఎస్ఎల్వి-సి60 ద్వారా కొంచెం దూరంగా విడిచిపెట్టిన ఈ ఉపగ్రహాలు క్రమేణా దగ్గర కానున్నాయి. ఆ ప్రక్రియ విజయవంతమైతే భవిష్యత్‌లో చంద్రయాన్ ద్వారా చంద్రుని నుంచి నమూనాలు సేకరించడం సాధ్యపడుతుంది. దీనికితోడు భారత శాస్త్రవేత్తలు అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు కూడా ఈ స్పేడెక్స్ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడనుంది. స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ అనే స్పేడెక్స్ పరిజ్ఞానం మనకు అందుబాటులోకి రానుంది. డాకింగ్ అంటే రెండు ఉపగ్రహాలు ఒకదానితో ఒకటి కలిసే విధానమే. ఈ విధానాన్ని ఇప్పటికే అందుబాటులోకి తెచ్చిన అగ్రదేశాల సరసన మన శాస్త్రవేత్తలు భారత పతాకాన్ని సగర్వంగా ఎగురవేయనున్నారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 62వ ప్రయోగంగా స్ట్రాపాన్లు లేకుండా కోర్ అలాన్ తరహాలో నిర్మించిన పిఎస్ఎల్వి-సి60 రాకెట్ గత నెల30న రాత్రి మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సగర్వంగా నింగికి దూసుకెళ్లింది. ముందుగా భూమికి 476 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలో 55 డిగ్రీల కోణంతో ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న స్పేడెక్స్ ఉపగ్రహాలను సుమారు 10 కిలోమీటర్ల దూరంలో విడిచిపెట్టింది. అనంతరం పోయంగా పిలిచే నాలుగో దశ మరో 24 సూక్ష్మ ఉపగ్రహాలను భూమికి దగ్గర కక్ష్యలో విడిచిపెట్టింది. ఆ సూక్ష్మ ఉపగ్రహాలలో 10 మన దేశంలోని వివిధ స్టార్టప్‌లు, విశ్వవిద్యాలయాలు, ప్రైవేటుసంస్థలు రూపొందించినవి. మిగిలిన 14సూక్ష్మ ఉపగ్రహాలను ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ నెల 7నుంచి ఇస్రో స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ పరిశోధన మొదలుపెట్టనుంది. ఇస్ట్రాక్ సెంటర్ నుంచి శాస్త్రవేత్తలు ఉపగ్రహాలను ఎప్పటికప్పుడు కదిలిస్తూ ఒక చోటికి చేర్చి అనుసంధానం చేయనున్నారు. అవసరమైతే మళ్లీ వాటిని విడదీసి ఇంకొంత దూరంలో ఉంచి మళ్లీ అనుసంధానం చేస్తారు. ఈ విధంగా పరిశోధన పూర్తయితే భవిష్యత్‌లో జరిగే కీలక





ఉపగ్రహాలు అంతరిక్షంలో ఒక్క చోటికి చేరి తమ పరిశోధన ఫలితాలను శాస్త్రవేత్తలకు అందిస్తాయి. ఇది భారత అంతరిక్ష సాంకేతికతకు ఒక కీలక పరీక్షగా చెబుతున్నారు. ప్రస్తుతం విడిచిన స్పేడెక్స్ ఉపగ్రహాలు ఛేజర్, టార్గెట్ మధ్య కలయిక విడిపోవడం అంటే డాకింగ్, అన్‌డాకింగ్ సాంకేతికతను అభివృద్ధి చేయడం ఒక ప్రదర్శన. డాకింగ్ తర్వాత విద్యుత్ శక్తిని ఒక ఉపగ్రహం నుంచి మరొక దానికి సరఫరా చేయడంకూడా ఈ పరీక్షలో కీలకం. ఉపగ్రహాల ఉమ్మడి నియంత్రణను ఉపయోగించి అనుసంధానం తర్వాత ఉపగ్రహాల్లోని పేలోడ్లను పనిచేసేందుకు సిద్ధం చేయడం కూడా ఇందులో ఒక ప్రక్రియ. భవిష్యత్‌లో కాలంచెల్లిన ఉపగ్రహాలను సైతం మళ్లీ పంపించే ఉపగ్రహాల అనుసంధానంతో అందులోకి విద్యుత్ సరఫరా వంటివి చేసి తిరిగి పనిచేసే విధంగా కృషి చేసే అవకాశం లేకపోలేదు. ఈ ప్రయోగం కోసం ఇస్రో అభివృద్ధి చేసిన అత్యాధునిక సాంకేతికతలు ఎన్నో ఉన్నాయి. ఇందులో ఒకటి డాకింగ్ మెకానిజం. అతితక్కువ వేగంతో అంటే ఒక సెకనుకు కేవలం 10 మిల్లీమీటర్ల దూరం కదులుతూ ఉపగ్రహాలను కలిపే ప్రత్యేక పరికరం అమర్చారు. ఉపగ్రహాల సున్నితమైన కదలికలను నిఘా చేస్తూ కచ్చితమైన ఆదేశాలను అందించే డాకింగ్ సెన్సార్లు ఇందులో కీలకం కానున్నాయి. ఈ అను



సంధాన క్రమాన్ని రికార్డు చేయడం కోసం లేజర్ రేంజ్ ఫైండర్,ప్రాక్సిమిటి సెన్సార్లు, వీడియో మానిటర్లు ఉపయోగించారు. ఉపగ్రహాల మధ్య అటోనమస్ కమ్యూనికేషన్ కోసం కొన్ని ఇంటలిజెన్స్ పేలోడ్లను అమర్చారు. ఈ పరిశోధన విజయవంతమైతే చంద్రయాన్ ప్రయోగాలకు మాత్రమే కాకుండా భారత గగన్‌యాన్ ప్రాజెక్టుకు, స్పేస్‌స్టేషన్ నిర్మాణానికి గట్టి పునాది వేస్తుంది. అంతరిక్ష పరిశోధనలో సరికొత్త శిఖరాలను ఇస్రోశాస్త్రవేత్తలు అధిరోహించనున్నారు. 2025లో భారత్ ఎన్నెన్నో ప్రయోగాలను చేపట్టనుంది. గత ఏడాది ప్రారంభంలో, చివరలో ఇచ్చిన ఉత్సాహంతో భవిష్యత్ రాకెట్ల తయారీకి ఇస్రో వడివడిగా సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్లలో 100వ ప్రయోగం జనవరి లోనే జరపనున్నారు. జిఎస్ఎల్వి-ఎఫ్15 పేరుతో ఈ రాకెట్ ఇప్పటికే సిద్ధమయింది. వాహనచోదకులకు ఉపయోగపడే నావిగేషన్ వ్యవస్థ కోసం ఎన్ఇఎస్-02 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. జిఎస్ఎల్ వి-ఎఫ్16 పేరుతో మరో రాకెట్‌ను మార్చినెలలో ప్రయోగిస్తారు. దీని ద్వారా నిసార్ ఉపగ్రహప్రయోగం ఉంటుంది. మరో రెండు జిఎస్ఎల్వి ప్రయోగాలు కూడా 2025లోనే జరగనున్నాయి. అందులో ఒక దానిలో జిఐశాట్02, ఇంకోదానిలో ఐడిఆర్ఎస్ఎస్01 ఉపగ్రహాల ప్రయోగం ఉంటుంది. పిఎస్ఎల్వి సిరీస్‌లోను కనీసం మూడు రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. టిడిఎస్01 ఉపగ్రహాన్ని పిఎస్ఎల్వి-ఎన్1 రాకెట్ ద్వారా ప్రయోగిస్తారు. మరో పిఎస్ఎల్వి ద్వారా సముద్ర అన్వేషణకు ఓషన్‌శాట్ 3ని ప్రయోగిస్తారు. దీనికితోడు అన్వేష అనే ఉపగ్రహాన్ని రూపొందించి పిఎస్ఎల్వి రాకెట్ ద్వారానే ప్రయోగిస్తారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఎస్ఎస్ఎల్వి ఎస్1 బుల్లి రాకెట్ ద్వారా పరీక్షిత్ అనే ఉపగ్రహాన్ని 2025లోనే ప్రయోగించే అవకాశం ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే భారత్ భారీ బాహుబలి రాకెట్ ఎల్విఎం3 ఎం5 ద్వారా బ్లూ బర్డ్6 ఉపగ్రహ ప్రయోగం ఉంటుంది. ఇస్రో చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టులో వ్యోమగాములను కాకుండా రోబోలను పంపించే మానవ రహిత ప్రయోగం 2025 మార్చిలోనే జరుగుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రకటించి ఉన్నారు. వరుస విజయాలతో ఇస్రోకు ఎంతో ఖ్యాతి తెచ్చిన సోమనాథ్ ప్రస్తుతం గగన్‌యాన్ ప్రాజెక్టుపై ఇప్పటికే నీరు, గాలి, ఆకాశాలలో వివిధ పరిశోధనలు పూర్తి చేశారు. ప్రస్తుతం గగన్‌యాన్-జి1 పేరుతో హెచ్ఎల్విఎం3 జి1 భారీ రాకెట్ ప్రయోగానికి ఇస్రో సోమనాథ్ ఆధ్వర్యంలో సిద్ధమవుతోంది. ఈప్రయోగానికి సంబంధించి భూస్థిర పరీక్షలు, హెలికాప్టర్ పరీక్షలు, నేవీ పరీక్షలు జరుగుతూనే ఉన్నాయి. దేశంలోని ఇస్రోప్రధాన కార్యాలయాలతోపాటు ఇంకొన్నిచోట్ల కూడా ఇస్రోకు సంబంధించిన గగన్‌యాన్ పరిశోధనలు జరుపుతున్నారు. భవిష్యత్‌లో భారత్ అగ్రరాజ్యాలకు ధీటుగాకాకుండా వాటిని మించి అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలు చేపడుతుందని దేశ ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ●

---

మణిపూర్

# పశ్చాత్తాపమేనా?

**ఎ.వి.వి ప్రసాద్**

కొత్త సంవత్సర ప్రారంభవేళ.. దేశంలోని ఇతర రాష్ట్రాలన్నిటిలో సంబరాలు అంబరాన్నంటినా ఈశాన్యంలోను ముఖ్యంగా మణిపూర్‌లో అశాంతి తాండవిస్తూనే ఉంది. దాదాపు 20 నెలలుగా నిత్యం హింసాకాండతో రగిలిపోతున్నా 'చలించని' ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ సంవత్సరం ఆఖరిరోజున అంటే డిసెంబరు 31న మీడియా ముందు ప్రత్యక్షమై తానుఎంతో బాధపడుతున్నాననీ, క్షమించమని రాష్ట్రప్రజలను కోరుతున్నాననీ అటూ పశ్చాత్తాపం ప్రకటించారు. మెయితీ, కుకీ తెగల మధ్య ఎందుకు చిచ్చు రాజుకున్నదో, దానికి పరిష్కారమేమిటోఆయనకు తెలియనిదికాదు. అయినా ఆ విషయమేదీ ఆయన మీడియా సమావేశంలో ప్రస్తావించనే లేదు. కొత్త సంవత్సరంలో శాంతిని కోరుకుంటున్నాననీ, ఘర్షణపడుతున్న వర్గాలు శాంతియుతంగా వ్యవహరించాలనీ, హింసామార్గం విడనాడాలనీ హితబోధ చేశారుగాని రాష్ట్ర ముఖ్యమంత్రిగా, అన్నివర్గాల ప్రజలకు బాధ్యత వహించవలసిన నాయకునిగా అసలు సమస్యకు తాను ఎటువంటి పరిష్కారం చూపదలచుకొన్నారో చెప్పనేలేదు. ఆయన పశ్చాత్తాపాన్ని అందరు సమర్థించవలసిందే. కానీ అది నిజంగా పశ్చాత్తాపమా? లేక సరికొత్త వ్యూహమా? అనే సందేహం కూడా వ్యక్తమవుతోంది. మెయితీలకు అనుకూలుడైన నేతగా ఆయనకు ఇప్పటికే పేరు ఉంది. మణిపూర్‌లో రెండు డజన్లపైగా తెగలు ఉన్నా ప్రధానమైన మెయితీ, కుకీలమధ్య ఆధిపత్య పోరాటం నడుస్తోంది. 2023 మే నెల 3వ తేదీన రెండుతెగల మధ్య విభేదాలు భగ్గుమన్నప్పుడే వాటికి తగిన పరిష్కారాన్ని బీరేన్ సింగ్ ఆలోచించి ఉంటే సమస్య ఇంత జటిలమై ఉండేది కాదు. దానిని రెండు తెగల వివాదంగా పరిగణించకుండా, కుకీలతో భద్రతా దళాల ఘర్షణగా అభివర్ణించడంతో తొలుత అందరూ నిజమేననుకొని సైనికులపైపే వేలెత్తిచూపడం ఆరంభించారు. అయితే బీరేన్ సింగ్ మెయితీ అనుకూల ప్రకటనలు తరచుగా చేయడంతో ఆయన మనసులోని అభిప్రాయం బయటపడింది. రక్షణ దళాల చీఫ్ అయిన అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలన్నీ కొట్టివేయడమేగాక అది రాష్ట్రంలోని శాంతిభద్రతల సమస్యేగాని సరిహద్దు సమస్య కాదని తేల్చిచెప్పడంతో ముఖ్యమంత్రి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించారో ప్రజలకు అర్థమైంది. అప్పటి నుంచి విపక్షాలు ఆయన రాజీనామా చేయాలనే డిమాండ్ చేస్తున్నాయి. కానీ రాష్ట్రంలో ఎంతవ్యతిరేకత కనిపించినా తొణకని బెణకని బీరేన్‌సింగ్ సంవత్సరాంతం రోజున మీడియా ముందు ఎంతో బాధపడుతున్నట్లు కనిపించడంతో అది కొంగ జపంలా ఉన్నదనే విమర్శలు వినిపించాయి.



ఎన్.బీరేన్ సింగ్

యేడాదిన్నరలో 260 మందిపైగా బలైపోవడమే గాక కొన్ని వేలమంది నిరాశ్రయులయ్యారు కూడా. దాదాపు 60వేల మంది ఇంకా రక్షణ శిబిరాల్లోనే మగ్గుతున్నారు. గృహదహనాలు, లూటీలకు లెక్కేలేదు. పోలీసు స్టేషన్లు, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై కూడా దాడులు నిర్నిరోధంగా సాగిపోతూనే ఉన్నాయి. వాటిని మత ఘర్షణలుగా చిత్రించే ప్రయత్నం కూడాజరిగింది. కానీ తెగల మధ్య ఘర్షణే అని తేలిన తర్వాత ముఖ్యమంత్రి సహా చాలామంది నేతలు నిశ్శబ్దంగా ఉండిపోయారు. గతవారంలో కేంద్ర హోం శాఖ విడుదలచేసిన నివేదికను జాగ్రత్తగా పరిశీలిస్తే మొత్తం ఈశాన్యప్రాంతంలో జరిగిన హింసలో 77శాతం ఒక్క మణిపూర్‌లోనే జరిగినట్లు స్పష్టమవుతుంది. అంతకుముందు సంవత్సరం కంటె రాష్ట్రంలో హింస 2024లో అనేక రెట్లు పెరిగింది. ఈశాన్య ప్రాంతంలో 243 హింసాత్మక ఘటనలు జరుగగా, వాటిలో 187 మణిపూర్‌లోనే జరిగినట్లు కూడా నివేదిక ద్వారా తెలుస్తోంది. తిరుగుబాటు అణచివేత కార్యక్రమాల్లో 33మందిని హతమార్చామనీ, 184మందిని అరెస్టు చేశామనీ, 50 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామనీ, కేంద్ర హోంశాఖ ఆ నివేదికలో వివరించింది. ఇవన్నీ చూస్తుంటే మణిపూర్‌లో పరిస్థితి ఎంత అల్లకల్లోలంగా ఉన్నదో అర్థమవుతుంది.కొన్నికొన్ని తెగలకు కేంద్రంలోని కొందరు నాయకుల మద్దతు లభిస్తున్నందువల్లనే ఈశాన్యంలో దాదాపు ప్రతిరాష్ట్రం అశాంతిలో కూరుకుపోయిందనే విషయం కూడా స్పష్టమవుతుంది. అటువంటప్పుడు ముఖ్యమంత్రి కేవలం పశ్చాత్తాపం ప్రకటించడంగాక గత యేడాదిగా తాను ఏంచేశారో, ఇకముందు ఏం చేయదలచుకున్నారో చెప్పిఉంటే దానిలో కొంత నిజాయితీ కనిపించి ఉండేది.కానీ క్షమించమని మాత్రమే ప్రజలనుకోరడంవల్ల ప్రయోజనం ఏముంది? భవిష్యత్తులో హింస ఇంకెంత పెరిగినా భరించాలని చెప్పడమే దాని అంతరార్థంగా కనిపిస్తుంది. మెయితీతెగను కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మణిపూర్ హైకోర్టు ఇచ్చిన తీర్పు యేడాదిన్నరగా పెరిగిన అశాంతికి మూలకారణంగా చెబుతారు. ఆ తీర్పును వ్యతిరేకిస్తూ 2023 మే 3న కుకీ తెగకు చెందిన విద్యార్థులు జరిపిన ర్యాలీపై మెయితీ తెగవారు దాడులు జరపడంతో మొదలైనహింసాకాండ తర్వాత ఇంత తీవ్రరూపం దాల్చి కంటిమీద కునుకురాని పరిస్థితిని సృష్టించింది. ఆధునికకాలంలో మహిళలను నడిరోడ్డుపై సజీవదహనం చేసినఘటనలకు మణిపూర్‌నే ఉదాహరణగా చెప్పుకోవాలి.అంతటి అశాంతి అలుముకొనిఉంది. దానిని తొలగించగల ప్రణాళికను ముఖ్యమంత్రి చెప్పాలి. పశ్చాత్తాపం కాదు, కొత్త సంవత్సరంలో ఒక్క కాల్పుల ఘటనగాని, ఒక్క హత్యగాని జరగకుండా చర్యలు తీసుకొంటామని ముఖ్యమంత్రి హామీఇవ్వగలరా? క్షమాపణలు చెప్పడం కంటె ఆ హామీ ఇచ్చి ఉంటే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగి ఉండేది. కేంద్రమైనా ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలి. కొన్ని సమస్యలు బలగాల వల్ల పరిష్కారం కావు. బుద్ధికుశలత ఉండాలి. సందర్భోచిత న్యాయమార్గం కనుగొనాలి. బీరేన్ ఇకనైనా ఆదారిలో కదలడం అవసరం. లేకుంటే మళ్లీ వచ్చే డిసెంబర్ నాటికి మరింత ఘాటైన పరిస్థితిని చవిచూడవలసి వస్తుంది. ●


---

అమెరికా

# శిక్షలకు అతీతుడా!

**గన్ని మోహన్**

అమెరికాకు 47వ అధ్యక్షుడుగా శ్వేత సౌధంలోనికి ప్రవేశించనున్న డొనాల్డ్ ట్రంప్‌కు ఆది నుంచి కూడా సవాళ్లు ఎదురవుతూనే ఉన్నాయి. మొండిగా, ధైర్యంగా ముందుకు పోతూ రికార్డులు సాధించిన ట్రంప్ ఇప్పుడు మరో రికార్డు కూడా సాధించారు. శిక్ష ఖరారయి, జైలు శిక్షను అనుభవించనవసరంలేని మొట్టమొదటి అధ్యక్షుడుగా ఆయన శ్వేతసౌధంలోకి వస్తున్నారు. ఏమిటీ వింత కథా కమామీషు అంటే అందరికి విచిత్రంగానే ఉంది. హష్‌మనీ కేసు విచారణ ఎదుర్కొంటున్న ట్రంప్‌కు ఈ శిక్ష ఖరారు చేసారు. అయితే ఏ శిక్ష విధిస్తామన్నది ఈనెల 10వ తేదీ ప్రకటిస్తామని న్యూయార్క్ కోర్టు న్యాయమూర్తి హవాన్ మర్చన్ పేర్కొన్నారు. ఈ కేసులో ట్రంప్ శిక్షను అనుభవించాల్సిన అవసరం లేదని, జరిమానా కూడా విధిస్తామని, అయినా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేయడం అమెరికా న్యాయవ్యవస్థలోనే అత్యంత అరుదయిన, విచిత్రమైన కేసుగా ట్రంప్ కేసు నిలుస్తోంది. ఎలాంటి శిక్షను అనుభవించాల్సిన అవసరం లేకుండా తనకున్న విచక్షణాధికారాలు ఉపయోగించి బేషరతు డిశ్చార్జి ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. అలాగే సహజంగా తీర్పు చెప్పేరోజు కేసులో నిందితులు విధిగా హాజరు కావాలి. అయితే ట్రంప్‌కు మరో వెసులుబాటును కూడా న్యాయమూర్తి కల్పించారు. ఆయన వర్చువల్‌గా కూడా హాజరు కావచ్చని తెలిపారు. అసలు ఏమిటీ హష్‌మనీ కేసు అంటే 2016 నాటి సంఘటన అని చెప్పాలి. శృంగార తార స్టార్మీ డేనియల్‌తో ట్రంప్ ఏకాంతంగా గడిపారన్న ఆరోపణలు వచ్చాయి. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో ఆమె ఈ సంఘటనపై నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ తన న్యాయవాది ద్వారా ఆమెకు 1.30 లక్షల డాలర్లు ముట్టచెప్పారని ప్రధాన అభియోగం. ప్రచార కార్యక్రమాల కోసం అందిన విరాళాల నుంచి ఈ మొత్తాన్ని ఖర్చు చేసారని, అందుకోసం రికార్డులన్నింటినీ తారుమారు చేసారన్నది ట్రంప్ ఎదుర్కొంటున్న ప్రధాన అ భియోగం. ఈ కేసులో స్టార్మీడేనియల్‌తోపాటు మొత్తం 22 మంది సాక్షులను విచారించిన 12 మంది న్యాయమూర్తుల ధర్మాసనం ట్రంప్‌పై నమోదయిన అభియోగాలన్నీ వాస్తవమేనని నిర్ధారించింది. ట్రంప్ తనతో ఏకాంతంగా గడిపారని శృంగార తార కూడా వాంగ్మూలం ఇచ్చింది. మొత్తం 34 అంశాలపై వచ్చిన నేరారోపణలను విచారించిన న్యాయస్థానం తీర్పును మాత్రం వెలువరించలేదు. శిక్ష ఖరారవుతున్న తరుణంలో అమెరికా కొత్త అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నికయ్యారు. క్రిమినల్ విచారణ ఎదుర్కొనకుండా రక్షణ ఉంటుందని అమెరికా సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఆయన అప్పీలుచేసి రక్షణ పొందారు. విచారణ జరిపిన న్యాయస్థానం కేసుకు సంబంధించిన శిక్షను నిరవధికంగా వాయిదా వేసింది.అయితే ట్రంప్‌నకు ఈకేసు నుంచి రక్షణ పొందే అవకాశాలు మాత్రం లేవని వెల్లడించింది.



డొనాల్డ్‌ట్రంప్

20వ తేదీ శ్వేతసౌధంలోనికి ట్రంప్ ప్రవేశిస్తుండగా పదిరోజులకు ముందు అంటే ఈనెల 10వ తేదీ ఈకేసు తీర్పుచెపుతానని జడ్జి జస్టిస్ హవాన్ మర్చన్ చెప్పడం గమనార్హం. ఆధారాలన్నీ రుజువయిన తర్వాత శిక్షను వేయ కపోతే న్యాయవ్యవస్థను కించపరిచినట్లవుతుంది. శిక్ష విధిస్తూ తీర్పు చెపుతామని ధర్మాసనం చీఫ్‌కు ఉన్న విచక్షణతో అన్‌కండిషనల్ డిశ్చార్జి అమలు చేస్తానని న్యాయమూర్తి వ్యాఖ్యలు చేసారు. రిపబ్లికన్ నేత కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు ఇలాంటి లైంగిక వేధింపుల కేసులు కొత్తేమీకాదు. ఇప్పటికే డజనుకుపైగా ఈతరహా కేసులు ఆయనపై నమోదయ్యాయి. కొన్ని జరిమానాలు,మరికొన్ని తీర్పు వెలువడని కేసులుగా ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రముఖ రచయిత్రి జీన్ కారోల్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు అభియోగాలు రుజువుకావడంతో ఐదు మిలియన్ డాలర్లు జరిమానా విధించారు. దీనిపై అప్పీలు చేసుకున్నా ఫెడరల్ అప్పీలు కోర్టు దిగువకోర్టు తీర్పును సమర్థించింది. తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన న్యూయార్క్ జ్యూరీ గత ఏడాది మే నెలలోనే ట్రంప్‌ను దోషిగా నిర్ధారించింది.ఫలితంగా భారత కరెన్సీప్రకారం 42కోట్లు జరిమానా చెల్లించాలని ఆదేశించింది. రచయిత్రి చేసిన అత్యాచారం ఆరోపణలుమాత్రం తోసిపుచ్చిన న్యాయస్థానం ఆమె పరువుకుభంగం కలిగినందున పరిహారం చెల్లించాలని స్పష్టం చేసింది. మన్‌హట్టన్‌లోని లగ్జరీ డిపార్టుమెంటల్ స్టోర్‌లో దుస్తులు మార్చుకునే గదిలో తానుండగాలోపలికి దూరి అత్యాచారం చేసినట్లు ఆమెఆరోపించింది. ట్రంప్‌ను దోషిగా నిర్ధారించి జీన్ కారోల్‌కురెండు మిలియన్ డాలర్లు పరువునష్టం కింద మూడు మిలియన్‌డాలర్లు మొత్తం ఐదుమిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. ట్రంప్ అప్పీలుకు వెళ్లడంతో ఫెడరల్‌కోర్టు తన తుదితీర్పు వెలువరించింది. వాస్తవానికి కరోల్‌కు 83 మిలియన్ డాలర్లు చెల్లించాలని గతంలోఒక జ్యూరీట్రంప్‌ను ఆదేశించింది. దీనిపైనా అప్పీలుకు వెళ్లడంతో ఇప్పుడు ఐదుమిలియన్ డాలర్లకు తగ్గింది.అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఎన్నిక కావ డంతో ఆయనపై ఉన్న రెండు ఫెడరల్‌కేసులను ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ఇవి రాజకీయ కోణంలో నమోదైన కేసులయితే ఇప్పుడున్న కేసులు లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులు కావడంతో ట్రంప్ శిక్షలు ఎదుర్కొనే పరిస్థితివచ్చింది. కేవలం ఇవే కాకుండా అమెరికా పార్లమెంటు భవనంక్యాపిటల్ హిల్స్‌పై దాడికేసు ట్రంప్‌నుఎక్కువగా చిక్కుల్లోకి నెట్టింది. కేసుల సంగతి పక్కనపెడితే ఎన్నికయ్యాక ట్రంప్ చేస్తున్న ప్రకటనలు కూడా ప్రజలను గందరగోళంలోకి నెట్టివేస్తున్నాయి.ఉక్రెయిన్ యుద్ధం, హెచ్‌వన్‌బి వీసాలు, యూరోప్‌పై ఆంక్షలువంటివి ట్రంప్‌చేసిన హెచ్చరికల్లో మచ్చుకు కొన్నిమాత్రమే.శిక్షలు జరిమానాల సంగతి పక్కన పెడితేశిక్షపడిన అమెరికా తొలిఅధ్యక్షుడుగాట్రంప్ ఇప్పుడు శ్వేతసౌధంలోకిప్రవే శిస్తున్న మొట్టమొదటి అధ్యక్షుడుగా రికార్డు సాధించడం అమెరికా చరిత్రలోనే ప్రత్యేక ఘట్టం అనిచెప్పాల్సిందే. ●

---

# ఇ-కామర్స్ హుషారు.. చిల్లర వర్తకులు బేజారు



**యేచన్ చంద్రశేఖర్**

కిరాణా దుకాణాలు ఇంకా మనుగడలోకి రాక పూర్వం క్రయవిక్రయాలన్నీ కూడా వస్తుమార్పిడి విధానంలోనే (బార్టర్ సిస్టం) జరిగేవి. ఈ విధానంలో లావాదేవీలు సాధారణంగా ఉత్పత్తిదారుడు, వినియోగదారుని మధ్య నేరుగా జరిగేవి. తదనంతరం మానవ జీవన విధానంలో సంభవించిన మార్పులు, కరెన్సీ లేదా డబ్బు చెలామణిలోకి వచ్చిన నేపథ్యంలో వాణిజ్య, వర్తక,వ్యాపార కార్యకలాపాలు క్రమంగా ఊపందుకున్నాయి. ఈ పరిణామ క్రమంలోనే స్థానికులకు వారి దైనందిన జీవితంలో అవసరమయ్యే నిత్యావసర సరుకులను విక్రయించేందుకు కిరాణా దుకాణాలు మనుగడలోకి వచ్చాయి. నాటినుండి ఇవి తరతరాలుగా భారతీయ సమాజంలో అంతర్భాగంగా కొనసాగుతున్నాయన్న విషయం మనందరికీ తెలుసు. కిరాణా దుకాణాలు నిర్వహించే చిరువ్యాపారులు సాధారణంగా నిత్యావసరుకులను విక్రయిస్తూ స్థానికులతో వ్యక్తిగత సంబంధాలు నెరుపుతూ తమదైన శైలిలో సేవలు అందిస్తున్నారు. వంశపారంపర్యంగా వ్యాపారం నిర్వహించే వీరు అవసరమైతే స్థానికులకు అరువుపై సరుకులు ఇవ్వడం, కొనుగోలుదారుల ఇళ్లకు సరుకులు చేరవేయడం లాంటి వ్యక్తిగతీకరించిన సేవలు అందించి వారి మెప్పు పొందుతున్నారు.మార్చి 2023 నాటికి, భారతదేశంలో దాదాపు 13 మిలియన్ల (ఒక కోటి ముప్పై లక్షలు) కిరాణా దుకాణాలు ఉండగా వాటిలో దాదాపు ఒక కోటి కిరాణా దుకాణాలు ద్వితీయ శ్రేణి, చిన్న నగరాలు లేదా పట్టణాలలో ఉన్నట్లు అంచనా. భారతీయ రిటైల్ రంగం మొత్తంలో దాదాపు 90 శాతం వాటా కుటుంబ యాజమాన్యంలో నిర్వహించబడే ఈ చిరువ్యాపారుల ద్వారానే జరుగుతున్నదంటే ఆశ్చర్యం కలుగక మానదు. కాగా ఇటీవలి కాలంలో వేగంగా విస్తరిస్తున్న ఈకామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ పోటీ కారణంగా కిరాణా దుకాణాల సంఖ్య తగ్గడంతో పాటు చిల్లర వర్తకులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ సౌకర్యం మెట్రో, ద్వితీయ,తృతీయ శ్రేణినగరాలతో పాటు పల్లెటూర్లకు సైతం విస్తరిస్తుండడంతో కేవలం ఒక్క సంవత్సరంలోనే దాదాపు రెండులక్షల కిరాణా దుకాణాలు మూతబడ్డాయని ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఫెడరేషన్ (ఏఐసిపిడిఎఫ్) ఇటీవల ప్రకటించింది. కొన్ని ప్రముఖ విదేశీ ఇకామర్స్ సంస్థలు ఏకచ్ఛత్రాధిపత్యం కొనసాగిస్తుండగా, ఇటీవల జోమాటో, బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ జెప్టో లాంటి సంస్థలు భారతదేశంలోని కిరాణా దుకాణాల మనుగడను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. సరసమైన ధరలు త్వరితగతంగా సరుకుల అందచేత కారణంగా ముఖ్యంగా మెట్రో నగరాలలో ఇవి పెద్ద ముప్పుగా పరిణమిస్తూ అత్యధిక ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రధానంగా ఇవి మెట్రో నగరాల్లో కేంద్రీకృతమై ఉండడంతో ఈ ప్రాంతాల్లోనే 90,000 కిరాణా దుకాణాలు మూతబడ్డాయి. అంతేకాకుండా ప్రథమ శ్రేణినగరాల్లో 60,000 ద్వితీయ,తృతీయ శ్రేణినగరాల్లో 50,000 దుకాణాలు మూతబడ్డాయి. ఈకామర్స్ సంస్థలు ఆకర్షణీయమైన డిస్కౌంట్స్‌తో వినియోగదారులను ఆకర్షిస్తూ తక్కువ ధరలకు వస్తువులను విక్రయిస్తుండడంతో తరతరాలుగా భారతదేశ రిటైల్ రంగానికి కేంద్రంగా ఉన్న ఈసాంప్రదాయ కిరాణా దుకాణాల వినియోగదారుల సంఖ్యతోపాటు లాభదాయకత కూడా క్షీణిస్తున్నదని సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ధైర్యశీల్ పాటిల్ పేర్కొన్నారు. దీనికితోడు ఆర్థిక మాంద్యం కూడా సాంప్రదాయ చిల్లర వ్యాపారులు తమ కార్యకలాపాలను బలవంతంగా మూసివేసేలా ప్రేరేపిస్తున్నాయని ఆయన వాపోయారు. వినియోగదారుల ప్రాధాన్యతల మార్పు కారణంగా తమ ఉత్పత్తులకు ఈకామర్స్ మాధ్యమం ద్వారా డిమాండ్ పెరగడాన్ని ఇటీవలి కాలంలో అనేక కంపెనీలు గుర్తించాయి. ప్రత్యేకించి పండుగ సమయాలలో, డీలర్లు లేదా డిస్ట్రిబ్యూటర్లు లేకుండా నేరుగా వినియోగదారునికి అందచేసే డైరెక్టు టు కస్టమర్ బ్రాండ్‌లకు ఈకామర్స్ మాధ్యమం ద్వారా గతేడాదితో పోలిస్తే 250శాతం వరకు అధిక విక్రయాలు జరిగినట్లు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ వెల్లడించింది.ఈకామర్స్



ఆన్‌లైన్ షాపింగ్‌తో పాటు సూపర్ మార్కెట్లు, మోడ్రన్ స్టోర్‌ల పోటీ కారణంగా కిరాణా దుకాణాల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఒక పక్క ఈ సవాళ్లను ఎదుర్కొంటూనే కిరాణా దుకాణాదారులు మారుతున్న వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా క్రెడిట్, డెబిట్ కార్డులు,డిజిటల్ చెల్లింపుల సౌలభ్యం కల్పిస్తూ పలురకాల సేవలను అందిస్తున్నాయి. గత రెండు మూడు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం కిరాణా దుకాణాలకు కొనుగోలుదారుల తాకిడి దాదాపు సగానికి తగ్గిందని పరిశ్రమ సంఘం తెలిపింది. త్వరిత వాణిజ్యం (క్విక్ కామర్స్)లాంటి ఆన్‌లైన్ సంస్థలు అందించే డిస్కౌంట్‌లతో తమ ధరలను సరిపోల్చడానికి కిరాణా దుకాణాదారులపై ఒత్తిడి తీవ్రమవడంతో పాటు వారి లాభాలు పూర్తిగా కుంచించుకుపోతున్నాయి. స్థిరమైన ప్రామాణిక పద్ధతులకు బదులు వినియోగదారులను స్వల్పకాలిక లాభాలతో ప్రలోభ పెట్టే వ్యూహాలకు ఈ సంస్థలు ప్రాధాన్యత ఇవ్వడంతో, దేశవ్యాప్తంగా దాదాపు 200,000 కిరాణా దుకాణాలు మూతబడ్డాయి. చిల్లర వ్యాపారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు దేశంలో త్వరిత వాణిజ్యంపై నిబంధనలు విధించాలని ఏఐసిపిడిఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అనైతిక మార్కెటింగ్ విధానాలు నిర్హేతుకమైన అమ్మకపు ధరల కారణంగా సంప్రదాయ చిల్లర వ్యాపారులు వారితో పోటీ పడటం లేదా వ్యాపారంలో కొనసాగడంపెను సవాలుగా మారుతోందని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఇటీవల కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కి రాసిన లేఖలో పేర్కొంది. ఈ సంవత్సరం అక్టోబర్ 31న దీపావళి పండుగ ఉన్నప్పటికీ నగరాలు పట్టణాలలోని కిరాణా దుకాణాలలో అమ్మకాలు భారీగా క్షీణించాయి. భారతదేశంలో త్వరగా అమ్ముడుపోయే నిత్యావసర వస్తువులను (ఫాస్ట్‌మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ ఎఫ్ఎంసిజి) ఉత్పత్తి చేసే కంపెనీలు త్వరిత వాణిజ్య విక్రయాలలో తాము గణనీయమైన వృద్ధి సాధించినట్లు నివేదించినప్పటికీ, సాధారణ వాణిజ్య పంపిణీదారుల నెలవారీ అమ్మకాలు మాత్రం ఈ ఏడాది జూలై నుండి అక్టోబర్ నెలాఖరు వరకు 25 నుండి 30 శాతం క్షీణించాయని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది. క్విక్ కామర్స్ లేదా త్వరిత వాణిజ్యం కార్యకలాపాలు దేశంలోని ప్రధాన నగరాల్లో వేగంగా విస్తరిస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లోని వినియోగదారుల మారుతున్న షాపింగ్ అలవాట్లను నిశితంగా అధ్యయనం చేస్తూ అందుకు అనుగుణంగా డాబర్ నెస్లే లాంటి కొన్ని ఎఫ్ఎంసిజి దిగ్గజాలు, సాధారణ వాణిజ్యంలో తమ వ్యూహాలు ప్రణాళికలను ఎప్పటికప్పుడు మార్చుకుంటున్నప్పటికీ, ఎఫ్ఎంసిజి ఉత్పత్తులకు ఇప్పటికీ కిరాణా దుకాణాలు ప్రధాన అమ్మకపు వనరులుగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది జూలైసెప్టెంబర్ కాలంలో నెస్లే కంపెనీ ఈకామర్స్ విక్రయాలు ఏడేళ్ల గరిష్ట స్థాయికి చేరుకున్నాయని, ఇప్పుడు ఆన్‌లైన్ విక్రయాలు మొత్తం దేశీయ విక్రయాల్లో 8.3శాతం కాగా శీఘ్ర వాణిజ్యంవాటా అందులో సగానికిపైగా ఉందని సంస్థ చైర్మన్ పేర్కొన్నట్లు నివేదిక వెల్లడించింది. డాటమ్ నివేదిక ప్రకారం,భారతదేశంలో సాంప్రదాయ కిరాణాస్టోర్‌ల మార్కెట్‌వాటా 2018లో 95శాతం నుండి 2023లో 92.6 శాతానికి పడిపోయిందని 2028నాటికి ఇది 88.9 శాతానికి పడిపోతుందని అంచనా. 82 శాతం మంది క్విక్ కామర్స్ వినియోగదారులు తమ కొనుగోళ్లలో కనీసం 25 శాతాన్ని కిరాణా దుకాణాల నుండి తగ్గించినట్లు, 5 శాతం మంది కిరాణా దుకాణాల నుండి కొనుగోళ్లు పూర్తిగా నిలిపివేసినట్లు సర్వేలో వెల్లడైందని ఈ నివేదిక తెలిపింది.మధ్యవర్తుల తొలగింపు ద్వారా ఉత్పత్తులు సరసమైన ధరలకు ఈకామర్స్ ద్వారా లభించడంతో పాటు వారి క్రమబద్ధమైన డెలివరీ విధానాలు వినియోగదారుల మన్ననలు చూరగొంటున్నాయి. ఈ సంస్థల ఆకర్షణీయమైన ప్రకటనలకు ప్రభావితమై వినియోగదారులు అవసరం ఉన్నా లేకపోయినా తమ బడ్జెట్‌కు మించి కొనుగోలు చేస్తున్నారు. మారుతున్న వినియోగదారుల ప్రవర్తన నేపథ్యంలో చాలా కుటుంబాలు సకుటుంబంగా షాపింగ్‌కు వెళ్తున్నారు.వాటితో పోటీపడలేక సాంప్రదాయ చిరు వ్యాపారుల అమ్మకాలు నేలచూపులు చూస్తున్నాయన్న మాట వాస్తవం.ఈనేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉభయవర్గాల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా సముచితమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడం సర్వత్రా వాంఛనీయం. ●

# తెలుగులో ఉత్తర్వుల నిర్ణయానికి ప్రపంచ తెలుగు రచయితల సంఘం హర్షం

**విజయవాడ జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్ని ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు, ఉత్తర్వులూ ఇకనుండీ తెలుగులో ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయిస్తూ ఆదేశాలివ్వటం పట్ల ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు డాక్టర్ జి.వి పూర్ణచందు హర్షం ప్రకటిం చారు. ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభల చేసిన విజ్ఞాపనను మన్నిస్తూ మహాసభలు జరిగిన మూడు రోజులకే ప్రభుత్వం సానుకూలంగా స్పందించటం గర్వకారణంగా ఉందన్నారు. నిన్నటి మహాసభలు మొత్తం 18 తీర్మానాలు చేసింది. వాటిలో పాలనాపరంగా చేపట్టవలసిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు సహకరిస్తామని రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్ సత్యప్రకాశ్ యాదవ్ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యోగుల మంచి కాంక్షించే ప్రభుత్వం మాది: మంత్రి సవిత

**విజయవాడ, జనవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సంక్షేమంతో పాటు వాళ్ల మంచి కోరుకునే ప్రభుత్వం తమదని రాష్ట్ర బీసీ, ఈ డబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తుంటారన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చారన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఉద్యోగులకు షెల్టర్ వంటి సౌకర్యాలు కల్పించారన్నారు. తరువాతవచ్చిన జగన్ ఉద్యోగులకు అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవితను ఏపీ బీసీ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీఆర్ విఠల్, ఆ సంఘ ప్రతినిధులు పామర్తి ఏసురాజు ప్రసాద్ శ్రీని వాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సవితను సత్కరిస్తున్న బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

# 'నవమల్లెతీగ' ఆవిష్కరణ

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నవ మల్లెతీగ సాహిత్య మాసపత్రిక తొలిసంచిక ఆవిష్కరణ విజయవాడ, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవం 125వ స్టాలులో జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, యేమినేని వెంకటరమణ, సుప్రసిద్ధకవి బంగార్రాజు కంఠ, 64 కళలు డాట్ కామ్ సంపాదకులు కళాసాగర్, చిత్రకారులు ఉప్పరాపల్లి వేణుగోపాల్, రచయిత డా వి.శ్యామ్, సంపాదకుడు కలిమిశ్రీ పాల్గొన్నారు. అలాగే సాహితీవేత్తల కోసం రైటర్స్ కార్నర్ పేరుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో సాహితీవేత్తల్లో ఉత్సాహం కనిపిస్తుంది.అయితే ఈసారి పుస్తక మహోత్సవం లో వస్త్రదుకాణాలు కూడా వుండటంతో పుస్తకప్రియులు కాస్త గుర్రుగానే ఉన్నారు.

# విశిష్ట వ్యక్తుల జాబితాలో అనిల్‌చంద్ర పునేఠా



**శ్రీకాకుళం, జనవరి 4 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పూర్వ కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసి విశిష్ట మైన సేవలందించిన అనిల్ చంద్ర పునేఠా ఉత్తరాఖండ్ రాష్ట్రం నుంచి ప్రచురితమైన ప్రఖ్యాత హిల్ మెయిల్ సంచిక ప్రచురించిన 50 మంది విశిష్ట వ్యక్తుల జాబితాలో 41వ వ్యక్తిగా స్థానం సంపాదించుకున్నారు. ఈ ఎంపిక చేసిన 50 మంది విశిష్ట వ్యక్తులు భారత దేశంలో వివిధ రంగాలకు చెందిన వివిధ ప్రాంతాల వారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంతో పాటు భారతదేశానికి వీరంతా ఎనలేని సేవలందించినట్లు సంచిక పేర్కొంది. ప్రచురించిన 50 మంది జాబితాలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ దాస్ ప్రథమస్థానంలో ఉండగా అనిల్ చంద్ర పునేఠా 41వ స్థానంలో వున్నారు. పునేఠా శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా దాదాపు మూడున్నరేళ్లపాటు విశేషమైన సేవలందించారు. మారుమూల ప్రాంతాల్లో కూడా పునేఠా పేరు తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వర్తించిన పునేఠా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, అనంతరం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సమాచార హక్కు చీఫ్ కమీషనర్‌గా గణనీయమైన సేవలందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పునేఠాను విజిలెన్స్ కమిషనర్‌గా ఎంపికయ్యారు. భవిష్యత్తులో పునేఠా మరిన్ని ఉన్నత స్థానాలు పొందగలరని డెప్యూటీ కలెక్టర్ బి.దయానిధి, విశ్రాంత జెసి పి.రజనీకాం తరావు, ఇంటాక్ ప్రతినిధి కె.విజి రాధా ప్రసాద్ తదితరులు ఆకాక్షించారు.

# కూటమి నేతలపై 420 కేసులు పెట్టాలి

## వైఎస్సార్సీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల



**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిన కూటమి నేతలపై 420 కేసులు పెట్టాలని వైయస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల డిమాండ్ చేశారు. హామీల అమలులో విఫలమైన చంద్రబాబు రాష్ట్రంలోని మహిళలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. తాడేపల్లి వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారం కోసం ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వ నయవంచనను భరించే స్థితిలో మహిళలు లేరని అన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల వాగ్దాన పత్రాన్ని ఆమె మీడియాకు ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో అధికారమే పరమావధిగా చంద్రబాబు అమలు చేయలేని హామీలతో ప్రజలను నమ్మించాడు. రాజకీయాలలో శుష్కవాగ్దానాలు చేయకూడదు అనే విషయాన్ని ఏనాడు చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో పెద్ద ఎత్తున బ్రాండింగ్ చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ తో సహా కూటమి నేతలు ఈ హామీలను ఒక పేపర్ లో రాసి, సంతకాలు చేసి మరీ ప్రజలకు వాగ్దానం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత వీటి ఊసే లేదు. ఆరోజు మీరు పెట్టిన సంతకాల విలువ ఇదేనా? అని ఆమె అన్నారు.

# 6న రాయగడ రైల్వే డివిజన్ ప్రారంభం

## డివిజనల్ కార్యాలయానికి ప్రధానిచే శంకుస్థాపన

**గుంతకల్లు రైల్వే,జనవరి 4,ప్రభాతవార్త:** దాదాపు 130సం॥ల వాల్తేరు డివిజన్ భవితవ్యం నేడు ప్రశ్నార్థకమైంది. వాల్తేరు(విశాఖ)రైల్వే డివిజన్‌ను కుదించి,తూర్పు తీర రైల్వేజోన్‌లో కొత్తగా రాయగడ రైల్వే డివిజన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 6న రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రైల్వే శాఖ రాయగడ రైల్వే స్టేడియంలో నిర్వహించేందుకు తూర్పుతీర రైల్వే అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రాయగడ డివిజన్ ఏర్పాటు వెనుక : ఆగ్నేయ రైల్వేజోన్‌లోని వాల్తేరు డివిజన్‌ను 2003ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చిన రైల్వే పునర్ వ్యవస్థీకరణలో భువనేశ్వర్ కేంద్రంగా ఏర్పడిన తూర్పుతీర రైల్వే జోన్‌లో 1106రూట్ కి.మీ గల విశాఖ డివిజన్‌ను విలీనం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం-2014,చాప్టర్-8,సెక్షన్ 13 మేరకు విశాఖపట్నం కేంద్రం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు 2019ఫిబ్రవరిలో నాటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ 2019ఫిబ్రవరి 27న ప్రకటన చేశారు. దురదృష్టం ఏమిటంటే భారతీయ రైల్వే చరిత్రలో ఎన్నడూ,ఎక్కడా లేని విధంగా ఒక డివిజన్(విశాఖ)ను రద్దు చేసి(రెండుగా విభజించి)ఒడిశా ప్రాంతంతో కొత్తగా రాయగడ డివిజన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాల సమాచారం. దీంతో తూర్పు తీర రైల్వే జోన్ పరిధిలో కొత్తగా ఏర్పడబోయే రాయగడ డివిజన్‌లో విశాఖ డివిజన్ పరిధిలోని 541కి.మీలు ఖుర్దారోడ్ డివిజన్‌కు చెందిన మరో 114రూట్ కి.మీలతో కలిపి రాయగడ డివిజన్ ఏర్పాటు కానుంది. విశాఖ డివిజన్‌లో ఇక మిగిలిన 450రూట్ కి.మీను దక్షిణ కోస్తా రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో విలీనం చేసి విశాఖ రైల్వే డివిజన్‌ను పూర్తిగా ఎత్తివేయాలని(రద్దు) చేయాలనేది రైల్వే పాలకుల నిర్ణయంగా తెలుస్తోంది. రాయగడ డివిజన్‌లో సాధారణ పరిపాలన విభాగంలో రెండు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ పోస్టులతో పాటు మరో 37అధికారుల పోస్టులు కొత్తగా అవసరం కానున్నాయి. సిబ్బందిని ఆప్షన్స్, బదిలీల రూపంలో సర్దుబాటు చేసుకోవచ్చు. మొత్తానికి డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లేని రైల్వే జోనల్ కేంద్రంగా విశాఖ రైల్వే చరిత్రలో ఎక్కనుంది.

# హంపి విజయం తెలుగుజాతికి గర్వకారణం

## శాప్ చైర్మన్ రవినాయుడు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ మహిళా చెస్ విజేత, తెలుగుతేజం కోనేరు హంపి కొలనుకొండలోని ఆమె నివాసంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ న్యూయార్క్‌లోని వాల్‌స్ట్రీట్‌లో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ ఉమెన్ చెస్ ఛాంపియన్‌షిప్2024లో కోనేరు హంపిప్రపంచ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ ఆమెను కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రపంచ మహిళా చెస్ విజేతగా నిలిచి తెలుగుజాతి కీర్తిప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి యువతకు స్ఫూర్తిని వ్వాలని కోరుతూ శాప్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాలసీలను శాప్ చైర్మన్ ఆమెకు వివరించారు. ఏపీ క్రీడాభివృద్ధికి మీ సూచనలు, సలహాలు అందజేయాలని ఆయన ఆకాంక్షించారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సీఎం చంద్రబాబు నాయుడుని కలుస్తానని, ఏపీ క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

# విద్యలో నం.1 నా ఆకాంక్ష

## స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, జనవరి 4, ప్రభాతవార్త:** ఎడ్యుకేషన్ లో ఆంధ్రా నెంబర్ వన్‌గా ఉండాలన్నది నా కోరిక అని రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నర్సీపట్నం యువకులుండాలి నర్సీపట్నం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించిన అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ సమక్షంలో ఈ పథకానికి రూపకల్పన చేసి విషయాన్ని గుర్తు చేశారు. ఈ పథకం పేరును ఆంధ్రా అన్నపూర్ణగా పేరు గాంచిన డొక్కా సీతమ్మ పేరు మీద పెట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 475 జూనియర్ కాలేజీలలో 1.48లక్షల మంది విద్యార్థులు ఈ పథకంతో లబ్దిపొందుతుండగా పథకం నిర్వహణకు యేడాదికి రూ.85 కోట్ల వ్యయమవుతుందని తెలిపారు. ప్రారంభ దశలో ఇబ్బందులు ఉండవచ్చని వాటిని పరిష్కరించేదుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ హయాంలో మంజూరు చేసిన ప్రాజెక్టులను గుర్తుచేసుకున్నారు. మహిళలకు ప్రత్యేకంగా భీమునిపట్నంలో ఏర్పాటు చేసిన పాడేరు పాలిటెక్నిక్ కళాశాల అంశాలను ప్రస్తావించారు. ఉగాది పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జరపాలని చంద్రబాబు కోరిన విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, ప్రిన్సిపాల్ పద్మావతి జనసేన నియోజకవర్గం ఇంచార్జి సూర్యచంద్ర 28వవార్డు కౌన్సిలర్ దబ్బీరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం నర్సీపట్నం కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నప్రారంభిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు


# బ్యాడ్మింటన్‌లో ఆంధ్రప్రదేశ్ ఆణిముత్యాలు

## జాతీయ టోర్నీలో రన్నర్స్‌గా కవలలు యజ్ఞశ్రీ, యజ్ఞదత్



తల్లిదండ్రులతో యజ్ఞ శ్రీ, యజ్ఞ దత్

**హిందూపురం, జనవరి 4 ప్రభాతవార్త:** పట్టుదల, కఠిన శిక్షణతో 13 ఏళ్ల బాల్య వయసులోనే నేషనల్ లెవెల్ బాడ్మింటన్ క్రీడలో సత్తా చాటి హిందూపురానికే కాకుండా యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారు కవలలైన యజ్ఞ శ్రీ, యజ్ఞదత్. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త డి.వి. రాందాస్, పద్మావతమ్మల ఏకైక కుమారుడు డి.ఆర్. వెంకటేష్, అశ్విని దంపతులకు కవల పిల్లలైన యజ్ఞ శ్రీ, యజ్ఞ దత్ స్థానిక లోటస్ విద్యా సంస్థలో 8 వ తరగతి చదువుతున్నారు. వెంకటేష్ బాడ్మింటన్ క్రీడాకారుడు కావడంతో తన పిల్లల్ని కూడా క్రీడల్లో ప్రోత్సహించేందుకు స్థానిక దండురోడ్డులో ఏకంగా ఒక ఇండోర్ స్టేడియంను నిర్మించారు. అంతేకాకుండా కదిరికి చెందిన రాజేష్ ఇక్కడే ఉంటూ నాలుగేళ్లుగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేస్తున్నారు ఈ చిన్నారులు. నాలుగేళ్లలో అనేక ఈవెంట్లలో పాల్గొని 100 కు పైగా కప్‌లను సాధించారంటే ఈ ఇద్దరు చిచ్చర పిడుగుల ఘనత ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లా లో బాలురు, బాలికల విభాగంలో, డబుల్స్ లో యజ్ఞశ్రీ, యజ్ఞదత్ లు ఐదు సార్లు విజేతలుగా నిలవడం విశేషం. శాప్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జోన్ పోటీల్లో కూడా వీరిద్దరే విజేతలుగా నిలిచారు. అదే జోరుతో 2023 సంవత్సరంలో బాల, బాలికల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో కూడా స్టేట్ చాంపియన్లుగా గెలుపొంది సంచలనం సృష్టించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల తండ్రి వెంకటేష్ మాట్లాడుతూ తను బాడ్మింటన్ రోజూ ఆడటం చూసిన తన పిల్లలు కూడా ఎంతో ఆసక్తి చూపారన్నారు. వారిద్దరిని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నానని చెప్పారు. యజ్ఞశ్రీ మాట్లాడుతూ భారతదేశ ప్రఖ్యాత క్రీడాకారిణి పి.వి. సింధు స్ఫూర్తితో ఒలంపిక్స్ కు ఆడాలన్నదే తన కల అని చెప్పారు. భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించాలన్నది తన గోల్ అని ఉద్వేగంగా పేర్కొంది. యజ్ఞ దత్ కూడా ఇదే ధీమాని వ్యక్తం చేయడం విశేషం. రానున్న రోజుల్లో చిన్నారుల కలలు సాకారం కావాలని హిందూపురం ప్రజలు, క్రీడాకారులు ఆకాంక్షిస్తున్నారు.



# ఆటోను ఢీకొన్న ఆర్టీసి బస్సు

## భార్య భర్తలు మృతి

**సంగం (నెల్లూరు), జనవరి 4, ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం వద్ద వేకోజామున ఆర్టీసి బస్సు ఆటోని ఢీకున్న సంఘటనలో భార్యభర్తలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

అనసూయనగర్‌కి చెందిన వెంకటశేషయ్య మృతి చెందాడు. భార్య వరలక్ష్మీ నెల్లూరులోకి చికిత్స పొందుతు మృతి చెందింది. అనసూయనగర్ నుండి సంగంకి ఆటోలో కూరగాయలు వేసుకొని వెళుతుండగా ఆత్మకూరు వైపు నుండి వస్తున్న ఆర్టీసు బస్సు పొగమంచులో కనబడక ఆటోను ఢీకొనడంతో వెంకట శేషయ్య అక్కడిక్కడే మృతి చెందాడు.

భార్య వరలక్ష్మీని నెల్లూరు వైద్యశాలకు తరలించగా ఆమె అక్కడ వైద్యం పొందుతు మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## 7న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం: విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 7వతేదీ మంగళవారం ఉదయం నిర్వహిస్తు న్నారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారంవరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. రేపు సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## పాదాలమండపం శ్రీవేంకటేశ్వరునికి వెండి ఆభరణాలు విరాళం

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శనివారంరోజు టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు తిరుపతి అలిపిరిలోని పాదాలమండపంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి వెండి ఆభరణాలు విరాళమిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేబుల్‌టివి ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా తయారుచేయించిన సుమారు 5లక్షలు రూపాయులు విలువైన వెండి పాదుకలు, వెండి కిరీటం, వరద హస్తం, కఠి హస్తం మరికొన్ని ఆభరణాలను ఛైర్మన్ నాయుడు చేతుల మీదుగా టిటిడి ఆలయానికి అందించారు.ఈ సందర్భంగా అలిపిరి పాదాలమండపంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## వైకుంఠ ద్వార దర్శనానికి విస్తృతంగా ఏర్పాట్లు

### భక్తులు టోకెన్లు అందుకోవాలి: టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 10వ తేదీ నుండి 19వరకు పదిరోజులు పాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. భక్తులు పదిరోజులు సంయమనంతో ,ప్రశాంతంగా మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వార దర్శనం చేసుకోవాలని కోరారు. తిరుమలలో ఆలయంతోబాటు మాఢ వీధుల్లో సకల సౌకర్యాలు కల్పించామని, భక్తులు చలికి,వానకు ఇబ్బంది లేకుండా జర్మన్‌షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించేందుకు తిరుపతిలోని 9చోట్ల 90 కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 9వతేదీ ఉదయం 5గంటలకు జారీచేస్తారన్నారు. ఈ టోకెన్లు కౌంటర్ల వద్ద భక్తులకు సౌకర్యాలు, ఏర్పాట్లపై శనివారం ఉదయం తిరుపతిలోని రామచంద్రపుష్కరిణి వద్ద ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులతో కలసి పరిశీలించారు. టోకెన్లు జారీచేసే అన్ని ప్రాంతాల్లో భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, క్యూలైన్ల నిర్వహణ వంటివి చేపట్టారన్నారు. భక్తులు కూడా ప్రశాంతంగా టోకెన్లు అందుకోవాలని, తోపులాట, రద్దీతో ఉన్నచోటునుండి ముందుకు కదలడం చేయొద్దన్నారు. ప్రవేశ,నిష్క్రమణ మార్గాలను ఆయన గమనించారు. అనంతరం కౌంటర్లు నిర్వహణ, క్యూలైన్ల నియంత్రణను ఆయన జెఇఒ గౌతమి నుండి అడిగి తెలుసుకున్నారు. ఛైర్మన్ నాయుడుతోబాటు టిటిడి జెఇఒ గౌతమి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్,శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, నగరపాలకసంస్థ కమిషనర్ మౌర్య,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, డిఎస్పీలు జొన్నలగడ్డ వెంకటనారాయణ, ప్రసాద్, రామకృష్ణ మాచారి, టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు

### శ్రీవారి నమూనా ఆలయంలో నిత్యకైంకర్యాలు: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరగనున్న మహాకుంభమేళలో భక్తుల రద్దీకి తగ్గట్లు తిరుమల తిరుపతి దేవస్థానం సమిష్టిగా ఏర్పాట్లు చేస్తు న్నట్లు టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళ జరిగేనన్నిరోజులు అక్కడ వేంకటేశ్వ రస్వామి నమూనా ఆలయాన్ని నిర్మిస్తున్నామని, తిరుమల తరహాలో అన్ని నిత్యకైంకర్యాలు, కల్యాణోత్సవాలు చేపడతారని వివరించారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్ప అలంకరణలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీచేసే రామచంద్ర పుష్కరిణి ప్రాంతాన్ని శనివారం ఉదయం టిటిడి జెఇఒ గౌతమి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్,నగరపాలకసంస్థ కమిషనర్ మౌర్య, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, డిఎస్పీలు జొన్నలగడ్డ వెంకటనారాయణ, ప్రసాద్, రామకృష్ణమా చారితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళ జరిగే అన్ని రోజులు ఉత్తరాది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా శ్రీవారి నమూనా ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఆలయంలో అన్ని రోజులు సేవాకార్యక్రమాలు జరుగుతాయన్నారు. మహాకుంభమేళను విజయవంతం చేయడంలో టిటిడి అధికారులు కూడా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తారన్నారు. ముఖ్యమైన ప్రధాన రోజుల్లో ఎస్వీబిసి ద్వారా ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. జనవరి 13నుండి ఫిబ్రవరి 26వరకు మహాకుంభమేళ ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు ఉంటాయన్నారు.

## సంప్రదాయదుస్తుల్లో శ్రీవారిసేవలో జాన్వీకపూర్

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అచ్చతెలుగు ఆడపడచులా సాంప్రదాయదుస్తులు ధరించి తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆమె తన స్నేహితులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ధ్వజ స్తంభానికి మొక్కారు. అనంతరం ఆనంద నిలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

**ఋణగ్రహీత'ల చిరునామా: 1. శ్రీమతి అదారి వరలక్ష్మి,** భర్త : నాగులు, డి.నెం. 18-19-3/2, వైఎస్ఆర్ నగర్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా : శ్రీమతి అదారి వరలక్ష్మి,** భర్త : నాగులు, ఆర్.ఎస్.నెం. 115/3, ఎల్.పి. నెం.29/02, ప్లాట్ నెం.76, తంగెళ్ళమూడి పంచాయితీ & గ్రామం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా : శ్రీమతి అదారి వరలక్ష్మి,** భర్త : నాగులు, డి.నెం.4-59, రామాలయం దగ్గర, బి.డి. కాలనీ, తంగెళ్ళమూడి పంచాయితీ & గ్రామం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **2. శ్రీ అదారి నాగులు,** తండ్రి : అప్పల నాయుడు, డి.నెం.18-19-3/2, వైఎస్ఆర్ నగర్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా : శ్రీ అదారి నాగులు,** తండ్రి : అప్పల నాయుడు, ఆర్.ఎస్.నెం. 115/3, ఎల్.పి. నెం.29/02, ప్లాట్ నెం.76, తంగెళ్ళమూడి పంచాయితీ & గ్రామం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. **వేరొక చిరునామా : శ్రీ అదారి నాగులు,** తండ్రి : అప్పల నాయుడు,డి.నెం.4-59, రామాలయం దగ్గర, బి.డి. కాలనీ, తంగెళ్ళమూడి పంచాయితీ & గ్రామం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.05-05-2022న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.05-05-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.36,20,214/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఇరవై వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.06.05.2022** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.06.08.2022న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 12-08-2022న (సాక్షి: పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **హన్స్ ఇండియా: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.05-05-2022న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామం, ఆర్.ఎస్.నెం.115/3 లోని భూమి లే అవుట్ ప్లాన్ ద్వారా ఆమోదం పొందిన ఎల్.పి. నెం.29/2002 ప్రకారం ఇంటి ప్లాట్లుగా విభజించబడినది. దీనిలో

**ఐటమ్ నెం.1:** ప్లాట్ నెం.76 లోని 198.8 చ॥గ॥ల స్థల విస్తీర్ణం మొత్తంలో దక్షిణం వైపు 79.5 చ॥గ॥ల స్థలంలో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి రూఫ్డ్ క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన భవనం. **హద్దులు : తూర్పు** : దిగువ తెలిపిన 2వ ఐటమ్ దారి స్థలం - 27.1 అ॥లు, **దక్షిణం:** రోడ్డు - 26.0 అ॥లు, **పడమర** : ప్లాట్ నెం.75 లోని స్థలం - 28.2 అ॥లు, **ఉత్తరం** : అమ్మకందారుని మిగిలిన స్థలం - 26.0 అ॥లు.,

**ఐటమ్ నెం.2:** విస్తీర్ణం 24.0 చ॥గ॥ల దారి స్థలం. **హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం.77 లోని స్థలం - 27.1 అ॥లు, **దక్షిణం** : పంచాయితీ రోడ్డు - 8.0 అ॥లు, **పడమర** : అమ్మకందారుని మిగిలిన స్థలం - 27.1 అ॥లు, **ఉత్తరం** : పైన తెలిపిన ఐటమ్ నెం.1లోని స్థలం మరియు భవనం - 8.0 అ॥లు., **పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం 24.0 చ॥గ॥ల దారి స్థలం, దీనిలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు స్థలం విస్తీర్ణం 12.0 చ॥గ॥లు.,**

**1 & 2 ఐటమ్‌ల మొత్తం విస్తీర్ణం 91.5 చ॥గ॥ల స్థలం దీనిలో కొత్తగా నిర్మిస్తున్న ఆర్‌సిసి రూఫ్డ్ క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన భవనం అన్నీ ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్, అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. ఈ ఆస్తి ఏలూరు ఎస్ఆర్ఓ వద్ద తేది.04.09.2018న రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం.9521/2018 ప్రకారం ఆదారి వరలక్ష్మి, భర్త : నాగులు గారికి చెందినది.**

తేది: 01-01-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, జనవరి, 4 : ప్రభాతవార్త :**
ఏలూరు పడమరవీధి గంగానమ్మ మునిసిపల్ హై స్కూల్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు బోధిస్తున్న ప్రీ స్కూల్ ఆక్టివిటీస్ ను కలెక్టర్ పరిశీలించారు. పిల్లలతో ఇంగ్లీష్ లో పలు ప్రశ్నలు వేశారు. వాటికి ఆ చిన్న పిల్లలు చెప్పిన సమాధానాలకు కలెక్టర్ ముగ్దులయ్యారు. పిల్లలకు చక్కని శిక్షణ అందిస్తున్న అంగన్వాడీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు, పిల్లలకు ప్రీ ప్రైమరీ స్కూల్ ఆక్టివిటీస్ కూడా పూర్తిగా నేర్పాలన్నారు. పిల్లలకు ఆటలు, పాటలు, మాటలు, చిన్న చిన్న పదాలు నేర్పడంతోపాటు పిల్లల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు పెంపొందించే విధంగా వివిధ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. విద్య పట్ల పిల్లలకు చిన్నతనం నుండే ఆసక్తి కలిగే రీతిలో అంగన్వాడీ సిబ్బంది పనిచేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు తప్పనిసరిగా నిర్దేశించిన సమయాలను పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఐ సి డి ఎస్ పీడీ శారద, సిడిపిఓ ఏ.పద్మావతి, అంగన్వాడీ టీచర్ పద్మ, తహసీల్దార్ శేషగిరిరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఫోటో పదనిసలు





















ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నేడు సందడి చేశా యి. రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు కొలుసు పార్థసారథి జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు బ్రెయిలీ జయంతి ఉత్సవాలు కలబోసిన ఈ కార్యక్రమాల్లో అందరూ ఎంతో సందడిగా పాల్గొన్నారు. విద్యార్థులతో భోజనాలు ఆకట్టుకున్నాయి.
ప్రభాత వార్త బ్యూరో

# ఎస్సీ కుల గణన జాబితా ప్రకటన 17 కు పొడిగింపు :కలెక్టర్ నాగరాణి




**భీమవరం జనవరి 4 ప్రభాతవార్త :**
జిల్లాలో ఎస్సీ కుల గణనపై జాబితా ప్రకటనకు జనవరి 17 వరకు పొడిగించడం జరిగిందని, జనవరి 7 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని జరుగుతోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఎస్సి జనాభా, వారి వివరాలు.. పేరు, ఆధార్ నంబరు, పుట్టిన తేదీ, వయసు, ఉపకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం, ఇతర వివరాల పై సోషల్ ఆడిట్ నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటిలలోని గ్రామ, వార్డు సచివాలయములలో నోటీసు బోర్డు నందు షెడ్యూల్ కులాల వారి జాబితాను డిసెంబర్ 26వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి మార్పులు, చేర్పులకు అభ్యంతరాలను జనవరి 7 వరకు వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.
షెడ్యూల్ కులంకు సంబందించిన వారు వారి వివరాలను నచివాలయాలలో పబ్లిష్ చేయబడిన జాబితాను పరిశీలించుకోవాలని తెలిపారు. అర్జీలు ఆధారంగా ఆన్లైన్ చేయుట, మార్పులు, చేర్పులు వివరాలు వెరిఫికేషన్ చేయుటకు జనవరి 11, 2025 వరకు గడువుగా నిర్ణయించడం జరిగిందన్నారు. మార్పులు, చేర్పులు అనంతరం కులం వారిగా జాబితాలను గ్రామ వార్డు సచివాలయాల్లో జనవరి 17వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు.

# ఎమ్మెల్యే పితాని చేతుల మీదుగా ఎస్ టి యు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**పెనుమంట్ర, జనవరి-04, ప్రభాతవార్త:**
ఆచంట మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ కి ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, మండల విద్యాశాఖ అధికారి ఏ ఉషారాణి-01, పి రాజేంద్రప్రసాద్, ముఖ్య కూటమి సభ్యులు ఎస్ టి యు ఉపాధ్యాయ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం పితాని మాట్లాడుతూ ఎస్ టి యు క్యాలెండర్ పైన పురివిప్పిన అమరావతి స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్మించడానికి కృషి అనే టైటిల్ చాలా అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల ప్రెసిడెంట్ సుదర్శన రామకృష్ణ, సెక్రటరీ బండి ప్రసాద్, జిల్లా నాయకులు కేశిరాజు కృష్ణ, ముతాబత్తుల త్రిమూర్తులు, రమేష్, బొనం రవి బాబు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర డెవలప్మెంట్స్ యాదవ కార్పొరేషన్ అధ్యక్షులు మహేష్ ని కలిసిన..

## జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు.

**లింగపాలెం జనవరి 4 ప్రభాతవార్త :**
రాష్ట్ర డెవలప్మెంట్ యాదవ కార్పొరేషన్ అధ్యక్షులు నీ శనివారం కలిసిన ఏలూరు జిల్లా సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు ఏలూరు జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం సెక్రటరీ కొప్పాక వీర వెంకట సత్యనారాయణ దెందులూరు నియోజకవర్గం సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరావు కొండ చింతలపూడి నియోజకవర్గ లోకేష్ యువజన ఫౌండేషన్ సెక్రెటరీ చక్రపుమారేశ్వరరావు చింతలపూడి నియోజకవర్గ సాధికార కమిటీ సెక్రటరీ నరం సత్యనారాయణ మహేష్ యాదవ్ని కలవడం జరిగింది



# ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి -ప్రజా దర్బార్ కు విశేష స్పందన



**ఆగిరిపల్లి, జనవరి, 4 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అన్న వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లిలో శనివారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పొన్నం కళ్యాణమండపంలో ప్రజా దర్బారు నిర్వహించారు. దర్బారులో 223 అర్జీలు స్వీకరించారు.మండలంలో వివిధ గ్రామాల నుంచి ఆయా సమస్యలు పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, కూటమి ప్రభుత్వంలో వాటిని అధికమించి ప్రజలకు అవసరమైన సంక్షేమ ఫలాలతోపాటు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. త్వరలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలకు సంబందించిన విషయాలు అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే విడతలవారీగా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మంత్రి పార్థసారథికి అడుగడుగునా పూలవర్షంతో స్వాగతం పలికిన ప్రజలు. మరోసారి మానవత్వం చాటిని మంత్రి పార్థసారథి.. వృద్ధులకు అవ్వకు తాతకు పెద్దలకు చిన్నలకు ఎంతో ఓర్పుగా సమాధానం చెబుతూ అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన మంత్రి గ్రామం నుండి వచ్చిన ప్రతీ అర్జీని క్షున్నంగా పరిశీలించి తక్షణ పరిష్కరానికి అధికారులకు ఆదేశించిన మంత్రి సమస్యలు విన్నవించుకొన్న ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారు చెప్పే సమస్యలను సావధానంగా ఆలకించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది వృద్ధులు తాము పేదరికంలో ఉన్నానని, తనకు స్వంత ఇల్లు లేదని, తనకు ఇల్లు మంజూరు చేయాలనీ కోరగా, పరిశీలించి ఇంటి స్థలం మంజూరు చేయాలనీ రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో పేదలకు స్థలాలు మంజూరు చేశారని , వాటిల్లో కొంతమంది ఇళ్ళు నిర్మించుకున్నారని, కొంతమంది ఇల్లు ప్రారంభదశలో ఉండగా, గత ప్రభుత్వం ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని, ప్రారంభ దశలో ఇళ్ల ఉన్నవాటిని కూడా నిర్మాణ పనులు పూర్తి చేయనివ్వలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సమస్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉందని, తాను ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, సదరు బిల్లులు చెల్లింపులకు, ప్రారంభ దశలో ఉన్న ఇళ్లకు కొత్త ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో స్వంత ఇల్లు లేని పేదల వివరాలు తమకు సమర్పించాలన్నారు. 2025, మార్చి నెల తరవాత కేంద్ర ప్రభుత్వం పేదల ఇళ్ల యూనిట్ కాస్ట్ ను 4 లక్షల రూపాయలకు పెంచుతుందని, ఆ సమయంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. గ్రామంలోని మహిళలు, తాము ఎన్, ఆర్, జి, ఎస్, ఉపాధి హామీ పనులకు వెళ్తున్నామని వారానికి కనీసం కూలి రావడం లేదని అడగగా వెంటనే కూలి డబ్బులు రిలీజ్ చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి గత కొద్ది రోజులుగా కూలి డబ్బులు చెల్లించలేదని మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్, ఎ, పి, ఓ, లను పూర్తి వివరాలు క్షున్నంగా పరిశీలించి కూలీలకు తక్షణమే డబ్బులు చెల్లించాలని ఆదేశించిన మంత్రి గ్రామంలో కొంతమంది పింఛన్లు, ఇళ్ళ స్థలాలకోసం,విడో పింఛన్లు కోసం, వితంతు ఫించన్లుకోసం, పలు అర్జీలు రాగా తక్షణ పరిస్కారం కోసం అర్హతవున్న ప్రతి ఒక్కరికి పరిష్కారం చూపించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె రాజ్ కుమార్, డివిజినల్ పంచాయతీ అధికారి సుందరి, ఎంపిడిఓ జి రాణి, ఈఓ పి ఆర్డీ ఎస్.వి.శ్రీనివాసరావు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లూయిస్ బ్రెయిలీ జీవితం ప్రపంచానికే ఆదర్శనీయం.

**పాలకొల్లు ప్రభాతవార్త :**
డాక్టర్ లూయిస్ బ్రెయిలీ జీవితం ప్రపంచానికే ఆదర్శనీయమని రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు లయన్స్ క్లబ్ లో జరిగిన లూయిస్ బ్రెయిలీ 216 వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి మంత్రి రామానాయుడు,జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు లు సంయుక్తంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో లూయిస్ బ్రెయిలీ 216 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకునుట నాకు వ్యక్తిగతంగా చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు. దివ్యాంగులకు గత ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందని,మన ప్రజా ప్రభుత్వంలో రూ 3 వేలు నుండి రూ 6 వేలు రూపాయలు పెన్షన్లు పెంచి ప్రతి నెల ఒకటవ తేదీన ప్రతి గడపకు వెళ్ళి అందజేస్తున్నామని అన్నారు. ప్రపంచ దేశాలలో కోట్లాదిమంది అంధులకు చూపును ప్రసాదించిన మహనీయుడు బ్రెయిలీ అని అన్నారు. దివ్యాంగులకు సేవ చేయటం దేవుడికి సేవ చేయడమేనని అన్నారు. బ్రెయిలీ లిపి ద్వారా అంధులకు సమాజ సేవతోపాటు సమాజంలో గౌరవంగా బ్రతికే అవకాశం కలిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా దివ్యాంగులకు ఇంటికి వెళ్ళి పెన్షన్లు అందించి, వారి ఇంటిలోనే స్వయంగా టీకాచి కుటుంబ సభ్యులతో కలిసి త్రాగుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని కొంత ఆర్థిక సాయాన్ని తక్షణం అందజేశారన్నారు. గత ప్రభుత్వంలో దివ్యాంగులకు కొన్ని కారణాలు చూపి వారి పెన్షన్లు తొలగించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి పెన్షన్లను తిరిగి మంజూరు చేసి, ప్రతి నెల పెన్షన్ సొమ్మును అందజేస్తున్నామని అన్నారు. బ్రెయిలీ భౌతికంగా మన మధ్య లేకపోయినా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ మానవజాతి పుట్టినప్పుడు నుండి పదిమంది ముఖ్యలలో బ్రెయిలీ ఒకరని అన్నారు.

# నేడు తెలగా, కాపు సకుటుంబ సంక్రాంతి సంబరాలు

**నరసాపురం ప్రభాతవార్త :**
తెలగా, కాపు సకుటుంబ సంక్రాంతి సంబరాలను నర్సాపురం మండలం సీతారామపురం లేసు పార్క్ పక్కన గల కొండవీటి వారి తోటలో ఆదివారం ఉదయం నుంచి నిర్వహిస్తామని సంక్రాంతి సంబరాల ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ధనుర్మాస పూజలు, భోగిమంటలు, గొబ్బిళ్ళు, భోగిపళ్ల తదితరమైన వాటిని చిన్నారులచే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. సాంప్రదాయ గంగిరెద్దులు, హరిదాసు, కొమ్మరదాసులు, పిట్టలదొర, కోలాటం, ధనుర్మాస గీతాలు, రంగులరాట్నం, జంపింగ్ బెడ్, బెలూన్ హౌస్, సంజూస్ డాన్స్ అకాడమి వారిచే డాన్స్ బేబీ డాన్స్, డైనమైట్స్ వైజాగ్ హాట్ స్టెప్పర్స్, మహిళలకు కుర్చీలాట, హౌసీ, మెహందీ తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ సంక్రాంతి సంబర వేడుకల్లో తెలగా, కాపు సంఘీయులు కుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే పితాని పరామర్శలు

**పెనుమంట్ర, జనవరి-04, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఆళ్ల జానకిరామయ్య సతీమణి మృతి చెందడంతో కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరామర్శించారు. శనివారం మండలంలోని పొలమూరులో చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే టిడిపి సీనియర్ నాయకుడు చిట్టూరి సత్యనారాయణ సతీమణి మరణించడంతో సత్యనారాయణ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు వివేక రాఘవేంద్ర రాజు, చింతపల్లి రామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు గుడాల వెంకటేశ్వరరావు, కండిబోయిన శ్రీనివాసరావు, జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# పాలకొల్లులో నేడు మంత్రుల పర్యటన

**ప్రభాతవార్త నరసాపురం :**
పాలకొల్లు పట్టణంలో అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి 125వ జయంతి ముగింపు సందర్భంగా నలుగురు మంత్రులను ఆహ్వానించారు. శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 125 వ జయంతి ముగింపు వేడుకలు సాయంత్రం 6:00 గంటలకు స్థానిక అద్దేపల్లి వారి సత్రం ప్రాంగణంము నందు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి శ్రీ టి.జి. భరత్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు,రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాదు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంయుక్తంగా పాల్గొంటారు.

# సంక్రాంతికి ముగ్గుల పోటీలు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్కుమార్ - విజయ దంపతుల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే రోషన్కుమార్ దంపతులు స్వయంగా ఇంటికి వచ్చి బహుమతులను అందజేయనున్నారు. ముగ్గులు సంక్రాంతి కాన్సెప్ట్తో ఉండాలి. ముగ్గులు వేసే వారు ఆయా మండలాలకు ఫోన్ నెంబరుకు పంపి ఈ నెల 9వ తేదిలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం మీ ప్రాంతానికి కేటాయించిన ఫోన్ నెంబరుకు వాట్సాప్ మెసేజ్ పంపిస్తే మీకు రిజిస్ట్రేషన్ నెంబరు పంపబడుతుందని ఎమ్మెల్యే కార్యాలయం వారు శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఎవరికి వారు వారి ఇంటి ముందే ముగ్గు వేసి 12వ తేది సాయంత్రం 6 నుంచి 13వ తేది ఉ దయం 7 గంటల లోపు వారికి కేటాయించిన కార్యాలయానికి రిజిస్ట్రేషన్ నెంబరు కనబడే విధంగా ఫొటో తీసి, వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు. ఏ మండలం వారు ఆ మండలానికి సంబంధించిన ఫోన్ నెంబరుకు మాత్రమే వారి ముగ్గు ఫొటోను వాట్సాప్ చేయాలన్నారు. మండలాల వారీగా వాట్సాప్ చేయవలసిన నెంబర్లు చింతలపూడి మండలం 9996368999,



లింగపాలెం మండలం 6305220897, కామవరపుకోట మండలం 8374838385, జంగారెడ్డిగూడెం మండలం 9494939382, జంగారెడ్డిగూడెం టౌన్ 6300549688కు ముగ్గు ఫొటో వాట్సాప్ ద్వారా పంపించాలన్నారు.

# కంచుమర్రు లో ఈ సిసి ఈ దినోత్సవం

**అత్తిలి - జనవరి 4 ( ప్రభాత వార్త ):**
ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే లో భాగంగా మంచిలి సెక్టార్ కంచుమర్రు గ్రామంలో ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ పి. మహాలక్ష్మి, ఎమ్మెస్ కే వాణిశ్రీ, ఏఎన్ఎం లక్ష్మీ కుమారి, అంగన్వాడీ టీచర్స్ బాయ్ అమ్మ, స్వాతి, ఆశా వర్కర్లు, తల్లితండ్రులు, స్కూల్ టీచర్ రాజేష్, మోహిని దుర్గ తదితరులు పాల్గొన్నారు. ప్రీస్కూల్ ఆవశ్యకత ను తల్లిదండ్రులకి వివరించారు. ప్రీస్కూల్ పిల్లలతో కృత్యా లు చేయించారు. భేటీ బచావో బేటి పడావో భాగంగా కంచుమర్రు గ్రామం లో గల జడ్పీహెచ్ హైస్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు బాల్యవివాహ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు.



# వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు.

**అత్తిలి - జనవరి4:( ప్రభాత వార్త ):**
అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో తిరుప్పావై ప్రవచనాలతో , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ సహకారం తో అన్నదానం జరిపారు.అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య తేజ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు.స్వామి వారిని విశేషంగా అలంకరించారు.



# నేడే ధ్యానం పై శిక్షణ

**అత్తిలి - జనవరి 4 ( ప్రభాత వార్త ):**
అత్తిలి లో దాసం వెంకట ప్రసాద్(పెద తాతయ్య) ఇంటి వద్ద ధ్యానం పై శిక్షణాతరగతులు ఏర్పాటు చేసినట్లు పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ ప్రతినిధి దాసం ప్రసాద్ తెలిపారు . సీనియర్ పిరమిడ్ మాస్టర్ జి. కృష్ణ మూర్తి శిక్షణ ఇస్తారనితెలిపారు. ధ్యానులు తప్పకుండ హాజరు కావల్సిందిగా కోరారు.

# లీగల్ వాలంటీర్లకు గుర్తింపు కార్డులు

**(ప్రభాతవార్త) నరసాపురం :** స్వచ్ఛంద న్యాయ సేవా కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ. ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు నర్సాపురం మండల న్యాయ సేవాధికార కమిటీ అధ్యక్షులు మరియు 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ స్థానిక కోర్ట్ ప్రాంగణంలో పారా లీగల్ వాలంటీర్ లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి, పారా లీగల్ వాలంటీర్ల పాత్ర ఎక్కువగా ఉంటుంది. శిక్షణ పొందిన ప్రతి %ళాం% సమాజం పట్ల నైతిక భాధ్యత కలిగి ఉండాలి. మారు మూల ప్రాంతాల వారికి లోక్ అదాలత్ ఉచిత న్యాయం గురించి తెలపాలి. న్యాయ సేవలని ప్రజలకు ఉచితంగా అందించడమే న్యాయ సేవా కార్యకర్త ల భాధ్యత. శిక్షణలో భాగంగా సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) శ్రీ జి. గంగారాజు, హిందూ, ముస్లిం మరియు క్రిస్టియన్ వివాహ చట్టాలు, వివాహం అయిన వెంటనే తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గురించి, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) శ్రీ కె. శ్రీనివాస్, ప్రథమ సమాచార రిపోర్ట్, అరెస్ట్, బెయిలు, జైల్ ముద్దాయిల హక్కులు, గృహహింస చట్టం, వరకట్న వేధింపుల చట్టం తదితర చట్టాలపై శిక్షణ కల్పించారు. తదనంతరం 10 వ అదనపు జిల్లా న్యాయ మూర్తి శ్రీమతి పి. విజయ దుర్గ మాట్లాడుతూ శిక్షణ పొందిన న్యాయ సేవాకార్యకర్తలు అటు ప్రజలకు ఇటు మండల న్యాయ



సేవాధికార సంస్థ కు అనుసంధాన కార్యకర్తలు గా ఉండాలని, భాధ్యతగా అన్ని న్యాయ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని,పి.ఎల్.వి ల బాధ్యతలు, విధులను వివరించారు. అనంతరం గుర్తింపు కార్డులను ఇచ్చారు. ఈ గుర్తింపు కార్డులను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించమన్నారు.

## 6 నుంచి మంచానికి, వీల్ చైర్ కు పరిమితమైన పింఛందార్ల తనిఖీ :కలెక్టర్ నాగరాణి

**భీమవరం జనవరి 4 (ప్రభాతవార్త) :** జిల్లాలో జనవరి 6 నుండి మంచానికి, వీల్ చైర్ కి పరిమితమైన పింఛనుదారుల తనిఖీలను చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో 1,510 మంది పెన్షనర్లు రూ.15,000/- లు చొప్పున పింఛన్ ను అందుకుంటున్నారని, వీరందరూ మంచానికే పరిమితమై లేదా వీల్ చైర్ క్యాటగిరిలో పింఛన్లు పొందడం జరుగుతుందని, ఇటువంటి వారిని ఇంటి వద్దనే షెడ్యూల్ ప్రకారం జనవరి 6 నుండి జనవరి 31 వరకు వెరిఫికేషన్ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. వీరికి ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్ ల కార్యాలయాల నుండి ముందుగా ఇంటిమేషన్ లెటర్స్ ను అందజేయడం జరుగుతుందన్నారు. పింఛన్ల తనిఖీ నిమిత్తం జిల్లాలో డివిజన్ ఒక్కొక్క టీం చొప్పున 3 టీమ్స్ లను రాష్ట్ర స్థాయి నుండి కేటాయించడం జరిగిందన్నారు. ఈ టీమ్స్ మండల రూట్ మ్యాప్ ప్రకారం వెరిఫికేషన్ చేసి డేటా యాప్ నందు టీమ్ ల వారిగా డేటాను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి టీమ్ లో ఒక జనరల్ డాక్టర్, ఒక ఆర్థోపెడిషన్, డిఎ ఉంటారని తెలిపారు. వారితో పాటు స్థానిక



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి అనుసరిస్తారని అన్నారు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు కూటమి ప్రభుత్వం కృషి, ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, జనవరి-04, ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో విద్యావ్యవస్థలో విప్లాత్మకమైన మార్పులను తెచ్చేదిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం ఆచంట జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు నేరుగా వడ్డన చేసి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళంలో యువ నాయకుడు నారా లోకేష్ వచ్చిన విన్నపాల దృష్ట్యా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో చదివే 1,48,419 మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేశారని చెప్పారు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం అమలు చేసేందుకు రూ. 29.39 కోట్లతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి కేటాయింపు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంతో కీలకమైన దశ అని మారకద్రవ్యాలు డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని చెప్పారు. హై స్కూల్ విద్యార్థులతో పాటు జూన్ నెల నుండి దాతల సహకారంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ గుర్తు చేశారు. తెలుగు వాడు ప్రపంచ స్థాయిలో రాణించాలంటే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఆచంట ఎంపీపీ దిగుమర్తి



సూర్యకుమారి, టిడిపి పార్టీ అధ్యక్షులు కేతా మీరయ్య, ప్రిన్సిపాల్ యన్. శ్రీదేవి, నీటి సంఘ అధ్యక్షులు తమ్మినీడి రామకృష్ణ ప్రసాద్, బీరా నరసింహమూర్తి, కేతా మురళి టిడిపి జనసేన బిజెపి నాయకులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పరామర్శ .

అత్తిలి - జనవరి 4 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం పాలి మాజీ సర్పంచ్ నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి తండ్రి తాతాజీ ఆకస్మికంగా మృతి చెందగా మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు శ్రీనివాసరెడ్డి ని పరామర్శించారు. కేవస్ గట్టులో ఇటీవల రోడ్ ప్రమాదంలో మృతి చెందిన దిరిశాల కాశీ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి నాగేశ్వరరావు పరామర్శించారు.



## గుమ్మంపాడు లో ఈసీ సీ ఈ దినోత్సవం

అత్తిలి **- జనవరి 4 ( ప్రభాత వార్త ):** అత్తిలి మండలం గుమ్మంపాడు అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం. శ్రీదేవి ఆధ్వర్యంలో ఈసీ సీ ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. పిల్లల్లో జరిగే ఆరు రకాల అభివృద్ధిల గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో కాన్వెంట్ లకు ధీటుగా 5 రకాల వర్క్ బుక్స్ ఇస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త బి. రాజకుమారి , పి చిట్టి మరియు , విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు. తిరుపతి పురం శివారు శివపురంలో విద్యార్థులు కూరగాయలు అమ్ముతుంటే తల్లులు కొనుగోలు చేసారు. అంగన్వాడీ కార్యకర్త పి మాధవి సహాయకురాలు ఎస్. మహాలక్ష్మి పాల్గొన్నారు.



# దాళ్వా సాగుకు రంగం సిద్ధం

**చాట్రాయి, జనవరి4, ప్రభాతవార్త :** చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో దాళ్వా సాగుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే నార్లు పోయగా నాటు వేసే దశకు చేరుకున్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. ఈ ఏడాది దాళ్వా పంట పై ఎక్కువమంది రైతులు మక్కువ చూపటం లేదని తెలుస్తోంది. గత ఏడాది ఎనిమిది వేల ఎకరాల వరకు వరి పంట సాగు చేయగా ఏడాది నాలుగైదు వేల ఎకరాల వరకే దళ్వా సాగు చేసే అవకాశాలు కనబడుతున్నాయి. చెరువుల నీరుతో సాగు చేసే రైతులు మాత్రమే దాళ్వా పంటపై మక్కువ చూపిస్తున్నట్టు తెలుస్తోంది. వ్యవసాయ మోటార్ల కింద సాగు చేసే రైతులు మాత్రం మొక్కజొన్న సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. దీనికి తోడు ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు అధికంగా ఉండటం వల్ల చెరువుల్లో ఎక్కడ నీరు లేకపోవడంతో ఆరుతడి పంటైన మొక్కజొన్న సాగును చేయాలని రైతులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఎక్కువగా తమ్మిలేరు ఆయకట్టు పరిధిలోనే వరి పంట వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉండటంతో దాళ్వా పంటకు డొకా ఉండదని ఉద్దేశంతో రైతులు వరి పంటను ఎంచుకున్నట్టు తెలుస్తోంది. నారు మరో పది నుండి పదిహేను రోజుల్లో నాటు వేసేందుకు సిద్ధం అవుతుండగా రైతులు నాట్లు మొదలేసే అవకాశాలు కనబడుతున్నాయి. మొక్కజొన్న మాత్రం ఇప్పటికే అధిక సంఖ్యలో రైతులు సాగు ప్రారంభించారు.



మొక్కజొన్నకు మంచి గిట్టుబాటు ధర ఉండటంతో రైతులు ఆ పంట పైనే మొగ్గ చూపిస్తున్నారు.

## మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ. 35లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి శంకుస్థాపన చేశారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య, 23, 29వ వార్డుల కౌన్సిలర్లు లోకారపు వెంకటేశ్వరరావు, మానవత రమణమూర్తి, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, పెసరగంటి త్రిమూర్తులు, కంచుమర్తి ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ కొమ్మినేని వెంకటరమణ, ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



### గోదా అమ్మవారికి సారె ఇచ్చిన మహిళలు



**ఆగిరిపల్లి జనవరి 4 ప్రభాతవార్త :** స్థానిక కోదండ రామాలయం లో ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శనివారం గోదా అమ్మవారికి సారి సమర్పణ చేయడం జరిగింది. ఉదయం స్థానిక రామాలయం నుండి కృష్ణుడు గోదావరి విగ్రహాలు అమ్మవారికి ఇచ్చేసారితో మహిళలు గోవింద నామస్మరణతో విష్ణు సహస్రనామ పారాయణ లు, కోలాట భజనలతో గ్రామములో నాలుగు వీధుల్లో ఊరేగుతూ అమ్మవారికిసారే సమర్పించడం జరిగింది. అనంతరం ఆలయంలో తిరుప్పావై పాశురాల తో కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చాటపర్రు లో రెవెన్యూ సదస్సు

**ఏలూరు, జనవరి, 4: ప్రభాతవార్త :** రైతుల నుంచి స్వీకరించిన అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి ఆదేశించారు. శనివారం చాటపర్రు పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు జెసి ధాత్రిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సు లో వచ్చిన వినతులను ఆమె స్వీకరించి సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారురను ఆదేశించారు. అనంతరం చాటపర్రు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. అలాగే రైతులకు అందించే గోనె సంచుల నాణ్యతను పరిశీలించారు. చినిగిపోయిన వాటికి బదులు కొత్త సంచులు తీసుకోవాలని జెసి తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ , సివిల్ సప్లైయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు..



**లింగపాలెం జనవరి 4... ప్రభాతవార్త:** లింగపాలెం మండలంలోని ధర్మాజీ గూడెం గ్రామంలో రెవిన్యూ సదస్సు శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ నజీముల్లాషా మాట్లాడుతూ గ్రామంలో రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకుంటే 45 రోజుల్లో సమస్యలు తీరుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రి సర్వే డి టీ నాగబాబు కూటమి నాయకులు కుర్ర వెంకట వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ వీఆర్వో ఖాదర్ విన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నరు.

## లే అవుట్ కాలనీలను త్వరితగతిన పూర్తి చేయాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలోని మార్కండేయపురంలో గృహ నిర్మాణాలు జరుగుతున్న ఎల్-2, ఎల్-4 లే అవుట్‌లలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ శనివారం పర్యటించి లబ్ధిదారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు తెలిపిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని, మరోసారి జిల్లా కలెక్టర్‌తో కలిసి పర్యటిస్తానని, పూర్తిగా ఇక్కడున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని కాలనీవాసులకు భరోసానిచ్చారు.ఒకేసారి లక్ష ఇళ్ల ప్రారంభించాలనే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం నెరవేర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఎమ్మెల్యే, హౌసింగ్, రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ స్వయంగా



పర్యటించి సమస్యలు తెలుసుకున్నందుకు కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. హౌసింగ్ ఏఈ, చింతలపూడి బి.రంగారావు, తహశీల్దార్ స్లీవ జోజి, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, టీడీపీ నాయకులు డాక్టర్ దాసరి శేషు, పరిమి సత్తిపండు, చెరుకూరి శ్రీధర్, షేక్ ముస్తఫా, జగ్గవరపు ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్బాల్ క్రీడలో అండమాన్ పై ఆంధ్రా జట్టు గెలుపు

పెనుమంట్ర, జనవరి-04, ప్రభాతవార్త: ఆలిండియా సివిల్ ల్ సర్వీస్ క్రీడల్లో భాగంగా ఢిల్లీలో జరుగుతున్న బాస్కెట్బాల్ పోటీల్లో అండమాన్ నికోబార్ దీవులు పై ఆంధ్రా జట్టు 47-27 తేడాతో విజయం సాధించిందని మండలంలోని మార్టేరు ఎస్ వి జె ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కర్రి కృష్ణారెడ్డి శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రీడల్లో భాగంగా పశ్చిమ నుండి ముగ్గురం నవంబర్ 27వ తేదీన విజయవాడలో జరిగిన సెలక్షన్స్లో ఎంపికైనట్లు తెలిపారు. వీరిలో ప్రసాద్ రెడ్డి వడలి సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్, సాయిరాం వెలగలేరు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, కర్రి కృష్ణారెడ్డి ఎస్విజే ఉన్నత పాఠశాల పి డి మార్టేరు ఎంపికయ్యారు. శనివారం ఢిల్లీ లో జరిగిన బాస్కెట్బాల్ పోటీలో అండమాన్ పై తాము విజయం సాధించినట్లు తెలిపారు. అండమాన్ పై విజయం



సాధించిన తాము నేడు జార?ండ్ పై ఆడనున్నట్లు తెలిపారు. అండమాన్ పై విజయం సాధించిన ఆంధ్రా జట్టుకు అభినందనలు వెల్లువెత్తాయి.

### ఐదు లీటర్ల సారా పట్టివేత మహిళ అరెస్టు

చాట్రాయి, జనవరి 4, ప్రభాతవార్త నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనముగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమము లో బాగముగా ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ బి శ్రీలత, ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నాగ ప్రభు కుమార్ మరియు ఏలూరు జిల్లా



ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామములో జరిపిన దాడులలో కొమ్ము విజయ లక్ష్మి అను ఆమె వద్ద 5 లీటర్ల నాటు సారాయి ని స్వాదిన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపినారు. ఈ దాడులలో నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్లు ఎం.ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో గోదాదేవికి సారె సమర్పణ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం ధనుర్మాసం సందర్భంగా గోదా దేవికి సారె సమర్పణ కార్యక్రమం జరిగింది. ధనుర్మాసంలో 20వ రోజు సందర్భంగా కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడు గ్రామ వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి వారికి, పద్మావతి అమ్మవార్లకు గోదా కృష్ణులకు సారె సమర్పించారు. పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ముందు ప్రత్యేక వేదికపై గోదాకృష్ణులను అలంకరించి ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి.



శనివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వాసవి సాయి నగేష్, వెంకటవరలక్ష్మి దంపతులు ఉభయదారులుగా అన్నప్రసాద వితరణ చేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## సైన్స్ ఫెయిర్ పిల్లలలో విజ్ఞానాన్ని పెంచుతుంది :పి ఎ సి చైర్మన్ పులపర్తి

భీమవరం (వీరవాసరం) జనవరి 4 ప్రభాతవార్త :పిల్లల జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు అన్నారు. శనివారం వీరవాసరం ఎం ఆర్ కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ మరియు భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు సభా అధ్యక్షులుగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూవిజ్ఞాన సదస్సులు ఏర్పాటు వలన విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన, పరిశోధనల పట్ల ఉత్సుకత ఏర్పడుతుందన్నారు. మన జిల్లాలోని భీమవరంకు చెందిన డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు టెట్రాసైక్లిన్ ప్లేగు వ్యాధి శాశ్వతంగా నివారించడానికి, క్యాన్సర్ నిరోధకానికి మేధోట్రెకేసేట్, ఫైలేరియా వ్యాధి నివారణకు ప్రపంచవ్యాప్తంగా నేటికీ వినియోగిస్తున్న హెట్రాజన్ ఔషధాన్ని, మొదలగు యాంటీబయోటిక్స్ ను కనిపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ సైన్స్ విద్య విద్యార్థుల్లోని అంతర్గత శక్తులను వెలికితీస్తుందని, దీనికి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, ఎస్ ఎస్ ఏ ఏపీసి పి.శ్యామ్ సుందర్, జిల్లా సైన్స్ అధికారి వివెంజెడ్ శ్యామ్ ప్రసాద్, జడ్పిటిసి జి.జయ ప్రకాష్ నాయుడు, హై స్కూల్ ప్రధాన ఉ



పాధ్యాయులు జె.శ్రీనివాసరావు, తాహసిల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో కె.కిరణ్ కుమార్, మండల ప్రెసిడెంట్ వి.దుర్గాభవాని, వీరవాసరం ఎంపీటీసీ జి.విజయలక్ష్మి, వివి లక్ష్మి, స్థానిక నాయకులు మెంటే పార్థసారథి, ఎస్.కమల, ఏ.మౌనిక, ఎంఈఓలు, విద్యాశాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు నేతృత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎస్‌డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ బోడపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, టీడీపీ నాయకులు మండవ లక్ష్మణరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి ఆది శేషు, బీజేపీ పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు,



షేక్ ముస్తఫా, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గత ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిన ఆర్.ఇందుశ్రీని మారిశెట్టి బాల చిట్టెమ్మ రూ. 500లు పారితోషికాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ సహపంక్తి భోజనం చేశారు.

## పాలకుల నిర్లక్ష్యం జిల్లా అభివృద్ధికి శాపం :సి పి ఎం మహాసభ తీర్మానం

భీమవరం జనవరి 4 ప్రభాతవార్త :పాలకుల నిర్లక్ష్యమే జిల్లా సమగ్రాభివృద్ధికి శాపం మారిందని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) పశ్చిమగోదావరి జిల్లా మహాసభ పేర్కొంది. సి.పి.ఎం.జిల్లా 26 వ మహాసభ జిల్లా సమగ్రాభివృద్ధికి తీర్మానాన్ని ఆమోదించింది. వివరాలను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి.బలరాం విలేకర్లకు వివరించారు.. జిల్లాలో గోదావరి జలాలు, సహజసిద్ధమైన నిక్షేపాలు, పకృతి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. అన్ని పంటలూ పండడానికి అనువైన సమ శీతోష్ణస్థితి జిల్లా లో కలిగి ఉండడం మరో ప్రత్యేకత అని ఆయన తెలిపారు. సమృద్ధిగా ఉన్న మానవ వనరులను కూడా పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నారన్నారు. పాలకులు చిత్తశుద్ధితో నిధులు కేటాయించి సక్రమంగా దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గోదావరి నది, నీటి కాల్వలు ద్వారా జిల్లా లో ఉన్న సారవంతమైన భూముల్లో అధికోత్పత్తి చేయవచ్చన్నారు. జిల్లా లో పాలకుల అసమర్థత వల్ల వేలాది మందికి ఉపాధి కల్పించే ఫ్యాక్టరీలు మూత పడ్డాయన్నారు..అయినా ఆ ఫ్యాక్టరీలను తెరిపించడానికి ఇప్పటివరకూ ఏ చర్యలూ తీసుకోలేదన్నారు.. జిల్లా లో వ్యవసాయ ఆధార పరిశ్రమలను నెలకొల్పినట్లయితే వేలాది మందికి ఉపాధి కల్పించవచ్చన్నారు.. జిల్లా లో గ్యాస్ వంటి సహజ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నప్పటికీ వాటిని ఈ ప్రాంత ప్రజలకు దక్కకపోవడం దురదృష్టకరమన్నారు..ఏ ప్రాంతంలో లభ్యమయ్యే సహజ వనరులు ఆ ప్రాంతానికి



అందించడం అంతర్జాతీయ న్యాయ సూత్రమన్నారు..అయితే ఆ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఇక్కడ లభ్యమవుతున్న సహజవాయువు ను వేరే ప్రాంతాలకు తరలిస్తూ జిల్లా ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారన్నారు..

## రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి, తాసిల్దార్ రవికుమార్

పెనుమంట్ర, జనవరి-04, ప్రభాతవార్త: పేదలకు నిత్యవసర సరుకులు ఎలాంటి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని పెనుమంట్ర తాసిల్దార్ వై రవికుమార్ తెలిపారు. శనివారం మండలంలోని జుత్తిగలో రేషన్ షాప్ సంఖ్య-05, ను, 12వ నంబర్ ఎండియు వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మమేకమై రేషన్ సరుకులు ఎలా అందుతున్నాయో? అడిగి తెలుసుకున్నారు. సరుకులు పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తాసిల్దార్ కార్యాలయం దృష్టికి తీసుకురావాలని కోరారు.



# 'భైరవం' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ భైరవం ఫస్ట్ లుక్ పోస్టర్లు క్యూరియాసిటీని పెంచాయి. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలుగా నటిస్తున్నారు. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్‌పై డాక్టర్ జయంతి లాల్ గదా సమర్పిస్తున్నారు. చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. నేచురల్ స్టార్ నాని ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల వైబ్రెంట్ ఎనర్జిటిక్ మెలోడీని కంపోజ్ చేశారు. రస్టిక్ బ్యాక్ డ్రాప్‌లో సెట్ చేసిన ఈ సాంగ్ విజువల్స్ కంపోజిషన్ గ్రౌండెడ్ ఫీల్‌ని అందిస్తున్నాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ రస్టిక్ అవతార్‌లో కనిపించారు. లుంగీ ధరించి ఎనర్జిటిక్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. వెన్నెల పాత్రలో అదితి పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకుంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది. అనురాగ్ కులకర్ణి, యామిని ఘంటసాల కంప్లీట్ ఎనర్జీతో పాడారు. తిరుపతి జవాను రాసిన లిరిక్స్ బెల్లంకొండ పాత్రలోని ఎమోషన్స్‌ని, అతను వెన్నెల పట్ల తనకున్న ప్రేమను అందంగా చూపించాయి. ఈ బ్యూటీఫుల్ మెలోడీకి ఇన్స్టంట్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాశారు. నటీనటులు: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై సాంకేతిక సిబ్బంది: స్క్రీన్ ప్లే, దర్శకత్వం: విజయ్ కనకమేడల, నిర్మాత: కెకె రాధామోహన్.



# 'స్వప్నాల నావ'.. సిరివెన్నెల సీతారామశాస్త్రికి అంకితం

దల్లాస్‌లో స్థిరపడిన తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గోపీ కృష్ణ కొటారు శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటర్టైన్‌మెంట్ అనే నిర్మాణ సంస్థను ప్రారంభించారు. మొదటి ప్రయత్నంగా తన కుమార్తె శ్రీజ కొటారు పాడి, నటించిన "స్వప్నాల నావ" వీడియో చిత్రీకరణను ప్రారంభించారు. దివంగత గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి దివ్య స్మృతికి అంకితంగా రూపొందిస్తున్న ఈ పాటని ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సినీ నిర్మాత మీనాక్షి అనిపిండి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ పాటకు పార్థసారధి నేమాని స్వరాలుసమకూర్చగా, యశ్వంత్ సాహిత్యం అందజేశారు. ప్రముఖ దర్శకుడు వీ.ఎన్. ఆదిత్య చిత్రీకరణ చేశారు. ఈ మ్యూజిక్ వీడియోకి బుజ్జి.కే సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. పూర్తిగా అమెరికాలోని డల్లాస్ నగరంలో చిత్రీకరించిన స్వప్నాల నావ పాట పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన వీడియో లాంచ్ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని నిర్మాత గోపీకృష్ణ కొటారు, కుమారి శ్రీజ కొటారును అభినందించారు. సిరివెన్నెల సీతా రామశాస్త్రి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన భావజాలం ప్రతి ఒక్కరి హృదయాలను తాకుతుందన్నారు గోపీకృష్ణ. ఆయనే ఉండి ఉంటే యువతరానికి తన సాహిత్యం ద్వారా ఎలాంటి సందేశం ఇస్తారన్న ఆలోచనలో నుంచే స్వప్నాల నావ పాట చేయాలనే భావన కలిగిందని గోపికృష్ణ తెలిపారు. పార్థసారథి నేమాని మాట్లాడుతూ, ప్రతి చిన్న విషయానికి యువత నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రి లాంటి గొప్ప వ్యక్తి ఇచ్చిన సాహిత్యాన్ని ప్రేరణగా తీసుకుని పిల్లల కోసం ఈ పాట చేశామన్నారు. ఈ పాటను ఆలపించిన శ్రీజకు ప్రొఫెషనల్ సింగర్ అయ్యే లక్షణాలు ఉన్నాయని పార్థ ప్రశంసించారు. ఎన్నో పెద్ద సినిమాలకు దర్శకత్వం వహించిన వీఎన్ ఆదిత్య ఈ పాటకు దర్శకత్వం వహించడం గొప్ప విషయమన్నారు పార్థసారథి. దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ, ఎన్నిసార్లు కిందపడితే అంతగా మనిషి పైకి వస్తాడని అన్నారు. గోపీకృష్ణ కొత్త ప్రయాణం మొదలుపెట్టారని.. ఆయన జర్నీ సక్సెస్ కావాలని వీఎన్ ఆదిత్య ఆకాంక్షించారు. శ్రీజ ప్రతిభ, గాత్రం చూస్తే ప్రొఫెషనల్ సింగర్‌గా అనిపించిందే కానీ అప్పుడే అరంగేట్రం చేసిన యువతిలా కనిపించలేదని ప్రశంసించారు. "స్వప్నాల నావ" పాటను వీలైనంత త్వరగా చిత్రీకరణ జరిపి మీ ముందుకు తీసుకొస్తామని ఆదిత్య వెల్లడించారు.




# 'మార్కో'కు అద్భుతమైన రెస్పాన్స్

ట్యాలెంటెడ్ మలయాళ యాక్టర్ ఉన్ని ముకుందన్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మార్కో. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. మలయాళంలో ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని ఎన్వీఆర్ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేసింది. జనవరి 1న ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. తెలుగులో తొలి రోజు హయ్యస్ట్ వసూళ్లు సాధించిన మలయాళం మూవీగా నిలిచింది. ఈ సందర్భంగా హీరో ఉన్ని ముకుందన్ మార్కో విశేషాల్ని పంచుకున్నారు.

**మార్కోతో బిగ్ సక్సెస్ అందుకున్నారు.. ఎలా అనిపిస్తోంది?** చాలా సంతోషంగా వుంది. సినిమాకు సపోర్ట్ చేసి ఘన విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఆడియన్స్ కి మంచి ఎంటర్ టైన్మెంట్ అందించడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను. **ప్రేక్షకుల రెస్పాన్స్ చూసినప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?** వెరీ ఓవర్వెల్మింగ్ ఫీలింగ్. చాలా హార్డ్ వర్క్ చేశాం. ఫైట్ సీక్వెన్స్ ఎప్పుడూ రిస్క్‌తో కూడుకున్నవే. నేను ఎలాంటి డూప్స్ ఉపయోగించలేదు. **షూటింగ్ సమయంలో ఈ స్థాయి విజయాన్ని ఊహించారా?** ఊహించాను. యావత్ దేశం సినిమాను ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాను. కాలం మారుతోంది. మా ప్రొడక్షన్ క్యాలిటీ అగ్రస్థానంలోఉంది. **సినిమాలో మీ పాత్ర కోసంఎలా సిద్ధమయ్యారు?** ఇది స్పిన్‌ఆఫ్, కాబట్టి నాకు పాత్ర గురించి ఒక ఐడియా ఉంది. ఈ మూవీని టీమ్ చాలా ఉత్సాహంగా చేసింది. నా పెద్ద సపోర్ట్ నా బ్రదర్ షరీఫ్ ముహమ్మద్. **మీ పాత్ర కోసం ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు?** యాక్షన్ భాగాన్ని షూట్ చేస్తున్నప్పుడు నేను గాయపడకుండా చూసుకోవాలనుకున్నాను. అందరూ దాని కోసం ప్రార్థించారు. ఏదైనా గాయం అయితే షూట్ ఆగిపోతుంది. అదృష్టవశాత్తూ అన్నీ బాగానే జరిగాయి. క్యారెక్టర్ కోసం మంచి ఫిజిక్‌ని రెడీ చేయాల్సి వచ్చింది. బిల్ట్‌ని మెయింటెయిన్ చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది.



అమైరా దస్తూర్ నయా లుక్



# 'కోర' టీజర్ రిలీజ్

యాక్షన్ జానర్, పీరియాడిక్ డ్రామాతో వస్తున్న చిత్రాలకు ఇప్పుడు పాన్ ఇండియా వైడ్‌గా ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇలాంటి తరుణంలోనే కన్నడ నుంచి మరో యాక్షన్ మూవీ రాబోతోంది. ఒరాటశ్రీ దర్శకత్వంలో సునామీ కిట్టి హీరోగా 'కోర' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్ బ్యానర్ల మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ కోర మీద అంచనాలు పెంచేశాయి. తాజాగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ మూవీ టీజర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేస్తూ టీంకు అభినందనలు తెలిపారు. ఇక కోర టీజర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. హై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో సరైన పాన్ ఇండియన్ మూవీలా కోర తెరకెక్కింది. టీజర్‌లో చూపించిన విజువల్స్, కెమెరా వర్క్, ఆర్ఆర్, యాక్షన్ సీక్వెన్స్ మాస్ ఆడియెన్స్‌కు ఐ ఫీస్ట్‌లా ఉంటుంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తుండగా, బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. కె.గిరీష్ కుమార్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: సునామీ కిట్టి, చరిష్మా, పి.మూర్తి, మునిరాజు, నినాసం అశ్వత్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: ఒరాటశ్రీ నిర్మాతలు: డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి, బ్యానర్లు: శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్, కెమెరామెన్: సెల్వం మత్తప్పన్ సంగీత దర్శకుడు: బి ఆర్ హేమంత్ కుమార్, ఎడిటర్: కె.గిరీష్‌కుమార్ విన్యాసాలు: కోరా చిన్నయ్య మేకప్: ప్రదీప్ ఆర్ట్ డైరెక్టర్: జినేంద్ర.



# 'దిల్ రూబా' టీజర్ రిలీజ్ ఈవెంట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'దిల్ రూబా' ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దిల్ రూబా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. దిల్ రూబా సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ, దిల్ రూబా టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ముఖ్యంగా యూత్ ఆడియెన్స్ మా టీజర్‌ను బాగా ఇష్టపడతారు అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ మాట్లాడుతూ, దిల్‌రూబా టీజర్‌ను మీరు ఎంత ఎంజాయ్ చేశారో సినిమా అంతకంటే ఎన్నో రెట్లు బాగుంటుంది. లవ్ మంత్ ఫిబ్రవరిలో మా మూవీ మీముందుకు వస్తోంది అన్నారు. ఎడిటర్ కేఎల్ ప్రవీణ్ మాట్లాడుతూ, దిల్ రూబా సినిమాకు మా టీమ్ ఎంతో ప్యాషన్, హార్డ్ వర్క్‌తో పనిచేశారు. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుంది. క సినిమా కన్నా దిల్ రూబా పెద్ద హిట్ కావాలి. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. కొరియోగ్రాఫర్ ఈశ్వర్ మాట్లాడుతూ దిల్ రూబా సినిమాకు వర్క్‌చేసే అవకాశం ఇచ్చిన మా హీరో కిరణ్‌కి, ప్రొడ్యూసర్ రవి, డైరెక్టర్ కరుణ్‌కు థ్యాంక్స్. ఫ్రెష్ లవ్ స్టోరీతో ఈ మూవీ మీ అందరినీ ఆకట్టుకుంటుంది అన్నారు. కొరియోగ్రాఫర్ జిత్తు మాట్లాడుతూ, దిల్ రూబా సినిమాలో కిరణ్ అర్బన్ లుక్‌లో కొత్తగా కనిపిస్తారు. ఆయన క మూవీ పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో ఉంటే, ఈ మూవీ దానికి భిన్నమైన నేపథ్యంతో ఉంటుంది. మంచి ప్రేమ కథా చిత్రమిది అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, దిల్ రూబా గురించి మాట్లాడేముందు ఫస్ట్ మా ప్రొడక్షన్ హౌస్ సారెగమా వారికి థ్యాంక్స్ చెప్పాలి. తెలుగులో వారి ఫస్ట్ మూవీలో నేను హీరో కావడం సంతోషంగా ఉంది. నన్ను, మా టీమ్‌ను వారు ఎంతో బాగా చూసుకున్నారు. అలాగే సారెగమా సంస్థ ప్రొఫెషనలిజం నాకు బాగా నచ్చింది. మా ప్రొడ్యూసర్ రవి చాలాకాలంగా డిస్ట్రిబ్యూషన్‌లో ఉన్నారు. నాకు రవి, సురేష్ రెడ్డి 2019లో పరిచయం. నా రాజావారు రాణిగారు సినిమా డిస్ట్రిబ్యూట్ చేస్తారా అని అడిగేందుకు వెళ్లాను. సినిమా మీద ప్యాషన్ ఉన్న వ్యక్తి రవి అన్న. ఈ కథ నచ్చి ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అప్పటి నుంచి ఇప్పటివరకు సినిమా కోసమే కష్టపడుతున్నారు. సినిమాను ఎంత బెటర్ మెంట్ చేయొచ్చు, ఇంకా ఎంతగా ఆడియెన్స్ దగ్గరకు రీచ్ చేయొచ్చు.



# బాక్సాఫీస్ బద్దలు కొట్టింది!

ప్రతి కథానాయికకు తన పూర్తి స్థాయి ప్రతిభ కనబరిచిన అవకాశం ఒకటి వస్తుంది. తాము చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఎక్కడో ఒక చోట లక్ కూడా ఫేవర్ అవ్వడంతో అలాంటి ఛాన్స్‌లు వస్తుంటాయి. ఐతే ఆ అవకాశం వచ్చినప్పుడు పట్టుకుని యూజ్ చేసుకోవాలి. అలాంటి గొప్ప అవకాశాన్ని ముందు కాదని ఆ తర్వాత వాడుకుని ది బెస్ట్ అనిపించుకుంది మహానటి కీర్తి సురేష్. మలయాళ సినిమాలతో మెప్పిస్తూ వచ్చిన ఆమె తెలుగులో కూడా మంచి ప్రేక్షకాదరణ పొందింది. కీర్తి సురేష్ అనగానే అందరికి గుర్తొచ్చే సినిమా మహానటి. నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ సినిమాలో కీర్తి సురేష్ నటించలేదు జీవించేసింది అనొచ్చు. సావిత్రి జీవిత కథతో తెరకెక్కిన ఈ సినిమా ఆమెను అభిమానించే ప్రతి ఒక్కరి హృదయాలను బరువెక్కేలా చేసింది. ఐతే మహానటి ఆఫర్ ముందు వేరొక హీరోయిన్ కి వెళ్లగా ఆ హీరోయిన్ ఎందుకో అది చేయడం కుదరదని చెప్పేసింది. కీర్తి సురేష్ దగ్గరకు ఈ బయోపిక్ కథ వస్తే ముందు ఆమె కూడా సినిమా చేయనని అనేసిందట. కీర్తి సురేష్ చేయనని చెప్పడానికి మెయిన్ రీజన్ సావిత్రి లాంటి గొప్ప నటి పాత్రలో తాను ఇమడగలనా లేదా ఆమె అభిమానులు ఈ సినిమా ఎలా రిసీవ్ చేసుకుంటారు అన్న డౌట్‌తో కీర్తి సురేష్ ముందు చేయనని చెప్పిందట. కానీ నాగ్ అశ్విన్‌తో పాటు నిర్మాతలు స్వప్న, ప్రియాంకల ప్రోత్సాహంతో ఆ సినిమా చేశానని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పింది కీర్తి సురేష్. మహానటి సినిమాకు తాను పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానా లేదా అన్న డౌట్ తోనే ఆ సినిమాను కాదన్నా కానీ దర్శక నిర్మాతలు చాలా నమ్మకంగా ఉండటంతో సినిమా చేశా కానీ ఆ సినిమా తనకు ఎన్నో అద్భుతమైన మధురానుభూతులు అందించిందని అంటుంది కీర్తి సురేష్. ఆ సినిమాతోనే కీర్తి సురేష్‌కి నేషనల్ అవార్డ్ కూడా వచ్చింది. ఒకవేళ కీర్తి సురేష్ మహానటి మిస్ అయ్యుంటే మాత్రం ఒక గొప్ప సినిమా ఛాన్స్ మిస్ అయ్యి ఉండేది.



# 'డార్క్ చాక్లెట్' ఫస్ట్ లుక్

ఇంపాక్ట్ ఫుల్ సినిమాలని అందించే రానా దగ్గుబాటి, మరోసారి వారి మూడో కొలాబరేషన్ కోసం వాల్టెయిర్ ప్రొడక్షన్స్‌తో చేతులు కలిపారు. పరేషాన్, 35 చిన్న కథ కాదు చిత్రాల విజయం తర్వాత రానా దగ్గుబాటి, స్పిరిట్ మీడియా వాల్టెయిర్ ప్రొడక్షన్స్‌తో కలిసి డార్క్ చాక్లెట్‌ను సగర్వంగా అందిస్తున్నారు. డార్క్ చాక్లెట్‌లో విశ్వదేవ్ రాచకొండ, బిందు మాధవి లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. శశాంక్ శ్రీవాస్తవయ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో, విశ్వదేవ్ రాచకొండ తన ఫ్యాషన్ ఎటైర్‌లో అల్ట్రా మోడరన్ వైబ్ స్టైలిష్ మేకోవర్‌లో ఆకట్టుకున్నారు. రాచకొండ బిందు మాధవి, ఇతర నటీనటులు నిఘాకెమెరాగా కనిపించే వాటిపై కుట్లు వేస్తూ కనిపించడం ఆసక్తికరంగా వుంది. జానర్ ఆడగొడు, మాక్కూడా తెలీదు అని పోస్టర్‌పై రాయడం మరింత క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి వివేక్ సాగర్ సంగీతం, అజిత్ అబ్రహం జార్జ్ సౌండ్ మిక్స్ చేస్తున్నారు. ఈ సినిమా 2025లో విడుదల కానుంది. వాల్టెయిర్ ప్రొడక్షన్స్ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక పేరు తెచ్చుకుంది, డబుల్ ఇంజిన్‌తో వారి ఇండీ ప్రారంభం, వైరల్ హిట్ పరేషాన్ వరకు అందరూ మెచ్చిన 35 చిన్న కథ కాదు బాక్సాఫీస్ విజయం అందుకొని అత్యంత ప్రశంసలు పొందిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది వాల్టెయిర్ ప్రొడక్షన్స్ యూనిక్ సినిమాకు పర్యాయపదంగా ఉంది. స్పిరిట్ మీడియా, రానా దగ్గుబాటి జాతీయ అవార్డు గెలుచుకున్న బొమ్మలాట (ది బెల్లీ ఫుల్ ఆఫ్ డ్రీమ్స్) చార్లీ 777, కేర్ ఆఫ్ కంచరపాలెం, గార్గి, కీడ కోలా వంటి మైలురాయి చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. కేన్స్ విన్నర్ గోల్డెన్ గ్లోబ్‌నామినేటెడ్ అయిన ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్ స్టాండింగ్‌తో వారి వెంచర్లు అంతర్జాతీయగుర్తింపును కూడా పొందాయి. డార్క్ చాక్లెట్‌తో ఈ కొలాబరేషన్ ప్రేక్షకులని అలరించే మరో ప్రత్యేకమైన చిత్రాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తారాగణం: విశ్వదేవ్ రాచకొండ, బిందు మాధవి. సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకత్వం: శశాంక్ శ్రీవాస్తవయ సమర్పణ: రానా దగ్గుబాటి.



# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' నుంచి ఎనర్జిటిక్ సాంగ్

కొన్నాళ్లు ముందు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమా అనౌన్స్‌మెంట్‌కు సంబంధించిన వీడియోకు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి రైజ్ ఆఫ్ డ్రాగన్ అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేయటం అభిమానుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. లియోన్ జేమ్స్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీలోని పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా.. లియోన్ జేమ్స్, నదీషా థామస్ పాడారు. ప్రముఖ దర్శ కుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తొలిసారి ఈ పాటలో డాన్స్ చేయటం విశేషం. హీరో ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి ఆయన చేసిన డాన్స్ చూస్తుంటే అందరిలో సరికొత్త ఉత్సాహం కలుగుతుంది. ఈఎమోషనల్ మూవీకి అర్చనా కల్పాతి క్రియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తుంటే ఐశ్వర్యా కల్పాతి అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రదీప్ ఇ.రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎం.వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రంలో కె.ఎస్. రవికుమార్, మిస్కిన్, వి.జె.సిద్ధు, హర్షత్ ఖాన్, అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో మెప్పించనున్నారు.

రామ జోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన పాటకు, సంగీత సారథ్యం వహిస్తూ పాట పాడిన లియోన్ జేమ్స్..సాంగ్‌లో ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి డాన్స్ చేసిన ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ మీనన్ దక్షిణాది సినీ రంగం ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటి ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'లవ్ టుడే'. ఈ చిత్రంలో హీరోగా నటిస్తూనే ప్రదీప్ రంగనాథన్ సినిమాను డైరెక్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి ఈ హిట్ కాంబినేషన్ చేతులు కలిపి రూపొందిస్తోన్న చిత్రమే 'రైజ్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ చిత్రానికి కల్పాతి ఎస్.అఘోరం, కల్పాతి ఎస్.గణేష్, కల్పాతి ఎస్.సురేష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తోన్న ఈ మూవీని 'ఓరి దేవుడా' ఫేమ్ అశ్వత్ మారిముత్తు డైరెక్ట్ చేస్తున్నారు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో రూపొందుతోన్న 26వ సినిమా ఇది.



# ఖగోళం, కృత్రిమ మేధలో ప్రతిభ..

ఖగోళం, కృత్రిమ మేధ.. రెండూ ఓ పట్టాన కొరుకుడు పడని రంగాలే. అమ్మాయిల్ని భయపెట్టేవే. కానీ వాటిల్లో తమ ప్రతిభను చాటారు. అవార్డుల్లో, నాయకత్వం లో తొలి భారతీయ మహిళలుగా నిలిచారు. వాళ్లెవ్వరంటే..

**ఆమెను ఖగోళం పిలిచింది..** చిన్నప్పుడు ఆకాశంవైపు చూస్తే... ఆ చుక్కల గురించి ఎన్నో సందేహాలు... పెద్దయ్యేకొద్దీ రొటీన్లో పడి పోతాం. కానీ **అన్నపూర్ణి సుబ్రహ్మణ్యం** వాటిని మర్చిపోలేదు. అనే ఆమెను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రో ఫిజిక్స్ తొలి మహిళా డైరెక్టర్ని చేశాయి. స్పేస్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఈ ఏడాది రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కార్ అందుకున్న ఏకైక మహిళగా నిలిపాయి .ప్రతికూల పరిస్థితుల్లోనుంచే అద్భుతాలు పుట్టుకొస్తాయి అనడానికి అన్నపూర్ణ జీవితమే ఉదాహరణ. ఈమెది పాలక్కాడ్ అక్కడ భరించలేని వేడి ఆ వాతావరణానికి చిన్నతనంలో అన్నపూర్ణికి సరిగ్గా నిద్రపట్టక అర్ధరాత్రి లేచి ఆకాశంలోకి చూసేదట. అక్కడి నక్షత్రాల్ని చూస్తున్నంతసేపూ ఏవేవో ప్రశ్నలు..... వాటికి సమాధానం చెప్పేవాళ్లెవరూ లేరు. తల్లిదండ్రు లిద్దరూ కర్ణాటక సంగీత విద్వాంసులు, దాంతో కాస్త పెద్దయ్యాక నక్షత్రాల గురించి లైబ్రరీలో వెతికేది. పుస్తకాలు, పత్రికల నుంచి కొన్ని జిరాక్సులు తెచ్చుకుని అందులోని నక్షత్ర రాశుల్ని ఆకాశంలో గుర్తుపట్టేందుకు ప్రయత్నించేదట. ఆ ఆసక్తే ఆమెను ఫిజిక్స్ ఆస్ట్రానమీలో మాస్టర్స్ చేయించింది. సైన్స్ని ఎంచుకున్నా వారసత్వంగా వచ్చిన సంగీతాన్ని నేర్చుకున్నారు అన్నపూర్ణి. వయోలిన్ విద్వాంసురాలు కూడా. ఒకదశలో మ్యూజిక్లోనే కెరీర్ని నిర్మించుకోవాలనుకున్నారట. కానీ కళ్లు మూసినా తెరిచినా ఆకాశంలోని నక్షత్రాలే కనిపించేవామెకు అవే పీహెచ్ కి వెళ్లేలా చేశాయి. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్లో చేరి... పాలపుంత చుట్టూ ఉన్న రెండు గెలాక్సీలు, స్టార్ క్లస్టర్స్... వంటి అనేక అంశాల్లో అధ్యయనం చేశారు. అవన్నీ ప్రయోగాత్మక ఖగోళశాస్త్ర పరిశోధనలకు దారితీశాయి. యూవీ ఇమేజింగ్ టెలిస్కోప్, థర్టీ మీటర్ టెలీస్కోప్ ప్రాజెక్టులతోపాటు ఆస్ట్రోశాట్, ఆదిత్య ఎల్1 మిషన్లోనూ ఆమె కీలకపాత్ర పోషించారు. ఇవన్నీ ఆమెను తను పనిచేసే సంస్థకి తొలి మహిళా డైరెక్టర్ని చేశాయి. ఇంటర్నేషనల్ ఆస్ట్రానమికల్ యూనియన్లోనూ చురుగ్గా పాల్గొంటున్నారామె. ఖగోళరంగంలోకి వచ్చినప్పుడు నాకెవరూ రోల్మోడల్స్ లేరు. ప్రస్తుతం చాలామంది అమ్మాయిలు ఇందులోకి వస్తున్నారు. పిల్లల కారణంతో వెనుకబడుతున్నారు. ఆ బాధ్యతను ఎవరైనా పంచుకుంటే ఇందులోకి వస్తున్నారు. పిల్లల కారణంతో వెనుకబడుతున్నారు. ఆ బాధ్యతను ఎవరైనా పంచుకుంటేచక్కగా రాణిస్తారు.



**అనుసంధాన బాధ్యతలన్నీ ఈమెవే..** ప్రతిభ ఉంటే అవకాశాలు వాటంతట అవే వస్తాయి. **ప్రజ్ఞ మిశ్రాయే** అందుకు నిదర్శనం. కృతిమమేధలో వస్తోన్న మార్పులను మనదేశానికి త్వరితగతిన అందించే బాధ్యతలను ఈమె చేసింది. అదెలా సాధ్యమైందంటే...పొట్టిపేటి... విడుదలైంది 2022లో అయినా... మనకు చేరువ కావడానికి చాలా సమయం పట్టింది. దానికోసం వివరించి, తీసుకురావడానికి సరైన వేదిక లేకపోవడమే కారణం అంటారు. ప్రజ్ఞ. ఈ కోణమే అప్లికేషన్ తయారుచేసిన సంస్థను ఆకర్షించింది. అదే ఈమెకు ఓపెన్ ఏఐ నియమించుకున్న మొదటి భారతీయ మహిళగా గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇదొక్కటే ఆమె ప్రత్యేకత అనుకుంటే పొరబడినట్లే. వాట్సప్కు మన దేశం నుంచి ఎంపికైన మొదటి మహిళా ఉద్యోగిని కూడా ప్రజ్ఞనే. ట్రూకాలర్కు పీఆర్ డైరెక్టర్గా పనిచేశారు. ఈమెది ఢిల్లీ. అక్కడి ఐఏమలో ఎంబీఏ పూర్తిచేశారు. లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్లో పట్టాను పొందారు. సమయస్ఫూర్తి, ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనే వైద్యం, తడబడకుండా తన మాటను ఎదుటివారికి వివరించే గుణాలే ఈమెకు ఇన్ని అవకాశాలు తెచ్చిపెట్టాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే... ప్రజ్ఞ ఖాళీ సమయాల్లో ఇన్స్టా, యూట్యూబ్ వేదికల ద్వారా విద్య, ఆరోగ్యం, వ్యాయామం లాంటి విషయాలపై పాడ్కాస్ట్ను చేస్తారు. వేలల్లో పాలోయర్లు ఉన్నారు. సమయం దొరికినప్పుడల్లా సైబర్ నేరాలు, మహిళా భద్రత క్యాంపెయిన్లు చేస్తారు. మంచి వక్త కూడా. సాంకేతిక రంగంలో జరిగే మార్పులేవైనా సామాన్యులకు చేరువ అవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజ్ఞకు ఆల్ ద బెస్ట్ చెప్పేద్దామా...



**బ్యాంకింగ్ నుంచి టెక్ వైపు ...** టెక్ రంగంలో వాటి జీపీటీ ఒక ప్రభంజనం... దాన్ని చూసి గూగుల్ లాంటి దిగ్గజ సంస్థ కూడా విప్పిపోయింది. తామూ ఇలాంటి సెరింజిన్ని తొందరలోనే తీసుకొస్తామని ప్రకటించారు. అలాగే, ఇప్పుడు ఆ కృత్రిమ మేధను డెవలప్ చేసి, ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను ప్రీతి లౌబానాకు అప్పగించారు. ఇప్పటి వరకూ మహిళా పదవి లేని పదవిని ప్రీతి ఎలా దక్కించుకున్నా రంటే...ఈ ఐఐఎం అహ్మదాబాద్ నుంచి ఎంబీఏ పూర్తిచేశారు. 30 ఏళ్లు బ్యాంకింగ్ రంగంలో ఎనలేని సేవలు అందించారు. టీమ్ మేనేజ్మెంట్, పబ్లిక్ రిలేషన్స్ యాజమాన్యంతో సత్సంబంధాలు కొనసాగించడం వంటి అంశాల్లో ఈమె సమర్థురాలు, ఇవే గూగుల్ని ఆకర్షించాయి. దాంతో 8ఏళ్ల క్రితం గూగుల్ కస్టమర్సెంట్రిక్ డిగ్రీ చేరారు. అక్కడ ఆమె కనబరిచిన వ్యూహాత్మకమైన పనితీరే గూగుల్ ఇండియాకు వైస్ ప్రెసిడెంట్ను చేసింది. గతంలో ఈ అమెరికన్ ఎక్స్ప్రెస్ స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్... ప్రముఖ బ్యాంకింగ్ సంస్థల్లో మేనేజింగ్ డైరెక్టర్గా విధులు నిర్వర్తించారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంలోనూ ఈమె దిట్ట. అదే కృత్రిమ మేధను తయారుచేసే టీమ్స్కు ఈమెను అధిపతిని చేసింది. □



## తిరుప్పావై

### 21వ పాశురము

ఏత్తకలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప
మాత్తాదేపాల్ శోరియం వళ్ళల్ పెరుం బశుక్కళ్
ఆత్తప్పదైత్తాన్ మగనే అఱివురాయ్
ఊత్తముడై యాయ్ పెరియాయ్. ఉలగినిల్
తోత్తమాయ్ నిష్ణ శుడరే తుయిలెళాయ్
మాత్తారునక్కు వలితులైన్దున్ వాశఱ్కణ్
ఆత్తాతు వన్దున్ డిపణియు మాప్పోలే
పోత్తియాం వన్దోం పుగళ్న్దేలో రెమ్బావాయ్



నందగోపాలుని వద్ద మంచిన్వభావము గల పెద్ద అవి ఎన్నో కలవు. అవి పుష్కలంగా పాలిస్తాయి. అటు వంటి నందగోపాలుని కుమారుడా మేలుకో !"అప్రమేయా, తేజస్వరూపా, నీ శత్రువులు బల ముడిగి నీ వాకిట నీ పాదములను స్తుతిస్తున్నారు. మేము కూడా నీకు మంగళం పాడుటకు వచ్చియున్నాము. మేలుకో!" అని వెలుపలి గోపికలు కృష్ణుణ్ణి కోరుతున్నారు. ఫలం: "వేదార్థజ్ఞానం"

## రంగవల్లి





- సుమతి ఉన్నవ
విద్యానగర్
హైద్రాబాద్

19 చుక్కలు
5వరసలు
ఇటు అటు వదిలి 5 వరకు





సి. రాజ్యాలక్ష్మి
హైద్రాబాద్

18 చుక్కలు 8 వరుసలు
సరి చుక్కలు

## చెలి చిట్కా

★ ఉలిపిరి వున్నవారు వులపిర్లు వున్నచోట ఉత్తరేణి ఆకు రుద్దాలి. ఇలా ప్రతిరోజూ కొంతకాలం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

★ బార్లీగింజలను బాగా ఉడకబెట్టి ఆ నీళ్లలో పాలు పంచదార వేసుకొని రోజూ రెండుపూటలా త్రాగితే వేడి ఎక్కువగా ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుంది.

★ వేడిచేసినవారు బొడ్డునకు నీరుసున్నం వేసుకుంటే (రాయుట) వేడి 10 నిముషాలలో తగ్గిపోతుంది. □

# సంక్రాంతి రుచులు


సంక్రాంతికి ముంగిట్లో ముగ్గులు అందరూ వేస్తారు. కానీ మీరు మాత్రం కాస్త ప్రత్యేకంగా నూనెలో అందమైన మెలికల ముగ్గులు వేసుకోవాలనుకుంటున్నారు. అయితే ఈ రకరకాల పిండి వంటలను వెంటనే ప్రయత్నించి రుచులను ఆస్వాదించండి మరి.

## అరిసెలు

**కావలసినవి :** .బియ్యం 1 కిలో, బెల్లం: 1 కిలో, నువ్వులు 100 గ్రా, నెయ్యి , నూనె వేయించడానికి.

**తయారీ :** బియ్యాన్ని రాత్రంతా వీలయితే ఒక రోజంతా నానబెట్టాలి.

★ ఒకవేళ కుదిరితే బియ్యం పిండిని ఇంట్లో కాకుండా మిల్లులో మర పట్టించడం మంచిది పిండి బాగా నలిగి అరిసెలు కూడా మృదువుగా వస్తాయి. ★ ఎప్పుడూ అవసరమైన దాని కన్నా ఎక్కువ పిండిని ఉంచుకోవాలి. ఒకవేళ బెల్లం పాకం ఎక్కువ అనుకోకుండా కాస్త బియ్యం పిండి వేసి సరిచేయవచ్చు. ★ బెల్లం పాకం చేసేటప్పుడు బెల్లం తురుములో నీళ్ళు చాలా కొద్దిగా మాత్రమే పోయాలి. ఎక్కువగా పోస్తే పాకం పల్చగా అయ్యి అదంతా ఆవిరి అయ్యే వరకు కలుపుతూనే ఉండాల్సొస్తుంది. ★ అరిసెల పిండి చపాతీ పిండిలా గట్టిగా అయ్యే వరకు బెల్లం పాకంలో బియ్యం పిండి వేసి కలుపుతూనే ఉండాలి. ఒక వేళ పిండి కాస్త పలుచగా కానీ జారుగా కానీ ఉన్నా అరిశలు విపరీతంగా నూనె పిలుస్తాయి.అంటే కాకుండా వేయిందాక బాగా గట్టిగా అవుతాయి. అందుకే పిండిలో ఎక్కువ తేమ లేకుండా చూసుకోవాలి. ★ మీడియం స్లిమ్ మీద ఉడికించడం వల్ల పై భాగమే కాకుండా లోపల కూడా చక్కగా ఉడుకుతుంది.★ బెల్లం పాకంలో నెయ్యి గానీ నూనె గానీ వేయాలి, అరిసెల పిండి కలిపాక ఆ నెయ్యి పిండిని అన్ని అరిసెలను వేయించే లోపు పొడిబారకుండా కాపాడుతుంది అంతే కాకుండా పిండిలో కలిపి ఉన్న నెయ్యి వేయించేటప్పుడు బయటి నుండి వచ్చే నూనెను పీల్చనివ్వకుండా చేస్తుంది.★ అరిసెలను నూనె లోకి జార విడిచేటప్పుడు, తిప్పిటప్పుడు ఇంకా వేయిందాక నూనె పిండేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. పొరబాటున నూనె మీద చింది అవకాశం ఉంది.అరసలను రెండు వారాల వరకు నిలవ చేసుకోవచ్చు.



## సకినాలు

**కావలసినవి :** కిలో పిండికి , 100 గ్రాముల నువ్వులు, వాము: 10 గ్రాములు, ఉప్పు రుచికి సరిపడా , నూనె

**తయారీ :** తయారైన పిండిలో కొద్ది కొద్దిగా నీళ్ళు పోసుకొని కలుపుకుటూ ఉండాలి మరీ గట్టిగ కాకుండా మరీ పలచగా కాకుండా చేసుకోవాలి. అలా కలిపినా దానిని ఒక పదిహేను నిముషాల పాటు మూత పెట్టి ఉంచాలి. తర్వాత దానిని ఏదైనా కాటన్ వస్త్రంలో కట్టి పిండితో గుండ్రంగా చుట్టాలి. మొత్తం సకినాల ఆకారం వచ్చేదాక చుట్టాలి. వాటిని మరుగుతున్న నూనెలో వేసి గోలించుకోవాలి. అంతే రుచికరమైనసకినాలు రెడి అయిపోతాయి. మీకు ఏ రకమైన షేప్స్ కావాలని అనుకుంటారో ఆ షేప్స్ లో చేసుకోవచ్చు. ఇంట్లో ఎంత మంది ఉంటే అన్ని ఉట్టిలు చేస్తారు. ఉట్టి అంటే మూడు చుట్లు కాకుండా కొద్దిగా పెద్దగా వేస్తారు. ఇది పలక షేప్లో ఉంటుంది. ఉదాహరణకు పలక, బలపం, రోలు, రోకలి మురుకు ఇంకా చాలా రకాల షేప్స్ లో చేసుకోవచ్చు. పిల్లలకు కావాల్సిన, ఇష్టమున్న షేప్స్ కూడా చేసుకోవచ్చు.



**ఆరోగ్య ప్రయోజనాలు..** ఇక ఈ సకినాలలో ఉపయోగించే వాము కూడా జలుబు, దగ్గు వంటి సమస్యలను దూరం చేస్తుంది. సకినాల్లో ప్రధాన పదార్థం నువ్వులు. దీంట్లో పోషకాలు మెండు. ఇనుము శాతం అధికం. వీటిని తరచుగా తినడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది. దీంట్లో అమినోయాసిడ్లు, మెగ్నీషియం, మాంసకృత్తులు కూడా అధికం. ఇవి రక్తపోటును నియంత్రిస్తాయి. రక్తంలోని చక్కెరస్థాయిని అదుపు చేయడంలో నువ్వుల పాత్రం గొప్పది. నువ్వులు తినడం వల్ల ఉబ్బస వ్యాధి నియంత్రణలోకి వస్తుంది. రక్తనాళాలు, ఎముకలు, కీళ్లు సక్రమంగా పనిచేస్తాయి. వీటిలో సెసమాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ గుండె వ్యాధులను రానీయకుండా చేస్తుంది. లిగ్నిన్స్ అనే ఫైబర్ చెడు కొవ్వును దరిచేరనీయదు. నువ్వుల్లో ఉండే కాల్షియం మానసిక ఒత్తిడి నుంచి రక్షిస్తుంది.

## నువ్వుల లడ్డు

**కావాల్సిన పదార్థాలు:** నువ్వులు 1 కప్పు బెల్లం 1 కప్పు, నెయ్యి.

**తయారీ విధానం:** ముందుగా ఒక కడాయి లో ఒక కప్పు నువ్వులు వేసుకొని సన్నని సెగ పై నువ్వులు చిటపటమన్నంత వరకు వేయించుకోవాలి, నువ్వులు వేగి కొద్దిగా కలర్ చేంజ్ అయ్యాక స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి, ఒక మిక్సీ జార్ లో చల్లారిన నువ్వులు వేసి భండగా గ్రైండ్ చేసుకొని, అందులో ఒక కప్పు బెల్లం వేసుకొని మళ్లీ గ్రైండ్ చెయ్యండి, నువ్వుల లో ఆయిల్ రిలీజ్ అవుతుంది. ఒక ప్లేట్ లోకి తీసుకోని లడ్డు సైజు లో ఉండలు చుట్టుకోవాలి. అంతే ఎంతో ఆర్యోగకరమైన బెల్లం నువ్వుల ఉండలు రెడీ.. ఈ నువ్వుల లడ్డుని రోజుకి ఒకటి చొప్పున తిన్న ఎంతో ఆరోగ్యం..



## జంతికలు ...



**కావాల్సినవి:** బియ్యప్పిండి రెండు కప్పులు, సెనగపిండి ముప్పావు కప్పు, వెన్న పావు కప్పువాము, నువ్వులపొడి రెండు టీస్పూన్లు, పసుపు అర టీస్పూన్, ఉప్పు తగినంత, కారం టీస్పూన్, గరంమసాలా పొడి టీస్పూన్, చాట్మసాలా పొడి అర టీస్పూన్.

**తయారీ:** వెడల్పాటి పాత్రలో బియ్యప్పిండి, సెనగపిండి మిగిలిన పదార్థాలన్నీ వేసుకోవాలి. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండిని ముద్దల కలపాలి. జంతికల గొట్టంలో కొద్దిగా నూనె రాసి కొంచెం మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి మరిగించి జంతికలు వేయాలి. మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి.

## అప్పాలు

**కావలసినవి :** బియ్యం పిండి 250. నువ్వులు , టేబుల్ స్పూన్.1 కరివేపాకు (సన్నగా తరిగినవి) 1 టేబుల్ స్పూన్., ఎర్ర మిరప పొడి 1 టీ స్పూన్.ఉప్పు రుచికి.తగినంత, వెన్న 1 టీ స్పూన్, పసుపు పొడి 1 చిటికెడు. నూనె వేయించడానికి.

**తయారీ:** బాణలిలో కొన్ని నీళ్లు మరిగించి అందులో నానబెట్టిన శెనగపప్పు, దంచిన శెనగపప్పు, నువ్వులు, కరివేపాకు, ఎర్ర కారం, ఉప్పు, వెన్న, పసుపు వేసి బాగా కలపాలి. దానికి బియ్యప్పిండి వేసి మెత్తగా కలపండి, మరొక గిన్నెలోకి మార్చండి మరియు గోరువెచ్చని నీటిని జోడించడం ద్వారా గట్టి పిండిని తయారు చేయండి. పిండిని చిన్న భాగాలుగా చేసి, నూనె రాసుకున్న పాలిథిన్ షీట్పై చేతితో నొక్కండి. మధ్యలో ఒక చిన్న రంధ్రం చేసి, వేడి నూనెలో డీప్ ఫ్రై చేసి, తరువాత పేపర్ టవల్ లోకి మార్చండి. □



మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్- 80.
Gmail: cheli@vaartha. com

## అక్షరం దూరాన్ని తగ్గిస్తుంది

మైళ్ల దూరంలోని మనసులను కలిపే శక్తి గతంలో అక్షరానికి ఉండేది. ఇప్పుడేమో హలో అంటూ... అవతలివ్యక్తి చిరునవ్వు ఫోన్ స్క్రీన్లో కనిపిస్తోంది. అలాగని ఇది దూరాన్ని దగ్గర నేనే కాలం అనుకుంటే పొరపాటే ఎందుకంటే ఒకే ఇంట్లో దంపతులు ఉంటూ కూడా, సమయాభావంతో మైళ్లదూరంలో ఉన్న వ్యక్తుల్లా మెలగుతున్నారు. ఈ దూరాన్ని తగ్గించుకోవడానికి తిరిగి అక్షరాన్ని ఆశ్రయిస్తే ఎలా ఉంటుందో ప్రయత్నిద్దామా!

**ప్రమాదమే..** ఉదయం నిద్ర లేవడం నుంచి భార్యాభర్తలు ఎవరి పనులు వాళ్లు చేసి పరుగులు పెట్టడంతో రోజు మొదలై, ఏ అర్ధరాత్రికో ఇంటికి చేరుకోవడంతో పూర్తవుతోంది. లేదా దంపతుల్లో ఒకరు వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తే, మరొకరు ఆఫీసుకు బయలుదేరుతున్నారు. ఒకే ఇంట్లోనే ఉంటూ పరిచయస్థుల్లా మారుతున్నారు. హలో, గుడ్మార్నింగ్ అనే పలకరింపులు, ఫోన్లో పొడిపొడి మెసేజ్ పరిస్థితి వచ్చింది. జీవనశైలి ఇలాగే కొనసాగితే మాత్రం తీవ్ర ఒత్తిడి, ఆందోళన, ఒంటరితనం వంటివి దరిచేరే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాకాకుండా ఉండాలంటే భాగస్వామికి రోజూ ఓ ప్రేమలేఖలాంటి పలకరింపు అందించాలని సూచిస్తున్నారు.

**సేదదీరాలి...** ప్రేమించుకున్నప్పుడు లేదా పెళ్లైన కొత్తలో తమ మనసులోని ప్రేమకు అక్షరరూపాన్ని ఎలా ఇచ్చారో. ఆ తర్వాత కూడా ఆ ప్రేమలేఖ సంప్రదాయాన్ని కొనసాగించాలి. దీనికోసం వారానికోరోజు ఉత్తరాలకే అనుకోవాలి. ఇరువురికీ మనసులో దాగున్న తీయని జ్ఞాపకాలకు అందంగా అక్షరరూపమివ్వాలి. అప్పట్లో చేసుకున్న వాగ్దానాలు, జీవితంలో సాధించాలనుకున్న లక్ష్యాలు, కలిసి తిరిగిన ప్రాంతాలు... వంటివన్నీ తిరిగి జ్ఞాపకం తెచ్చుకోవాలి. ఎదుటివారికి ఇష్టమైనవన్నీ గుర్తుకొచ్చేలా ఆ లేఖ ఉండాలి. ఒకరికొకరు చదివి వినిపించుకునే ఈ ఉత్తరాలు ఇద్దరినీ గతంలోకి తీసుకెళతాయి. ఆ ప్రేమను గుర్తుచేస్తాయి. జీవితమనే ప్రవాహంలో కొట్టుకుపోతున్న భాగస్వామికి మీ లేఖ కాసేపు సేదతీరడానికి సాయపడేలా పని చేస్తుంది. దైనందిన జీవితంలో తిరిగి నూతనోత్సాహన్ని నింపుతుంది. □



## తెలుసుకుందాం ..

మన చేతివేళ్లలో కుడిచేయి మధ్యవేలి గోరు వేగంగా పెరుగుతుందట. అదే ఎడమ చేయి వాటం ఉన్నవారికైతే ఎడమ చేతి మధ్య వేలు వేగం గా పెరుగుతుందట. మనం ఆ చేయి ఎక్కువగా ఉపయోగించడమే అందుకు కారణం. □





# నేషనల్ అవార్డ్స్: నిర్లక్ష్యంలో క్రికెట్

## విమర్శల్లో క్రీడా పురస్కారాలు

### అద్భుత ప్రదర్శన చేసినా పట్టని కేంద్రం

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ క్రీడా పురస్కారాల ఎంపిక విషయమై ఈ సారి తీవ్ర విమర్శలకు దారితీసింది. నేషనల్ అవార్డ్స్ లో క్రికెట్ ను పట్టించుకోకపోవడంతో ప్రతిభ కలిగిన ప్లేయర్లకు మొండి చేయి మిగిలింది. అర్జున అవార్డుల జాబితాలో 32 మంది ఆట గాళ్లకు స్థానం కల్పించినప్పటికీ, క్రికెటర్లను పూర్తిగా విస్మరించారు. ఇది కేవలం క్రికెట్ అభిమానులను మాత్రమే కాదు, క్రికెట్ సంఘాలకూ నిరాశనుకలిగించింది. బీసీసీఐ క్రీడా పురస్కారాలకు క్రికెటర్ల పేర్లను సిఫారసు చేయకపోవడం వెనుక ఉన్న కారణాలపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ క్రికెటర్ను, టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించిన హెడ్కోచ్ ద్రవిడ్ను అవార్డుల జాబితాలో చేర్చకపోవడం చర్చనీయాంశమైంది. బుమ్రా 2024లో అద్భుత ప్రదర్శన కనబరిచినా, ఖేల్రత్నకు ఎంపిక కాలేదు. రాహుల్ ద్రవిడ్ టీమిండియాను 2024 టీ20 ప్రపంచకప్లో జైత్రయాత్ర దిశగా నడిపించినప్పటికీ, ద్రోణాచార్య అవార్డుకు ఎంపికవ్వలేదు. టీమిండియా సుదీర్ఘ కాలం తర్వాత టీ20 ప్రపంచకప్ విజయం సాధించినప్పటికీ, ఈ విజయానికి మార్గదర్శకత్వం వహించిన క్రికెటర్లు, కోచ్లు అవార్డులలో చోటు దక్కించుకోకపోవడం అభిమానులను నిరాశకు గురిచేసింది. 17 ఏళ్ల తర్వాత టీమిండియా ప్రపంచకప్గెలవడంలో కీలక పాత్ర పోషించిన బుమ్రా, టెస్ట్, టీ20 ఫార్మాట్లలో అద్భుత ప్రదర్శ నతో అలరించాడు. 2024లో టెస్టుల్లో 71 వికెట్లు, టీ20 ప్రపంచకప్లో 15 వికెట్లు పడగొట్టిన అతని ప్రదర్శన అంతా మేటి. అయినప్పటికీ, అతని పేరు ఖేల్ రత్న పురస్కార జాబితాలో లేకపోవడం అభిమానుల నిరసనకు దారితీసింది. అదే విధంగా, టీమిండియా విజయం వెనుక సారథ్యం వహించిన రాహుల్ ద్రవిడ్కు ద్రోణాచార్య అవార్డ్ ఇవ్వాలని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు. రాహుల్ ద్రవిడ్ మార్గదర్శకత్వంలో టీమిండియా బలమైన జట్టుగా తిరిగి పునరుద్ధరించబడింది. కానీ ప్రభుత్వ నిర్ణయంపై క్రీడా అభిమానులు ప్రశ్నిస్తున్నారు.

# టెన్నిస్‌లో.. సహజ సంచలన విజయం



**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 75 టోర్నమెంట్లో తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ మరో సంచలన విజయం సాధించింది. థాయ్లాండ్‌లోని నొంతాబురి పట్టణంలో జరిగిన ఈ టోర్నీలో భాగంగా మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 284వ ర్యాంకర్ సహజ 6-3, 5-7, 6-3తో ప్రపంచ 190వ ర్యాంకర్, ఎనిమిదో సీడ్ అమెరికాకు చెందిన మరియా మాటీస్ పైగెలిచి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. 2 గంటల 54 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో సహజ రెండు ఏస్‌లు సంధించి, ఆరు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తన సర్వీస్ను ఐదుసార్లు కోల్పోయిన సహజ ప్రత్యర్థి సర్వీసును ఏడుసార్లు బ్రేక్ చేసింది. అంతకు ముందు జరిగిన క్వార్టర్ ఫైనల్లో సహజ మూడో సీడ్, 214వ ర్యాంకర్ చైనాకు చెందిన హీన్ షిను బోల్తా కొట్టించింది.

# ప్రపంచ ఖోఖో ట్రోఫీల ఆవిష్కరణ

## 24 దేశాల నుండి 615 మంది హాజరు

### 13 నుండి మ్యాచ్‌లు ప్రారంభం

**ఢిల్లీ:** ప్రప్రథమ ఖో ఖో ప్రపంచ కప్ విజేతలుగా నిలిచే పురుషులు, మహిళాజట్లకు అందజేసే ట్రోఫీలనులాంఛనంగా ఆవిష్కరించారు. పురుషుల విభాగంలో నీలిరంగు ట్రోఫీని బహూకరించనుండగా, మహిళలకు ఆకుపచ్చ రంగు ట్రోఫీని ప్రదానం చేస్తారు. ఈ మెగా ఈవెంట్లో కనువిందు చేసే మస్కట్లకు తార, తేజస్ అని పేర్లు పెట్టారు. భారత స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత



ఖో ఖో సమాఖ్య (కేకేఎఫ్ఐ) అధ్యక్షుడు సుధాన్షు మిట్టల్ ట్రోఫీ లను ఆవిష్కరించి, మస్కట్లను మీడియాకు పరిచయం చేశారు. కాగా పురుషులు, మహిళల విభాగాల్లో భారత్ నుంచి రెండేసి జట్ల చొప్పున బరిలోకి దిగనున్నాయి. భారత్ ఎ, భారత్ బి నాలుగు జట్లను ఈ నెల 8న ఎంపిక చేయనున్నారు. ప్రస్తుతం ఇరు విభాగాల్లో 60 మందిప్లేయర్ల చొప్పున జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ తొలి ఖో ఖో ప్రపంచ కప్లో 24 దేశాలకు చెందిన జట్లు పాల్గొంటాయి. ఇండోనేసియా కేవలం మహిళల జట్టునే పంపిస్తుండగా మిగతా 23 దేశాలు ఇరు జట్లను పంపనున్నాయి. ఈ ఖో ఖో పోటీల్లో మొత్తం 615 మంది క్రీడాకారులు,125 మంది సహాయ సిబ్బంది పాల్గొనున్నారు. అయితే పాకిస్తాన్ జట్లకు ఇంకా వీసాలు మంజూరు కాలేదు. త్వరలోనే ఇది కొలిక్కి వస్తుందని నిర్వహకులు ప్రకటించారు. ఈ నెల 13 నుంచి 16వ తేదీవరకు లీగ్ దశ పోటీలు జరుగుతాయి. తొలి మ్యాచ్లో భారత్, పాక్ జట్లు పోటీపడతాయి. 17 నుంచి నాకౌట్ దశ మొదలవుతుంది. ఆ రోజు క్వార్టర్ ఫైనల్స్, 18న సెమీస్, 19న జరిగే ఇరు విభాగాల ఫైనల్స్తో ప్రపంచ కప్ టోర్నీ ముగుస్తుంది.



# మినీ వరల్డ్ కప్ ఫీవర్

## ఇక ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి

## టీమిండియాలో ప్లేస్ ఎవరికో?

### ఫిబ్రవరి 23న పాక్‌తో హై ఓల్టేజ్ మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి సమయం ముంచుకొస్తోంది. ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య చివరి మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇప్పుడు అందరి దృష్టి ఛాంపియన్స్ ట్రోఫీపై పడింది. మినీ వరల్డ్‌క్ కప్‌గా భావించే ఈ టోర్నీలో ఆడనున్న భారతీయ ఆటగాళ్ల ప్లేస్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ టోర్నీ లో భారత్ తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా, మొత్తం ఎనిమిది జట్లు కప్ కోసం పోటీపడుతున్నాయి. భారత్ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న హై ఓల్టేజ్ ఇండియా పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ టోర్నీలో భారత జట్టులో ఎవరెవరు ఉంటారన్న దానిపై కసరత్తు జరుగుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ ఉంటాడా లేదా అనేది సందిగ్ధమవుతోంది. ఎందుకంటే టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్సీ ఖరారైంది. ఛాంపియన్స్ట్రోఫీ,ప్రపంచటెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను అతని నేతృత్వంలోనే ఆడనున్నట్లు ప్రకటించారు. రోహిత్ తో పాటు విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా జట్టులో ఉండటం దాదాపు ఖాయం. అయితే ఈ టోర్నీ కోసం ఒకరి పేరు బాగా వినిపిస్తోంది సాగుతోంది. అతనే శ్రేయాస్ అయ్యర్. గత కొన్ని రోజులుగా ఈ ఆటగాడు టీమిండియాలో లేడు. భారత జట్టులో రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రేయస్ దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. వచ్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ భారీగా పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలోనూ సెంచరీ తో మెరిశాడు. కాగ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. ఒకవేళ ఈ సిరీస్‌లో శ్రేయస్ ఎంపికైతే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో పుదుచ్చేరిపై శ్రేయాస్ అయ్యర్ 133 బంతుల్లో 137 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఇందులో 16 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. స్పోర్ట్‌స్టాక్ నివేదిక ప్రకారం, ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జట్టును ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12. అయితే బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఒకరోజు ముందుగా అంటే జనవరి 11న భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. గత 2017 ఎడిషన్‌లో ఫైనల్‌లో భారత్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది.

## గవాస్కర్ ట్రోఫీ: రెండో ఇన్నింగ్స్‌లో

# 141 రన్స్‌తో భారత్

### ఆస్ట్రేలియాపై 145 పరుగుల ఆధిక్యం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న చివరి టెస్టు రెండో రోజు భారత్ 145 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి ఇండియా రెండో ఇన్నింగ్స్ లో 6 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. జడేజా 8 పరుగులు, సుందర్ 6 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రెండో రోజు మొత్తం 15 వికెట్లు పడ్డాయి. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్ లో 181 రన్స్ కు ఆలౌటైంది. దీంట్లో శనివరాం ఆ జట్టు 9 వికెట్లను కోల్పోయింది. ఉదయం భారత బౌలర్లు మెరుగ్గా బౌలింగ్ చేశారు. బుమ్రా 10 ఓవర్లలో 2 వికెట్లు తీసుకుని, లంచ్ తర్వాత గాయం వల్ల ఆటకు దూరంగా ఉన్నాడు. అయితే ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్, నితీశ్ రెడ్డి తమ బౌలింగ్ బాధ్యతలను నిర్వర్తించారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ లో వెబ్‌స్టర్ అత్యధికంగా 57 రన్స్ చేశాడు. తొలి టెస్టు ఆడుతున్న అతను తన ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. స్టీవ్ స్మిత్ 33 పరుగుల చేసి ఔటయ్యాడు. అయితే మరో అయిదు పరుగులు జోడిస్తే, అతను పది వేల పరుగుల మైలురాయిని చేరుకుంటాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆరంభంలో జైస్వాల్ మంచి స్టార్ట్ ఇచ్చాడు. ఫస్ట్ ఓవర్‌లోనే అతను స్టార్క్ బౌలింగ్‌లో నాలుగు బౌండరీలు కొట్టాడు. కానీ ఆ తర్వాత ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవలేకపోయాడు. టాప్ ఆర్డర్‌లో జైస్వాల్ (22), గిల్ (13), రాహుల్ (13), కోహ్లి (6) మళ్లీ విఫలమయ్యారు. అయితే రిషబ్ పంత్ వేగంగా హాఫ్ సెంచరీ స్కోర్ చేశాడు. 29 బంతుల్లోనే అతను హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. దాంట్లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. టెస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా పంత్ హాఫ్ సెంచరీ చేయడం ఇది రెండోసారి. గతంలో కేవలం 28 బంతుల్లోనే శ్రీలంకపై అర్ధశతకాన్ని నమోదు చేశాడు. కానీ 61 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతను క్యాచ్ అవుట్ అయ్యాడు. ఆసీస్ స్పీడ్ బౌలర్ బోలాండ్ ఇప్పటికే 13 ఓవర్లలో నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి జడేజా, సుందర్ క్రీజ్‌లో ఉన్నారు.






# ఇకపై ఎక్కడి నుంచైనా పిఎఫ్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ, జనవరి 4:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో) పెన్షనర్లకు శుభవార్త. ఇప్పుడు వారు ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకోవచ్చు. ఇపిఎఫ్ఒ దేశవ్యాప్తం గా ఉన్న అన్ని ప్రాంతీయ కార్యాలయాల్లో కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ అమలును పూర్తి చేసింది. ఈ మేరకు కార్మిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. డిసెంబరు, 2024 నాటికి ఇపిఎఫ్ఒ మొత్తం 122 పెన్షన్ పంపిణీ ప్రాంతీయ కార్యాలయాలకు చెందిన 68 లక్షల మందికి పైగా పెన్షనర్లకు సుమారు రూ.1,570 కోట్ల పెన్షన్ పంపిణీ చేసినట్లు కేంద్రం తెలిపింది.

ఈ మార్పు తర్వాత దేశంలోని ఏ బ్యాంకు నుంచి అయినా ఏ శాఖ నుంచి అయినా పెన్షనర్లు తమ పెన్షన్‌ను విత్‌డ్రా చేసుకోవచ్చని కేంద్ర మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవియా తెలిపారు. ఇప్పుడు ఈపీఎఫ్‌వో కార్యాలయం నుండి తమ పెన్షన్‌ను ఉపసంహరించు కోవచ్చు. దేశంలోని మొత్తం 122 ప్రాంతీయ ఈపీఎఫ్‌వో కార్యాలయాల్లో ఈ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ అమలు చేసింది. పెన్షన్ వ్యవస్థ జనవరి 2025 నుండి పెన్షనర్ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారినప్పుడు లేదా అతని బ్యాంక్ లేదా బ్రాంచ్‌ను మార్చినప్పుడు కూడా పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌లను (పిపిఒ) ఒక కార్యాలయం నుండి మరొక కార్యాలయానికి బదిలీ చేయవలసిన అవసరం లేకుండా భారత దేశంఅంతటా పెన్షన్ పొంద వచ్చు. పదవీ విరమణ తర్వాత స్వగ్రా మానికి వెళ్లే పెన్షన్ దారులకు ఇది ఎంతో ఊరటనిస్తుంది. కేంద్ర పెన్షన్ చెల్లింపు వ్యవస్థ మొదటి పైలట్ ప్రాజెక్ట గత ఏడాది అక్టోబర్‌లో కర్నాల్, జమ్మూ-శ్రీనగర్ ప్రాంతీయ కార్యాలయాలలో 49,000 మందికి పైగా ఈపీఎస్ పెన్షనర్లకు సుమారు 11కోట్ల రూపాయల పెన్షన్ పంపిణీ చేసినట్లు మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపిం ది. రెండో ప్రయోగాన్ని నవంబర్‌లో 24ప్రాంతీయ కార్యాలయాల్లో చేపట్టగా, 9.3 లక్షలమందికిపైగా పింఛనుదారులకు రూ.213 కోట్ల పెన్షన్‌ను పంపిణీ చేసినట్లు పేర్కొంది.

# ఆడి సేల్స్ సూపర్ రికార్డు

**ముంబై, జనవరి 4:** ఆడి ఇండియా 2024 మొదటి ఆరు నెలల్లో సరఫరా సంబంధిత సవాళ్లను ఎదుర్కొందని ఆడి ఇండియా ప్రతినిధులు చెబుతున్నారు. అయినప్పటికీ ఆడి ప్రొడెక్ట్స్‌కు ఉన్న డిమాండ్ దృష్ట్యా సంవత్సరంలోని ద్వితియార్థంలో మెరుగైన సరఫరాతో కీలక మైలు రాయిని చేరుకున్నామని పేర్కొంటున్నారు. ముఖ్యంగా 2024 మూడో త్రైమాసికంతో పోలిస్తే ఆడి కార్ల వాల్యూమ్‌లు నాలుగో త్రైమాసికంలో 36 శాతం మెరుగుపడిందని వివరిస్తున్నారు. ముఖ్యంగా 2024వ సంవత్సరంలో 5816 కార్ల అమ్మకాలు చేసినట్లు స్పష్టం చేశారు. అలాగే 2025 సంవత్సరంలో అమ్మకాలతో భారతదేశంలో 100,000 కార్లు విక్రయించేలా పలు కీలక చర్యలను తీసుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. ఆడికి సంబంధించి ప్రీఓన్డ్ కార్ల విభాగాన్ని ఆడి ఆమోదించడంతో మునుపటి సంవత్సరంతో పోలిస్తే కార్ల అమ్మకాలు 2024లో 32 శాతం వృద్ధిని సాధించారు. ఆడి బ్రాండ్ తన అతిపెద్ద లగ్జరీ యూజ్డ్ కార్ షోరూమ్‌ను ఈశాన్య ప్రాంతంలో గౌహతిలో, మంగళూరులో ప్రారంభించింది. భారతదేశంలో కీలక నగరాల్లో 26 షోరూమ్‌లతో, ప్రీఓన్డ్ లగ్జరీ కార్ల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఆడి మరింత విస్తరించాలని యోచిస్తోంది. ప్రత్యేక '100 డేస్ ఆఫ్ సెలబ్రేషన్' క్యాంపెయిన్‌తో



భారతదేశంలో లక్ష కార్ల అమ్మకాలను సాధించేలా ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. ప్రీమియం కస్టమర్లను ఆకట్టుకునే విధంగా ఆడి క్యూ8, ఆడి క్యూ7 కార్లతో లగ్జరీ ఎస్‌యూవీ మార్కెట్‌లో తమ బ్రాండ్ ప్రత్యేకతను తెలిపేలా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆడి ప్రతినిధులు చెబుతున్నారు. ఆడి ఇండియాకు సంబంధించిన ప్రస్తుత ఉత్పత్తి లైనప్‌లో ఆడి ఎ4, ఆడి ఎ6, ఆడి క్యూ3, ఆడి క్యూ3 స్పోర్ట్‌బ్యాక్, ఆడి క్యూ5, ఆడి క్యూ7, ఆడి క్యూ8, ఆడి ఎస్5 స్పోర్ట్‌బ్యాక్, ఆడి ఆర్ఎస్ క్యూ8, ఆడి క్యూ8 ఇట్రాన్, ఆడి క్యూ8 ఇట్రాన్ స్పోర్ట్‌బ్యాక్, ఆడి ఇ ట్రాన్ జీటీ, ఆడి ఆర్ఎస్ ఇ ట్రాన్ జీటీ వంటి కార్లు ఉన్నాయి.

# కొత్త యేడాదిలో తొలిసారి తగ్గిన పసిడి ధర

**న్యూఢిల్లీ, జనవరి 4:** కొత్త ఏడాది ప్రారంభం నుంచి వరుసగా పెరుగుతున్న బంగారం ధరలు (గోల్డ్ ధర) తొలిసారి జనవరి 4 తగ్గాయి. జనవరి 1 నుంచి 3 వరకు రూ.1,640 వరకూ పెరిగింది. దీనితో తులం బంగారం రేటు రూ.80వేలకు చేరువైంది. ఈ పసిడి ధరలు శనివారం దిగరావడంతో కొనుగోలుదారులకు ఊరట కలిగింది. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ వస్తువులపై ఆధారపడి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో బంగారం 10 గ్రాముల ధరలు రూ.450 (22 క్యారెట్లు), రూ.490 (24 క్యారెట్లు) తగ్గాయి. దీంతో 22 క్యారెట్ల బంగా రం 10 గ్రాముల ధర రూ.72,150కు, 24 క్యారెట్ల పసిడి రేటు రూ.78,710 వద్దకు దిగి వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.78,860 వద్ద.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.72,300 వద్ద ఉంది. చెన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాము లకు రూ.450 తగ్గింది. 72,150 వద్దకు, 24 క్యారెట్ల ధర రూ.490 క్షీణించి రూ.78,710 వద్దకు దిగివచ్చాయి, బెంగళూరు, ముంబై నగరాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి. వెండి ధరలు 2025 ఏడాదిలో వెండి ధరలు కూడా తొలిసారి తగ్గుదల నమోదు చేశాయి. కొత్త సంవత్సరం ప్రారంభం నిలకడగా ఉన్న వెండి ధరలు తర్వాత ఏకంగా రూ.2000 పెరిగింది. దీంతో నిరాశచెందిన కొనుగోలు దారులకు ఊరట కలిగింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబైలోని వెండి ధర కేజీకి రూ.1000 చొప్పున తగ్గి రూ.99,000 వద్దకు దిగివచ్చింది. ఇక ఢిల్లీలో కూడా రూ.1000 క్షీణించి రూ.91,500 వద్దకు తగ్గింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.